ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం
జిల్లా వార్తలు
సోమవారం 1 , ఏప్రిల్ 2024



చంద్రబాబు సభకు తరలివస్తున్న గ్రామీణ మహిళలు



సభలో టీడీపీ జెండాలతో యువత కేరింతలు



ప్రజలకు అభివాదం చేస్తున్న టీడీపీ ఒంగోలు లోక్‌సభ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి

వెలిగొండను నేనే ప్రారంభిస్తా..
పుష్కలంగా నీరు తెస్తా..
మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు
పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు
ప్రజాగళంలో టీడీపీ అధినేత హామీ
మార్కాపురంలో నీరా'జనం'

'స్మగ్లింగ్, రౌడీయిజం ప్రవృత్తిగా ఉన్న వ్యక్తులను సీఎం జగన్ ఎన్నికల రంగంలోకి తెచ్చాడు. సేవా గుణం కలిగిన వారిని, నిరంతరం ప్రజల్లో పనిచేసే నాయకులను టీడీపీ బరిలోకి దింపింది. ఆ తేడాను గుర్తించి స్మగ్లర్లను ఓడించి ప్రజాసేవకులను గెలిపించాల్సిన బాధ్యత మీదే' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు. అదేసమయంలో ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్మగ్లింగ్ చరిత్రను వివరించారు. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నేనే దాన్ని ప్రారంభిస్తానని చెప్పారు. పూర్తిస్థాయిలో నీటిని కేటాయించి జాతికి అంకితం చేస్తానని ప్రకటించారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం మార్కాపురంలో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగానికి ఆద్యంతం సభికుల నుంచి విశేష స్పందన లభించింది. ఎండ తీవ్రతను లెక్కచేయకుండా జనం పోటెత్తారు.



మార్కాపురంలో జరిగిన ప్రజాగళం సభలో మాట్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు



మార్కాపురంలో జరిగిన ప్రజాగళం సభకు భారీగా తరలివచ్చిన జనం

కదిలిన మార్కాపురం

- భారీగా తరలివచ్చిన సాధారణ ప్రజానీకం
- యువత, మహిళలు అధికసంఖ్యలో హాజరు
- కందులకు మద్దతుగా కేరింతలు
- గతంకన్నా ఘనమైన ఆదరణ

లోపలి పేజీల్లో

స్మగ్లర్లను కాదు..
సేవకులను గెలిపించండి

చెవిరెడ్డి చరిత్రవిప్పిన చంద్రబాబు

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన అనంతరం ప్రచార కార్యక్రమంలో భాగంగా తొలిసారి ఆదివారం ఒంగోలు లోక్‌సభ పరిధిలోని మార్కాపురంనకు టీడీపీ అధినేత చంద్రబాబు వచ్చారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పక్షాన మార్కాపురం గడియార స్తంభం సెంటర్‌లో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, అందులోని కొన్ని కీలక గ్రామాల నుంచి సభకు భారీగా ప్రజలు హాజరయ్యారు. వారిలో యువకులు, మహిళలు ఆయా వర్గాలకు చెందిన సాధారణ ప్రజలు అధికంగా ఉన్నారు. చంద్రబాబు ప్రసంగంలో ప్రతి అంశానికి ప్రజల నుంచి పూర్తిస్థాయిలో సానుకూల స్పందన వ్యక్తమవడంతోపాటు వారు కేరింతలు కొట్టడం కనిపించింది. జాతీయ, రాష్ట్రస్థాయితోపాటు స్థానిక అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ చంద్రబాబు ఉపన్యాసం కొనసాగింది.

చెవిరెడ్డి స్మగ్లర్.. మాగుంట సేవకుడు

ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్న టీడీపీ కూటమి, వైసీపీ అభ్యర్థుల మధ్య ఉన్న తేడాను చంద్రబాబు ప్రధానంగా ప్రస్తావించారు. 'ఇక్కడ పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎర్రచందనం స్మగ్లర్. పుష్ప సినిమాలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఎలా జరుగుతుందో మీరు చూశారు. అలాంటి స్మగ్లింగ్‌లో చెవిరెడ్డి ఆరితేరారు. ఈ పుష్పను మీరు తరిమి కొట్టాలి. రౌడీయిజం ప్రవృత్తిగల వారిని జగన్ ఏరికోరి రంగంలోకి దించారు. మనం సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు చేసే గౌరవప్రదమైన కుటుంబ వారసుడు మాగుంట శ్రీనివాసులరెడ్డిని బరిలోకి దింపాం. గత ఐదేళ్లుగా వైసీపీ మాగుంటను అనేక రకాలుగా అవమానించింది. చివరకు టికెట్ ఇవ్వను పొమ్మంది. ఆయన స్థానంలో స్మగ్లర్‌ను తెచ్చారు. అందుకే సేవాగుణం కలిగిన మాగుంటను తెలుగుదేశం పోటీకి దించుతోంది. ఈ విషయాన్ని బేరీజు చేసుకొని స్మగ్లర్‌ను తరిమికొట్టి సేవకుడైన మాగుంటను గెలిపించాలి' అని ప్రజలను చంద్రబాబు కోరారు.

నిరంతరం మీతో ఉండే నేత కందుల

మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నిరంతరం మీతో ఉండే కందుల నారాయణరెడ్డిని బరిలో దింపామని చంద్రబాబు అన్నారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని గౌరవించి ఆయన్ను అభ్యర్థిగా ప్రకటించామన్నారు. 'ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే (ప్రస్తుతం గిద్దలూరు వైసీపీ అభ్యర్థి), ఆయన సోదరుడు, మామ, బావమరిది చేసిన అవినీతి బాగోతాలు మీకందరికీ తెలుసు. ఇప్పుడు ఇక్కడ రంగంలోకి వచ్చి ఇది నా ప్రాంతం అంటూ కొత్త అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు. కానీ నారాయణరెడ్డి మీతోనే ఉంటూ.. మీలోనే తిరుగుతూ.. మీకోసం పనిచేశాడు. అటు మాగుంటకు, ఇటు నారాయణరెడ్డికి ఓటు వేసి గెలిపించండి' అని ప్రజలకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

ఎండను లెక్కచేయకుండా పోటెత్తిన జనం

వేసవి తీవ్రతను లెక్కచేయకుండా చంద్రబాబు ప్రజాగళం సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. గత ఏప్రిల్‌లో చంద్రబాబు మార్కాపురం వచ్చారు. అప్పుడు సభ కన్నా మిన్నగా ఇప్పుడు ప్రజలు పోటెత్తడమేకాక ఆయన ప్రసంగానికి అనుగుణంగా స్పందిస్తూ జేజేలు పలికారు. రమారమి 45 నిమిషాల పాటు చంద్రబాబు ప్రసంగించగా ఆద్యంతం సభికులు కేరింతలు కొట్టడం కనిపించింది. అనేక సందర్భాల్లో జగన్ ప్రభుత్వ నిర్ణయాలు, స్థానిక వైసీపీ అభ్యర్థుల బాగోతాలపై చంద్రబాబు ప్రజాస్పందన కోరగా ఆయన ప్రసంగానికి అనుగుణంగా చప్పట్లు కొట్టారు. ప్రసంగం పూర్తయిన తర్వాత చంద్రబాబు రెండు నిమిషాలకుపైనే వేదికపై ఉండి అభివాదం చేయగా ప్రజలు కూడా కదలకుండా సానుకూలంగా స్పందించారు.

వెలిగొండ ప్రారంభం ఒక డ్రామా

'ప్రజల ఆకాంక్ష మేరకు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి నేనే శంకుస్థాపన చేశా. 2014లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనులను ముమ్మరం చేసి 80 శాతం పూర్తి చేశా. అధికారంలోకి వస్తే తొలి ఏడాదే ప్రాజెక్టును ప్రారంభిస్తానని చెప్పిన జగన్ ఐదేళ్ల తరువాత ఎన్నికల సమరానికి ముందుగా ఒక డ్రామా ఆడాడు. నిర్వాసితులకు డబ్బులు ఇవ్వలేదు. అనేక పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి తోడు ప్రాజెక్టులోకి నీరొచ్చే పరిస్థితి కల్పించకుండా రిబ్బన్ కటింగ్ చేసి ప్రజలను మోసం చేశాడు' అని చంద్రబాబు విమర్శించారు. శ్రీశైలం నుంచి సరిపడా నీరు రాకపోయినా గోదావరి జలాలను వెలిగొండకు మళ్లించేందుకు గతంలో తాను ఒక పథకాన్ని రూపొందించానని చెప్పారు. నదుల అనుసంధానం ద్వారా ఆకార్యక్రమం పూర్తి చేసేందుకు పనులు కూడా ప్రారంభించానని చెప్పారు. జగన్ వచ్చిన తర్వాత దాన్ని విస్మరించి ప్రాజెక్టుకు నీరొచ్చే అవకాశం లేకుండానే, పనులు పూర్తి చేయకుండానే ప్రారంభించినట్లు డ్రామా ఆడారని ధ్వజమెత్తారు. భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి రాగానే గోదావరి జలాలను కూడా వెలిగొండకు మళ్లించే కార్యక్రమం చేపడతామని, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రాజెక్టును తానే జాతికి అంకితం చేస్తానని హామీ ఇచ్చారు.

మార్కాపురం జిల్లా చేస్తా.. పరిశ్రమలు తెస్తా

'గత ఎన్నికల్లో ఈప్రాంత ప్రజలంతా నా మాట వినకుండా జగన్‌ను నమ్మి వైసీపీని గెలిపించారు. చివరకు మీ ఆకాంక్షకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనలో మార్కాపురం కేంద్రంగా జిల్లా కూడా ఏర్పాటు చేయలేదు. మీ ఆకాంక్షలో న్యాయం ఉంది. మా ప్రభుత్వం ఏర్పడగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయటమే కాక ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందిస్తా' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.



చంద్రబాబును కలిసిన అభ్యర్థి లక్ష్మి కుటుంబ సభ్యులు

చంద్రబాబును కలిసిన దర్శి అభ్యర్థి లక్ష్మి

దర్శి, మార్చి 31 : మార్కాపురంలో ప్రజాగళం సభకు హాజరైన టీడీపీ అధినేత చంద్రబాబును ఆ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్, మామ డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు కలిశారు. ఈ సందర్భంగా దర్శి అసెంబ్లీ అభ్యర్థిగా లక్ష్మి పేరును ప్రకటించినందుకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ బొకేను అందజేశారు. ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి విజయం సాధించాలని బాబు వారికి సూచించారు.

టీడీపీలో చేరిన సూర్యప్రకాష్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)



చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన సూర్యప్రకాష్‌రెడ్డి, పక్కన దామచర్ల జనార్దన్

మార్కాపురం నియోజకవర్గంలో వైసీపీ తిరుగుబాటు నాయకుడిగా గుర్తింపు పొందిన ఒంగోలుకు చెందిన సూర్యప్రకాష్‌రెడ్డి ఆదివారం టీడీపీలో చేరారు. చాలాకాలం నుంచి వైసీపీలో ఉన్న ఆయన కొంతకాలంగా మార్కాపురం నియోజకవర్గంలో పనిచేస్తూ అక్కడ వైసీపీ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, ఆయన కుటుంబసభ్యులు, అనుచరులు చేస్తున్న భూదందాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో కొద్దినెలల క్రితం ఆయన్ను వైసీపీ అధిష్ఠానం పార్టీ నుంచి బహిష్కరించింది. ఈనేపథ్యంలో ఆయన ఆదివారం మార్కాపురం వచ్చిన చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ సహకారంతో ఆయన టీడీపీలో చేరగలిగారు. ఒంగోలుకు చెందిన సూర్యప్రకాష్‌రెడ్డి అన్న భాస్కర్‌రెడ్డి సతీమణి నియంతారెడ్డి నగరపాలక సంస్థలో వైసీపీ కార్పొరేటర్‌గా ఉన్నారు. గతంలో సూర్యప్రకాష్‌రెడ్డి మాజీ మంత్రి బాలినేని అనుచరునిగా చెప్పుకునేవారు.



• భక్తిశ్రద్ధలతో ఈస్టర్

జిల్లాలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తు పునరుత్థానాన్ని ఘనంగా స్వాగతించారు. ఆదివారం తెల్లవారు జామునుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒంగోలులోని జువెట్ ప్రార్థన కొండపై సూర్యోదయ ఆరాధనలో పాస్టర్లు వాక్యోపదేశం చేశారు. సాయంత్రం శ్మశానాల్లోని బంధువుల సమాధుల వద్ద పెద్దసంఖ్యలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు.

- ఒంగోలు కార్పొరేషన్

సచివాలయాల్లోనే పింఛన్లు

నగదు పంపిణీ బాధ్యతల నుంచి వలంటీర్లను తప్పించిన ఈసీ
సిబ్బందితో ఇప్పించనున్న ప్రభుత్వం
3న బ్యాంకుల నుంచి నగదు డ్రా
ఆ రోజే ప్రారంభించాలని ఆదేశాలు
ఇంతవరకూ జిల్లాకు రాని నిధులు

ఒంగోలు నగరం, మార్చి 31 : 'ప్రతినెలా ఒకటో తేదీనే మీ ఇంటికే పింఛన్ సొమ్ము' అన్న ప్రభుత్వ నిర్ణయానికి ఈనెల నుంచి బ్రేక్‌పడింది. ఆయా గ్రామాల్లో పింఛన్లను సచివాలయాల్లోనే పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులు సచివాలయాలకు వచ్చి పింఛన్ సొమ్మును తీసుకోవాల్సి ఉంటుంది. భారత ఎన్నికల కమిషన్ రాష్ట్రంలోని వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయవద్దంటూ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం సచివాలయాల్లోనే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఆర్థిక సంవత్సరం ముగిసిన నేపథ్యంలో ఏప్రిల్ ఒకటి, రెండు తేదీల్లో బ్యాంకుల్లో లావాదేవీలు జరగవు. దీంతో ఈనెల 3 నుంచి పింఛన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం ముందుగానే నిర్ణయించింది. వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటికే పింఛన్ సొమ్మును అందించాలని భావించింది. అందుకు ఈసీ బ్రేక్ వేసింది. ప్రభుత్వ పథకాల పంపిణీలో వలంటీర్ల పాత్ర ఉండకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇంటింటికీ పింఛన్ అందించే కార్యక్రమానికి ఫుల్‌స్టాప్ పడింది. దీంతో సచివాలయంలో పనిచేసే 14మంది సిబ్బందికి పింఛన్‌ల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం లాగిన్ ఇచ్చింది. దాని ద్వారా ఆధార్, వేలిముద్ర తీసుకుని పింఛన్ ఇస్తారు. అందుకు 3వ తేదీ నుంచి 8వరకు అధికారికంగా షెడ్యూల్ ఇచ్చారు. పింఛన్ పుస్తకాలను ఎట్టిపరిస్థితుల్లోనూ లబ్ధిదారులు సచివాలయానికి తీసుకుపోకూడదని ఆదేశాలు ఇచ్చారు. పుస్తకంపై సీఎం జగన్ ఫొటో ఉండటమే దానికి కారణం.

పంపిణీ జాప్యమయ్యే అవకాశం



జిల్లాలో మొత్తం వివిధ రకాల పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు 2,94,888 మంది ఉన్నారు. వీరికి పింఛన్ పంపిణీ చేసేందుకు ప్రతి నెలా ప్రభుత్వం రూ.88.22 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. కాగా బ్యాంకుల నుంచి ఒకటి రెండు తేదీల్లో లావాదేవీలు లేవంటూ పింఛన్ల పంపిణీని ఏప్రిల్ మూడో తేదీకి రాష్ట్రప్రభుత్వం వాయిదా వేసింది. కాగా పింఛన్ల పంపిణీకి అవసరమైన నిధులను ఇంతవరకూ జిల్లాకు విడుదల చేయలేదు. దీంతో ప్రభుత్వం మూడో తేదీ నుంచి పింఛన్ల పంపిణీ అని ప్రకటించినా మరింత ఆలస్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. మూడో తేదీన సచివాలయ సిబ్బంది బ్యాంకులకు వెళ్లి నగదును తీసుకు వచ్చేసరికి ఆలస్యమవనుంది. దీంతో పింఛన్ల పంపిణీ నాలుగో తేదీ నుంచి ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

నడవలేని, మంచంలో ఉన్న వారి విషయంలో స్పష్టత కరువు

ప్రస్తుతం పింఛన్లు పొందుతున్న వారిలో దివ్యాంగులు, నడవలేని వారు, అంధులు, వృద్ధాప్యంతో మంచం పట్టిన వారు ఉన్నారు. వీరికి పింఛన్ సొమ్ము అందేసరికి పదిరోజులకు పైగానే పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. పింఛన్‌ల పంపిణీ పూర్తి దశకు చేరుకున్నాక సచివాలయం వద్దకు వచ్చి తీసుకోలేని వారికి ఇంటి వద్దకు వెళ్లి ఇచ్చే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పింఛన్ల పంపిణీ ఈనెలలో సచివాలయ సిబ్బంది ద్వారా నిర్వహిస్తుండటంతో సొమ్ము అందడంలో జాప్యమయ్యే పరిస్థితి ఉంది. దీంతో సచివాలయానికి రాలేని వారికి లబ్ధి అందజేతలో మరింత ఆలస్యం జరిగే అవకాశం కనిపిస్తోంది.

ఆశీర్వదించండి..అభివృద్ధి చేసి చూపిస్తా..!

- ఎస్ఎన్‌పాడు టీడీపీ అభ్యర్థి బీఎన్
- పలుచోట్ల ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 31: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎన్.విజయ్ కుమార్ కోరారు. ఆదివారం ఒంగోలు నగర పరిధిలోని 39వ డివిజన్‌లోని పేర్నమిట్టలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎన్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని, నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని చెప్పారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రహదారులు, డ్రైన్‌లు, విద్యుత్ సమస్య పరిష్కారం, డివిజన్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపినట్లు గుర్తు చేశారు. నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, అండగా ఉంటానని తెలిపారు. ఈ ఐదేళ్ళ సైకో జగన్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, అన్ని రకాల పన్నులు, చార్జీల భారాన్ని మోపారని విమర్శించారు. మద్యనిషేధం పేరుతో సొంతబ్రాండ్‌లను మార్కెట్‌లోకి తీసుకొచ్చారని, జేబ్రాండ్‌లతో అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆరోపించారు. దుర్మార్గపు వైసీపీకి గుణపాఠం చెప్పాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4వేలు ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారని, మెగా డీఎస్సీతో వేలాదిమందికి ఉపాధ్యాయులుగా అవకాశం కల్పిస్తారని హామీ ఇచ్చారు. గతంలో తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించిన పేర్నమిట్ట ప్రజలు మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. మీ కుటుంబ బిడ్డగా ఆశీర్వదించి, అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, ఆరికట్ల సుమతి, నల్లూరి ప్రవీణ్, పెంట్యాల శ్రీనివాసరావు, లత, పద్మ, బోడపాటి రాంబాబు, సుధారాణి, అమానుల్లా, నరేంద్ర, మలగా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. కాగా విజయ్‌కుమార్‌కు డివిజన్‌లోని ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు.


పేర్నమిట్టలో ప్రచారం నిర్వహిస్తున్న బీఎన్


అభిమానులు చేపట్టిన పాదయాత్రను ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్

ఇనమనమెళ్లూరు ఎంపీపీనగర్‌లో..

మద్దిపాడు: టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి బీఎన్.విజయకుమార్ ఆదివారం ఇనమనమెళ్లూరు ఎంపీపీ నగర్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి దళితుల పథకాలను పక్కదారి పట్టించారని ఆరోపించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు మాట్లాడుతూ వైసీపీ నాయకులు గ్రామాల్లో ఓటర్లను బెదిరిస్తున్నారని, ఓటుతో వారికి బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడక స్వాములు, నైనాల భవనారాయణ, మందపల్లి శ్రీనివాసరావు, డొప్ప శేషయ్య, డొప్ప సుబ్బారావు, , జనసేన మండల అధ్యక్షుడు నున్నా బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బీఎన్ గెలుపు కోసం పాదయాత్ర

సంతనూతలపాడు టీడీపీ అభ్యర్థి బీఎన్.విజయకుమార్ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని ఇనమనమెళ్లూరుకు చెందిన నాయకులు గంగవరపు జోసఫ్, తాబేటి వెంకటరావు, నల్లతోటి ఆశోక్, ఊదరగుడి ఆదినారాయణ విజయవాడ గుణదల మేరీ మాత ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను ఆదివారం విజయకుమార్ ప్రారంభించారు. తనపై అభిమానంతో ఈ పాదయాత్రను ప్రారంభించటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మండవ గోపిచంద్, దాసరి రమేష్, మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీనివాసరావు, అడకా స్వాములు, డొక్క సుబ్బారావు, నైనాల భవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డవరం అంకమ్మతల్లికి ప్రత్యేకపూజలు

దొడ్డవరం అంకమ్మ తల్లి కొలుపులు పురస్కరించుకొని టీడీపీ అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మీ కుటుంబ సభ్యునిగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు.

నేటి నుంచి టెన్త్ మూల్యాంకనం

ఒంగోలు(విద్య), మార్చి 31: పదోతరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ఒంగోలులోని డీఆర్ఆర్ఎం మునిసిపల్ హైస్కూలులో ప్రారంభంకానుంది. మూల్యాంకన విధులకు సీఈ, ఏఈ, స్పెషల్ అసిస్టెంట్లుగా 1200 మందిని నియమించినట్లు డీఈవో సుభద్ర ప్రకటించగా, పరీక్షల పరిశీలకులు ప్రసన్నకుమార్ మాత్రం 980 మందిని మాత్రమే నియమించినట్లు విలేఖరుల సమావేశంలో తెలిపారు. జవాబుపత్రాల మూల్యాంకనానికి సీనియర్ టీచర్లను నియమించినట్లు వారు చెప్తున్నారు. తెలుగు, హిందీ సబ్జెక్టులకు ఐదు సంవత్సరాలకు పైగా, ఇంగ్లీషు 14 సంవత్సరాలు, గణితం, పీఎస్ 13 సంవత్సరాలు, బయాజికల్ సైన్స్ ఆరు సంవత్సరాలు, సెషల్ స్టడీస్‌కు ఎనిమిది సంవత్సరాలకు పైగా బోధన అనుభవం ఉన్నవారిని నియమించారు మూల్యాంకన కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో వైద్యఆరోగ్యశాఖ బృందాన్ని నియమించారు. మూల్యాంకన విధులకు నియమితులైన వారికి ఎటువంటి మినహాయింపులు లేవు. మూల్యాంకన విధులకు హాజరు కాని టీచర్లు, వారిని రిలీవ్ చేయని హెచ్ఎంలు, ఎంఈవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూల్యాంకన విధులకు హాజరయ్యే టీచర్లు సెల్‌ఫోన్లు తీసుకరాకూడదు. మూల్యాంకనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

3వ తేదీ నుంచి పింఛన్ల పంపిణీ

టంగుటూరు, మార్చి 31 : ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడం, గ్రామ సచివాలయ ఉద్యోగులను సంబంధిత యాప్‌కు మ్యాపింగ్ చేయడం కారణంగా ఈ నెల పింఛన్ల పంపిణీ ఆలస్యం జరగనుంది. ఈనెల 3వ తేదీ నుంచి గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్ల పంపిణీ జరుగుతుందని ఎంపీడీవో సుబ్రమ్మణ్యం ఆదివారం తెలిపారు. ఈనెల 2న బ్యాంకుల నుంచి పింఛన్ల నగదు డ్రా చేస్తారు. పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇరువురూ బ్యాంకు నుంచి పింఛన్ సొమ్ము డ్రా చేస్తారు. పంచాయతీ కార్యదర్శి లాగిన్‌లో గ్రామ సచివాలయ ఉద్యోగులను మ్యాపింగ్ చేస్తారు. ఈపని ముగియగానే సచివాలయ సిబ్బందికి పింఛన్ల పంపిణీ బాధ్యత అప్పగిస్తారు. ఈనెల 1,2 తేదీల్లో ఈపనులన్నీ ముగించుకొని 3వ తేదీ ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ కొనసాగనుంది. పింఛన్లు గ్రామ సచివాలయం వద్ద పంపిణీ చేస్తారా, లేక లబ్ధిదారులను వారి ఇళ్ల వద్ద కలసి ఇస్తారా అన్న విషయమై ఇంకా స్పష్టత రాలేదు.

క్రైస్తవులకు మజ్జిగ అందజేత


మజ్జిగను అందజేస్తున్న టీడీపీ నాయకులు

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 31 : ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఒంగోలు నగరం మామిడిపాలెంలోని జువెట్ మెమోరియల్ సమాధుల తోటలో ఆదివారం సాయంత్రం జరిగిన మృతుల జ్ఞాపకార్థం ప్రార్థన కూటమి సందర్భంగా విచ్చే సిన భక్తులకు టీడీపీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నత్తల కనకారావు, క్లస్టర్ ఇన్‌చార్జి ధర్మ, డివిజన్ నాయకులు కె.అనీల్, ప్రసాద్, రమేష్, సురేష్ వెంకీ తదితరులు పాల్గొన్నారు.

వేలంలో అన్ని గ్రేడ్లకు అనుమతి

టంగుటూరు, మార్చి 31 : అన్ని రకాల గ్రేడ్లతో కూడిన పొగాకును వేలం కేంద్రంలోని మార్కెట్లో పెట్టుకోవచ్చని టంగుటూరు పొగాకు వేలం కేంద్రం సూపరింటెండెంట్ ఏ శ్రీనివాసరావు రైతులకు ఆదివారం సూచించారు. రైతులకు ఇచ్చిన కోటాకు లోబడి అన్ని రకాల గ్రేడ్లు వేలం కేంద్రానికి తెచ్చుకోవచ్చన్నారు. బేళ్లను ఇంటి వద్దనే పరిశీలించుకోవాలని, అందులో సాఫ్ట్, హీట్ లేకుండా వేలంలో పెట్టుకోవాలన్నారు. టీపీఎల్ కలిసిన బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురావద్దని ఆయన రైతులకు సూచించారు.

చెట్టును ఢీకొన్న మోటార్‌సైకిల్

ఒకరి మృతి • మరొకరికి తీవ్రగాయాలు


మృతి చెందిన అజయ్

జరుగుమల్లి(కొండపి), మార్చి 31: మోటార్‌సైకిల్‌పై వేగంగా వెళుతూ అదుపుతప్పి వాహనం చెట్టుకు ఢీకొన్న ఘటనలో ఒకరు మరణించగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం దైవాలరావూరుకు చెందిన అంగలకుర్తి అజయ్, ఎన్.ఏసు అనే కూలీలు టంగుటూరులో చికెన్ తెచ్చుకునేందుకు ఆదివారం ఉదయం మోటార్‌సైకిల్‌పై వేగంగా పంగులూరివారిపాలెం నుంచి వెళుతున్నారు. వీరు నడుపుతున్న వాహనం అదుపుతప్పి వావిలేటిపాడు చెరు వు వద్ద రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. ప్రమాదంలో వెనుక కూర్చున్న అజయ్ (35) అక్కడికక్కడే మరణించాడు. వాహనం నడుపుతున్న ఏసుకు తీవ్రగాయాలు కాగా స్థానికులు 108 వాహనానికి, జరుగుమల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఏసును ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇరువురు పొగాకు పనుల కోసం జరుగుమల్లి పంచాయతీలోని పంగులూరివారిపాలెంకు నెల క్రితం తమ కుటుంబాలతో వచ్చారని తెలిసింది.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు


పార్టీలో చేరిన వారితో అభివాదం చేస్తున్న దామచర్ల జనార్దన్


పార్టీలో చేరిన వారితో దామచర్ల

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఒంగోలులో అభ్యర్థి దామచర్ల, కొండపిలో ఎమ్మెల్యే స్వామి, సత్య

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 31 : వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై విసుగు చెందిన పలువురు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఒంగోలులోని ఎన్టీఆర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ననుసం చెన్నయ్య ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన చుండూరి ఏడుకొండలు, పోతులూరి శ్రీను, మీరిగ శ్రీను, మీరిగ నాగేంద్రం, నండూరి ఏడుకొండలు, మలశం నాగరాజు, పోతులూరి బ్రహ్మయ్య, కొత్తపట్నం మండలానికి చెందిన వైసీపీ నాయకులు మద్దిల శ్రీనివాసులురెడ్డి, కాముట్ల సుబ్బారెడ్డి, పురిణి నాంచారులురెడ్డి, మద్దిల బాలకోటిరెడ్డి, రాగాల రవీంద్రరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారితోపాటు వారి కుటుంబ సభ్యులు, మరో 120 మంది చేరగా వారికి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ నుంచి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, ద్వారాబాకుల శ్రీనివాసులురెడ్డి, శింగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల నుంచి..

చేజర్ల గ్రామంలో పలువురు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. గ్రామ సర్పంచ్ చాగంటి రవికుమార్‌రెడ్డి, తన అనుచరులు మరో వందమంది తెలుగుదేశంలో చేరారు. అలాగే కరవది ఎస్సీ కాలనీ నుంచి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తొట్టెంపూడి యలమంద, వారి అనుచరులు, కుటుంబ సభ్యులు మరో 25 కుటుంబాలు టీడీపీలో చేరారు. వలేటివారిపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు వలంటీర్లు బోడి గంగాధర్, బోడి అనీల్, చరుద్రబోయిన కేశవ, వైసీపీ నాయకులు వలేటి హనుమంతరావు, సుదర్శి చందు, శ్రీపతి చందు, మరో 45 కుటుంబాలు, ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు.

ఎమ్మెల్యే స్వామి సమక్షంలో..

జరుగుమల్లి (కొండపి): మండలంలోని పాలేటిపాడు గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పాలేటి వెంకటరావు, దార్ల వెంకటరావు, మిడసల మాలకొండయ్య, ఆదిపోగు కిషోర్‌బాబు, కదిరి రవిలతోపాటు మరో పది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి ఆదివారం ఉదయం కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సమక్షంలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ ఎస్సీలకు చేసిన అన్యాయాన్ని తెలుసుకుని అనేక కుటుంబాలు టీడీపీలోకి వస్తున్నాయన్నారు. పార్టీలోకి వచ్చిన వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, మహేంద్ర, మురళి, మాల్యాద్రి పాల్గొన్నారు.

సత్య సమక్షంలో..

సింగరాయకొండ: సింగరాయకొండ మండలంలో టీడీపీలోకి వలసల పరంపర జోరుగా కొనసాగుతోంది. కలికివాయి ఎస్సీ కాలనీకి చెందిన 50 కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం రాత్రి టీడీపీ సీనియర్ నేత మందలపు గాంధీచౌదరి ఆధ్వర్యంలో టంగుటూరు మండలం ఐటీసీ ఎదురుగా ఉన్న దామచర్ల సత్య కార్యాలయంలో ఆయన సమక్షంలో వైసీపీ శ్రేణులు పార్టీలో చేరారు. వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి సత్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ పాల్గొన్నారు.


దామచర్ల సత్య సమక్షంలో టీడీపీలో చేరిన నాయకులు

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ ఆరాధనలు


జువెట్ ప్రార్థన కొండపై సూర్యోదయ ఆరాధనలో వాక్యోపదేశం చేస్తున్న పాస్టర్ ఆషేర్‌పాల్, జాన్‌కెనడీ, జాన్‌అగస్టీన్

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

ఒంగోలు(కార్పొరేషన్), మార్చి 31: ఏసుక్రీస్తు శిలువపై మరణించి తిరిగి మూడవ రోజున మృత్యుంజయుడుగా తిరిగి లేవడాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలులోని జువెట్ ప్రార్థన కొండపై సూర్యోదయ ఆరాధనలో సీనియర్ పాస్టర్ డి.జాన్‌అగస్టీన్, పాస్టర్ డి.ఆషేర్‌పాల్ వాక్యోపదేశం చేశారు. అదే వేదికపై అంతకముందు పాస్టర్ జాన్ కెనడీ దైవసందేశం ఇచ్చారు. అలాగే జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో వేర్వేరుగా నిర్వహించిన ఈస్టర్ ఆరాధనలో పాస్టర్ అగస్టీన్, ఆషేర్‌పాల్, జాన్ కెనడీ వాక్యోపదేశం చేశారు. మామిడిపాలెంలోని జువెట్ మెమోరియల్ సమాధుల తోటలో నిర్వహించిన మృతుల జ్ఞాపకార్థ ప్రార్థనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంజయ్‌గాంధీ కాలనీలోని ది లార్డ్ చర్చిలో పాస్టర్ సురేష్, రామనగర్ నాజరేత్ జువెట్ మెమోరియల్ బాప్టిస్టు చర్చిలో పాస్టర్ కులదీప్, కబాడిపాలెంలోని పెంతెకోస్తు చర్చిలో రెవరెండ్ జి.భగవాన్‌దాసు వాక్యాన్ని బోధించారు. క్లౌపేటలోని ఐఈఆర్ఎఫ్, ఎష్కోలు ప్రార్థన మందిరం, మామిడిపాలెంలోని ఒలీవల ప్రార్థనకొండ, హోసన్నా, బైబిల్ మిషన్ ప్రార్థన మందిరం, ప్రార్థన మందిరంతోపాటు పలు చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సందర్భంగా ఆలయాల్లో క్వయర్ బృంద సభ్యులు పలు గీతాలు ఆలపించారు.

నాగులుప్పలపాడు మండలంలో..

నాగులుప్పలపాడు : మండలంలోని క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలను ఇచ్చారు.

టంగుటూరు మండలంలో..

టంగుటూరు: ఈస్టర్ పండుగ సందర్భంగా వాడవాడలా ఆరాధనలు జరిగాయి. టంగుటూరులోని న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధనా మందిరంలో న్యూలైఫ్ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ అధ్యక్షతన ఈస్టర్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన సిస్టర్ సూసన్‌రాణి వాక్య పఠనం చేశారు. నూతన ఎరుషలేము ప్రార్థన మందిరంలో రాజుపాలెం దైవసేవకులు దైవోపదేశం చేశారు. బెరకా, షకీన, ఏజీ చర్చి క్రైస్తవ దేవాలయంలోనూ ఈస్టర్ వేడుకలను జరిపారు. పసుకుదరులోని కృపామయుని ప్రార్థనా మందిరంలో బ్రదర్ కోటేశ్వరరావు దైవసందేశం ఇచ్చారు.


వాక్యపఠనం చేస్తున్న సిస్టర్ సూసన్‌రాణి

బాబు ష్యూరిటీపై విస్తృత ప్రచారం


మిట్టపాలెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

కొండపి, మార్చి31: బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంపై టీడీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఆదివారం కొండపిలోని బీసీ కాలనీ, కుమ్మరి, రజకపాలెంలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్ ఖాఈషా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నన్నూరి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

మిట్టపాలెంలో... మండలంలోని మిట్టపాలెం ఎస్సీ కాలనీలో నాయకులు ఇంటింటికీ తిరిగి బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐనంపూడి రమేష్, చిన్నం వీరాస్వామి, మద్దినేని లక్ష్మీ నరసింహం, ముప్పరాజు సుధాకర్, దర్నాశి వసంతరావు, కొల్లూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


కొండపిలో ప్రచారం చేస్తున్న శ్రేణులు

అవీ..ఇవీ..

నేడు నవోదయకు అడ్మిషన్లు

ఒంగోలు(విద్య), మార్చి 31: ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతి అడ్మిషన్లను సోమవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ ప్రవేశాల కోసం ఈ ఏడాది జనవరి 20న నిర్వహించిన ప్రవేశపరీక్ష ఫలితాలను, అడ్మిషన్లకు ఎంపికైన విద్యార్థుల హాల్‌టిక్కెట్ల నెంబర్లను ప్రిన్సిపాల్ విడుదల చేశారు. అడ్మిషన్లకు ప్రాథమికంగా ఎంపికైన విద్యార్థులు సోమవారం ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తమ హాల్ టిక్కెట్లను తీసుకొని జవహర్ నవోదయ విద్యాలయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఆరో తరగతి అడ్మిషన్ల నోటిఫికేషన్‌లో పేర్కొన్న సర్టిఫికెట్లను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమర్పించాలని కోరారు.

విశ్రాంత హెడ్ కానిస్టేబుల్‌కు సత్కారం

ఒంగోలుక్రైం, మార్చి 31: పోలీసుశాఖలో 37 సంవత్సరాల పాటు సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కే.నాగూర్‌వలిని ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి సత్కరించారు. ఆదివారం ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో నాగుర్‌మీరావలికి ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖ నుంచి ఎల్లప్పుడు సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్సై తిరుపతిస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయం


నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న వెంకటస్వామి

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 31: రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని బహుజన సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు తాటిపర్తి వెంకటస్వామి ఆరోపించారు. ఒంగోలులోని బీఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన నుంచి విముక్తి చెందాలంటే ప్రజలు బీఎస్పీని ఆదరించాలని కోరారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలతో పాటు ఒంగోలు పార్లమెంట్ స్థానం నుంచి అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. దళిత బహుజన, బీసీలు, మైనార్టీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అభ్యర్థులు పాల్గొన్నారు.

వైసీపీతోనే అభివృద్ధి, సంక్షేమం : మంత్రి

మద్దిపాడు, మార్చి 31: వైసీపీతోనే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. ఆదవారం మద్దిపాడు దళితవాడలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని చెప్పారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మండవ అప్పారావు, వాకా కోటిరెడ్డి, నట్టే సంజీవరావు, మోరబోయిన సంజీవరావు, చిట్టిబోయిన అనిల్ పాల్గొన్నారు.

4న కొత్తపట్నంలో ఆత్మీయ సమ్మేళనం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 31: యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4వతేదీన కొత్తపట్నంలో యానాదుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు చప్పిడి వెంగళరావు తెలిపారు. ఒంగోలులోని అంబేడ్కర్‌భవన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ సభకు దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా యానాదుల సమస్యలపై నిరంతరం దళిత సంఘాల మద్దతుతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలోని యానాదులందరూ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ త్యాగం చిరస్మరణీయం


మాట్లాడుతున్న నాగయ్య

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 31: స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిరస్మరణీయులని నాస్తిక సమాజం నాయకుడు అంబటి నాగయ్య పేర్కొన్నారు. నాస్తిక సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి సభ లతీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యోదమ నాయకుడు లాలాలజపతిరాయ్ మరణానికి కారణమైన జనరల్ సాండర్స్‌ను కాల్చిచంపడం ద్వారా దేశ స్వాతంత్ర్యోద్యమంలో భగత్‌సింగ్ భాగస్వామ్యం అయ్యాడన్నారు. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, జాతీయవాదులకు కనువిప్పు కల్పించాలనే ఉద్దేశంతో పార్లమెంట్‌లో తన సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి బాంబుదాడి చేశారని తెలిపారు. తద్వారా విప్లవోద్యమానికి ఈ దేశంలో బలమైన పునాదాలు వేశారని కొనియాడారు. అనంతరం తర్కశాస్త్రం-విజ్ఞానశాస్త్రం అనే అంశంపై డాక్టర్ కె.జయకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నాస్తిక సమాజ నాయకులు బి.సుధాకర్, సత్యనారాయణ, నరసింహారావు, ఓపీడీఆర్ సుధాకర్, బుద్ధకోటి, దుడ్డు వెంకట్రావు, లలితకుమారి, బి.సుబ్బారావు, జీవీ.కృష్ణయ్య, విజయసారథి, పి.సుబ్బారావు పాల్గొన్నారు.

రైజ్‌లో ఘనంగా వీడ్కోలు వేడుకలు


జ్యోతిప్రజ్వలన చేస్తున్న రంగమన్నార్

ఒంగోలు(విద్య), మార్చి 31: ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూపు విద్యాసంస్థల్లో శనివారం ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాల్గవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమన్నార్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ ఏవీ.భాస్కరరావు మాట్లాడుతూ ఉద్యోగాల సాధనకు తృతీయ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, డీన్ వేణుగోపాలరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై ఉద్యమించాలి


ఉదయం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 31: మహిళా ఉద్యమనేత మోటూరి ఉదయం స్ఫూర్తితో మహిళా సమస్యలపై ఉద్యమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చైతన్యనగర్‌లో మోటూరి ఉదయం 22వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ మహిళా సంఘాన్ని స్థాపించి రాష్ట్రం నలుమూలల విస్తరింపజేసిన మహోన్నతమైన వ్యక్తి ఉదయం అని కొనియాడారు. కార్యక్రమంలో జి.ఆదిలక్ష్మి, బత్తుల పెద్దగోవిందమ్మ, పి.రమణ, మధురవాణి, కె.సామ్రాజ్యం, కె.రమాదేవి, కె.సుబ్బులు, కె.జయమ్మ, తిరుపతమ్మ, సీహెచ్.గురవమ్మ, మరియమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత విభావరి

ఒంగోలు(కల్చరల్),మార్చి 31: ఒంగోలులోని తాతా బిల్డింగ్స్ దగ్గర ఉన్న భాస్కర్ మ్యూజిక్ ప్లాజాలో ఆదివారం ఏర్పాటుచేసిన సినీ సంగీత విభావరి విశేషంగా అలరించింది. మ్యూజిక్ ప్లాజా అధ్యక్షురాలు స్వర్ణలత ఆధ్వర్యంలో గాయకులు డి.కోటేశ్వరరావు, బాలాజీ, అశోక్, రంగా, డి.శివప్రసాద్ తదితరులు పలు గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో ఎస్‌కే.గౌస్, ఏడుకొండలు, ఆనందరావు, కొండారెడ్డి, డి.భవానీ, నాగేంద్రమ్మ, డి.ఉషారాణి, శైలజ, శ్రీదేవి, బసీరున్నీసా తదితరులు పాల్గొన్నారు. అటు శ్రీ కళాంజలి కళాపరిషత్ ఆధ్వర్యంలో స్థానిక సీపీఎన్ రీడింగ్ రూములో జరిగిన సంగీత విభావరి సంస్థ అధ్యక్షులు ఆర్.వేణుమాస్టర్ ఆధ్వర్యంలో జరిగింది. గాయకులు అప్పిశెట్టి రత్తయ్య, బొమ్మల వెంకటేశ్వర్లు, సూది రమేష్ బాబు, వలి, అన్నపూర్ణ, పి.పద్మ, శైలజ తదితరులు పలు పాటలు పాడారు.ఆర్.వి.రమేష్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

కదిలిన మార్కాపురం

యువత, మహిళలు అధిక సంఖ్యలో హాజరు ● తరలివచ్చిన సాధారణ ప్రజానీకం ● కందులకు మద్దతుగా కేరింతలు



ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబునాయుడు, పక్కన మాగుంట శ్రీనివాసులురెడ్డి, కందుల నారాయణరెడ్డి

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో అనేక సందర్భాలలో మార్కాపురం వచ్చారు. అనేక సభల్లో పాల్గొని ప్రసంగించారు. అందులో ఎన్నికల ప్రచార సభలు కూడా ఉన్నాయి. కానీ ఆదివారం ఆయన పాల్గొన్న ప్రజాగళం సభకు ప్రజలు అధికసంఖ్యలో హాజరవడమేగాక ప్రసంగానికి అనుగుణంగా కార్యకర్తలు కేరింతలు కొట్టారు. మరో వైపు మహిళలు, యువతీ, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి అందునా కీలకమైన గ్రామాల నుంచి గతంలో ఎన్నడూ టీడీపీకి మద్దతివ్వని గ్రామాలు, ప్రాంతాల నుంచి ఆయావర్గాల ప్రజలు హాజరుకావడం చర్చనీ యాంశమైంది. ప్రజాగళం పేరుతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పక్షాన చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులోభాగంగా జిల్లాకు తొలిసారిగా ఆదివారం మార్కాపురం వచ్చారు. ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఉన్న మార్కాపురంలో సభాకార్యక్రమం విజయవంతానికి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి చేదోడుగా నిలిచారు. సాయంత్రం మూడు గంటలకు రావాల్సిన చంద్రబాబు సభా వేదికకు 4.12 గంటలకు చేరారు. అప్పటికి కూడా ఎండ తీవ్రంగా ఉంది. అయి నా గడియారస్తంభం కూడలిలో నిర్వహించిన ప్రజాగళం సభకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరుకావడం విశేషం.

వైసీపీ పట్టున్న గ్రామాల నుంచి భారీగా..

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సభకు ప్రజలు స్వచ్ఛందంగా ఎక్కువశాతం తరలి వచ్చినట్లు కనిపించింది. టీడీపీకి పెట్టనికోటగా ఉన్న మార్కాపురం పట్టణంతో పాటు ఇతర మండలాల్లో గతంలో వైసీపీకి పూర్తిపట్టున్న అనేక గ్రామాల నుంచి కూడా శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇటీవల ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురిని రాబట్టుకోవడం కూడా ఇందుకు కారణంగా భావిస్తున్నారు. అంతకుమించి బడుగుబలహీనవర్గాలకు చెందిన ప్రజలు, యువతీయువకులు సభలో అధికంగా కనిపించారు. సభాప్రాంగణంలో ఉన్న ప్రజల్లో కెళ్లి చూస్తే ఈ విషయం ప్రస్ఫుటంగా కనిపించింది. సంపద సృష్టించకుండా బటన్ నొక్కుడుతోనే పబ్బం గడుపుకోవాలని చూసిన జగన్ పరిపాలనా తీరుపై చంద్రబాబు తన ప్రసంగంలో విమర్శలు చేసినప్పుడు అరవై సంవత్సరాల వయసున్న వృద్ధురాలు అది నిజం.. నిజం.. అంటూ నినదించడం కనిపించింది. మరో ప్రాంతంలో ఒక కుటుంబ సభ్యులంతా పెద్దలు, పిల్లలతో సహా నిలబడి ఆయన ప్రసంగాన్ని ఆసక్తిగా వినడం కనిపించింది. వారంతా తాము పార్టీలకతీతం గా చంద్రబాబును చూడాలి, ఆయన మాటలు వినాలని తొలి సారిగా సభకు వచ్చినట్లు చెప్పారు.

కుటుంబ సమేతంగా..

నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరు పంపి అక్కడి ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం అభ్యర్థిగా వైసీపీ రంగంలోకి దింపింది. తదనుగుణంగా జరిగిన కొన్ని రాజకీయ పరిణామాల ప్రభావం కూడా జనసమీకరణలో కనిపించింది. టీడీపీకి పట్టుకొమ్మగా భావిస్తున్న మార్కాపురం మునిసిపాలిటీలోని దొడ్డ బజారు, తూర్పు వీధినుంచి కూడా ప్రజలు ఎక్కువ రావడం కనిపించింది. పూర్తిగా వైసీపీ ఆధిపత్యం ఉన్న ఆప్రాంతాల నుంచి వైసీపీ శ్రేణుల్లో కూడా మార్పురావడం వల్లే వారు రాగలిగారు. ఇంకా ముస్లిం మైనారిటీల హాజరు గణనీయంగా కనిపించింది. మరీ ముఖ్యంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్యవైశ్యుల్లోని టీడీపీ శ్రేణులంతా మారి పోయారని భావిస్తున్న నేపథ్యంలో ఆ సామాజిక వర్గానికి చెందిన పలు కుటుంబాల వారు కుటుంబ సమేతంగా వచ్చి సభలో పాల్గొనడం కనిపించింది. ఆ సందర్భంగా వారిని కదిలించగా రాష్ట్రంలో పరిస్థితులు, ప్రభుత్వాల పాలనా తీరుతెన్నులే తమకు ముఖ్య మంటూ వ్యాఖ్యానించారు. మార్కాపురం మండలంలో పెదనాగులవరం, మితనంపల్లి, దరిమడుగు, బోడ పాడు, రాయవరం తదితర ప్రాంతాల నుంచి ప్రజలు అధికంగా తరలివచ్చారు. తర్లుబాడు మండలంలో బోడపల్లి, కలుజువ్వలపాడు, చెరువు, చెన్నారెడ్డిపల్లి, కొనకనమిట్ల మండలంలో వాగుమడుగు, సిద్ధవరం, పెద్దారవీడు, పొదిలి మండలంలో పొదిలి నగర పంచాయతీ తలమల్ల, ఆముదాలపల్లి తదితర గ్రామాల నుంచి ప్రజలు అధికంగా తరలివచ్చినట్లు కనిపించింది. ప్రజలు రావడమే గాక చంద్రబాబు ప్రసంగానికి అనుగుణంగా కేరింతలు కొట్టారు. ఇక మార్కాపురం పట్టణంలో వ్యాపారవర్గ ప్రముఖులు, ఉద్యోగవర్గాల వారు సభాప్రాంగణానికి అల్లంత దూరం నుంచి చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకించడంతో పాటు సానుకూల స్పందన వ్యక్తం చేశారు. ఇలా ఏకోణంలో చూసినా గతంకన్నా చంద్రబాబునాయుడు పాల్గొన్న ప్రజాగళం సభకు అధికసంఖ్యలో ప్రజలు హాజరు కావటం పట్ల అటు కందుల నారాయణరెడ్డి ఇటు మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా పూర్తిస్థాయిలో సంతృప్తిని వ్యక్తం చేశారు.



చంద్రబాబును చూసి కేరింతలు కొడుతున్న యువత, అభిమానులు

ఇవే చివరి ఎన్నికలు..ఆదరించండి
● కందుల

'అన్నిరకాలుగా ఆలోచించి అనేక సర్వేలు చేసి ఇదే చివరి అవకాశం అంటూ చంద్రబాబునాయుడు గారు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఇచ్చారు. నేను నియోజకవర్గ ప్రజలను నమ్ముకుని కాలికి బలపం కట్టుకుని ఊర్లలో తిరుగుతూ నాకు చేతనైన సేవ చేశాను. ఇక ఇవే నాకు చివరి ఎన్నికలు. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి అని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి భావోద్వేగ భరితమైన ప్రసంగం చేశారు.

ఆదివారం సాయంత్రం గడియారస్తంభం కూడలిలో జరిగిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. తాను నియోజకవర్గ ప్రజలకోసం నిరంతరం పనిచేశానన్నారు. ఆర్థిక వనరులు సహకరించినా, సహకరించకపోయినా ప్రజలకు అండగా నిలబడి సేవ చేసినట్లు తెలిపారు. అనేక సందర్భాలలో పదవుల్లో లేకపోయినా ప్రభుత్వం సహకరించకపోయినా ప్రజాపోరాటాలు చేసి నట్లు ఆయన గుర్తు చేశారు. ఇవన్నీ గమనించి అన్నీ ఆలోచించి తమ నాయకుడు చంద్రబాబునాయుడు ఈ పర్యాయం తనకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలు తనను గెలిపిస్తే వారి వెన్నంటే ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి, సిటింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు మాగుంట కుటుంబం చేసిన సేవలను గుర్తుచేశారు. చంద్రబాబు సారథ్యంలో కూట మి అభ్యర్థిగా తాను రంగంలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. తనను గెలిపించాలని కోరారు.

బాలాజీకి పూర్తి అండగా ఉంటాం
● చంద్రబాబు హామీ

తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు, జడ్పీ మాజీ చైర్మన్ నూకసాని బాలాజీకి పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని, భవిష్యత్తులో మంచి అవకాశాలు వచ్చినప్పుడు కల్పిస్తాని టీడీపీ అధిష్ఠానం హామీ ఇచ్చింది. ఆదివారం ఆపార్టీ అధినేత చంద్రబాబునాయుడు మార్కాపురం వచ్చిన సందర్భంలో టీడీపీ జిల్లా నాయకులు ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నాయకులందరి సూచన మేరకు ఎర్రగొండపాలెం టీడీపీ అభ్యర్థి ఎరిక్షన్‌బాబు హెలీపాడ్ వద్ద బస్సులో బాలాజీ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన బాబు నిన్ననే నేను ఆయనతో ఫోన్‌లో మాట్లాడాను. మరోసారి మాట్లాడతానంటూ హామీ ఇచ్చారు. బాలాజీ భుజం తట్టి నేనున్నాను, మీపని మీరు చేయండని కూడా చెప్పారు.





చంద్రబాబుకు అభివాదం చేస్తున్న కార్యకర్తలు, విజయకేతనం చూపుతున్న యువత



దామచర్ల జనార్దన్‌తో మాట్లాడుతున్న చంద్రబాబు, పక్కన బాలాజీ, మాగుంట, నారాయణరెడ్డి

ముంపు గ్రామాలపై వైసీపీ ప్రభుత్వం అలక్ష్యం

టీడీపీ అధికారంలోకి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం
ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మార్చి 31: గుండ్లకమ్మ రిజర్వాయర్ ముంపు గ్రామాలు, పునరావాస కాలనీల సమస్యలను గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలి వేసిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆయన చేపట్టిన ఎన్నికల ప్రచారం రెండో రోజు ఆదివారం అద్దంకి మండలంలోని మణికేశ్వరంలో సాగింది. ముందుగా మణికేశ్వరం మల్లేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పక్కనే ఉన్న గుండ్లకమ్మ నదిని చూసి చలించిపోయారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ నేతలకు గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో ఇసుక తవ్వ కాలపై ఉన్న శ్రద్ధ వరదకు కొట్టుకుపోయిన రిజర్వాయర్ గేట్లు ఏర్పాటుపై లేదన్నారు. ఇసుక తవ్వకాల ద్వారా అక్రమార్జనకు అలవాటుపడి గేట్లు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిత్యం వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారన్నారు. గత ఏడాది గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో డ్రెడ్జర్‌ల ద్వారా ఇసుక తవ్వకాలను అడ్డుకున్న వైసీపీ నేతలు ఇప్పుడు మిన్నకుండటం దేనికి సంకేతమని చెప్పారు గుండ్లకమ్మ రిజర్వాయర్ ఆధారంగా చేపల వేట సాగించే జాలర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలోనే గుండ్లక మ్మ రిజర్వాయర్ గేట్లు ఏర్పాటుచేస్తామని చెప్పారు. ముంపు గ్రామాల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. నాటి సామాజిక సర్వేతో పనిలేకుండా ప్రస్తుతం వివాహం జరిగి మేజర్ అయిన అన్ని కుటుంబాలకు నివేశన స్థలాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం చేపల వేట సాగించే జాలర్లకు 90 శాతం రాయితీపై మోపెడ్‌లు, వలలు, మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాలు అందిస్తామని చెప్పారు. మణికేశ్వరం, కొంగపాడు, అనమనమూరులకు దశాబ్దాల నుంచి తారురోడ్డు లేకపోవటంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో తారు రోడ్డు మంజూరు చేయించినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయంలో మణికేశ్వరంలో పెద్దఎత్తున చేపట్టిన అభివృద్ధి పనులు మినహా గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్ర భుత్వం చేసింది శూన్యమన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మరోసారి టీడీపీ జెండా ఎగురవేసి ఆగిపోయిన అభివృద్ధిని మరలా పూర్వ వైభవం దిశగా తీసుకు పోవాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చే పట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల ను ఎమ్మెల్యే రవికుమార్ ఇంటిం టికి తిరిగి వివరించారు. వచ్చే ఎన్నికలలో అధికారపార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముస్లిం, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఎమ్మెల్యే రవికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించే సమయంలో అనూహ్య స్పందన వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల ప్రచారంలో ముస్లిం, ఎస్సీ మహిళలు, యువకులు రవికుమార్ వెన్నంటి నడిచారు. ఎస్సీ కాలనీలలో, ముస్లింలు ఉండే ప్రాంతాలలో మహిళలు ఎమ్మెల్యే రవికుమార్‌కు గుమ్మడికాయలతో, ఎర్ర నీళ్ళతో దిష్టి తీశారు. ఒకప్పుడు వైసీపీకి కంచుకోటగా ఉండే మణికే శ్వరంలో గత ఎన్నికల నాటికే మార్పు ప్రారంభమై టీడీపీకి స్వల్ప మెజార్టీ వచ్చింది. ఈ విడత గ్రామంలో అత్యధిక ఓట్లు ఉన్న ముస్లిం, ఎస్సీ కాలనీలలో అనూహ్య స్పందన రావటంతో టీడీపీకి మంచి మెజార్టీ వస్తుందన్న ధీమాను టీడీపీ వర్గీయులు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కుందారపు రామారావు, కాకాని అశోక్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, పూనూరి నరేంద్ర, కొండ్రు వీరాంజనేయులు, తదితరులు పా ల్గొన్నారు.



రవికుమార్‌కు గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న మహిళలు

నేడు ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల

దర్శి, మార్చి 31 : శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల సోమవారం దర్శి పట్టణంలో వైభవంగా జరగనుంది. ప్రతి ఏడాది పాల్గుణ బహుళ సప్తమి రోజున తిరునాళ్ల గత 54 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. తిరునాళ్ల సందర్భంగా స్వామి వారికి ఉదయం అభిషేకం, లక్ష తమలపాకుల అర్చన తదితర పూజలు నిర్వహిస్తారు. మహిళలు ఆలయం వద్ద పొంగళ్లు సమర్పిం చి మొక్కులు తీర్చుకుంటారు. రాత్రివేళ భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అరటితోట దగ్ధం



కాలిపోయిన అరటితోట

గిద్దలూరు టౌన్, మార్చి 31 : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అరటితోట కాలిపోగా సుమారు రూ.10లక్షల మేర నష్టం సంభవించింది. మండలంలోని దిగువమెట్ట తాండా పంచాయతీలోని పెద్దచెరువు గ్రామానికి చెందిన బిలావత్ లక్ష్మీనాయక్ 5 ఎకరాలలో అరటిపంట సాగుచేశారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి గాలుల కారణంగా పంట మొత్తం అందులో వేసిన డ్రిప్ పైపులతో సహా కాలిపోగా భారీగా ఆస్తినష్టం సంభవించిందని రైతు లక్ష్మీనాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఫైర్ ఇంజన్ వచ్చేలోపే పంటమొత్తం కాలిపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమ తవ్వకాలపై చర్యలు



అక్రమ తవ్వకాలను పరిశీలిస్తున్న చైర్మన్

గిద్దలూరు టౌన్, మార్చి 31 : గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారు శివార్లలోని కొండపై జరిగిన అక్రమ తవ్వకాలను మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య పరిశీ లించారు. అక్రమార్కులు ఎక్స్‌కవేటర్ సహాయంతో కొంత భాగాన్ని చదును చేసి ఉండడాన్ని గమనించారు. విచారణ చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని చైర్మన్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.

ప్రమాద బాధితునికి కందుల పరామర్శ



క్షతగాత్రుని పరామర్శిస్తున్న నారాయణరెడ్డి

మార్కాపురం రూరల్, మార్చి 31: పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 565పై మార్కా పురం పట్టణానికి వచ్చే క్రమంలో బోడపాడు రోడ్డు జంక్షన్ వద్ద గుర్తుతెలియని కారు బైకును ఢీ కొట్టింది. దీంతో బైకుపై ఉన్న మోరబోయిన చిన్న రంగయ్య, మోరబోయిన పెద్దిరాజు అనే ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. కొనకనమిట్ల మండలం తువ్వపాడు గ్రామం నుంచి మార్కాపురం పట్టణంలో జరుగుతున్న ప్రజాగళం సభకు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. స్థానిక జిల్లా వైద్యశాలలో చికిత్స పొందు తుండగా మాజీ ఎమ్మెల్యే, ఎన్డీఏ కూటమి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పీసీపల్లి, మార్చి 31 : మద్యం బాటిళ్లను అక్రమంగా కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. ఎస్ఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు పీసీపల్లి మండలంలోని గుంటుపల్లిలో ఓ వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. ఆ గ్రామానికి వెళ్లగా అక్కడ టి.రమేష్‌బాబు మద్యం బాటిళ్లతో వెళ్తున్నారు. అతన్ని విచారించగా అతనివద్ద 13 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. అతనిపై కేసు నమోదుచేసి అరెస్టు చేశారు.

బైకు దొంగలపై కేసు

పీసీపీల్లి, మార్చి 31 : వ్యసనాలకు అలవాటు పడి బైకును దొంగలించిన ఇద్దరు యువకులపై పీసీపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు రెండురోజుల కిందట ఇద్దరు యువకులు పెదఅలవలపాడు వద్ద ద్విచక్రవాహనంతో ఉండగా అదుపులోకి తీసుకున్నారు.

కొండపిని గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇద్దాం!

ఎమ్మెల్యే స్వామి హ్యాట్రిక్ విజయం తథ్యం ● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య

సింగరాయకొండ, మార్చి 31 : రాబోయే ఎన్నికల్లో కొండపి నియోజకవర్గంలో టీడీపీ జెండాను మరోసారి ఎగురవేసి ఆవిజయాన్ని చంద్రబాబునాయుడుకు కానుకగా ఇస్తామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. ఎమ్మెల్యే స్వామి హ్యాట్రిక్ విజయం తథ్యమని జోస్యం చెప్పారు. దామచర్ల కుటుంబం కొండపిలో ఇప్పటికి ఆరుసార్లు ఎన్నికల్లో పోటీచేశామని ఏజీ ఎన్నికల్లో కూడా ఎక్కడా తగ్గేదే లేదన్నారు. ఆర్థికంగా బలవంతులమని చెప్పుకుంటున్న వైసీపీని అన్నివిధాలా ఢీకొట్టి చిత్తుచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. సింగరాయకొండ టీడీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో దామచర్ల సత్య పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఇప్పటికే ఆత్మీయ సమావేశాలను నిర్వహించానని తెలిపారు. ప్రజల నుంచి పార్టీకి విశేషమైన స్పందన లభిస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొండపి నియోజకవర్గాన్ని రూ. 3 వేల కోట్ల అభివృద్ధి చేశామని, వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని సత్య విమర్శించారు. ప్రశాంతంగా ఉండే నియోజకవర్గంలో వైసీపీ వచ్చాక హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల బనాయింపు చోటుచేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట, కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే స్వామిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

స్వామిని రాజకీయాల్లో ప్రోత్సహించాం

ఎమ్మెల్యే స్వామిని రాజకీయంగా దామచర్ల కుటుంబం ప్రోత్సహించిందని సత్య చెప్పారు. 2014-19 టీడీపీ అధికారంలో ఉన్నపుడు నియోజకవర్గంలో పాలనాపరంగా అన్ని వ్యవహారాలను స్వతంత్రంగా, స్వేచ్ఛగా స్వామి తీసుకునేవారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో ఆయన చేసిన అభివృద్ధి, ప్రజలతో ఉన్న తత్సంబంధాల వలనే రాష్ట్రంలో వైసీపీ గాలి వీచినా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిపొందారని సత్య వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య నేతలు చీమకుర్తి కృష్ణ, సన్నెబోయిన శ్రీనివాసులు, కూనపరెడ్డి సుబ్బారావు, సుదర్శి చంటి, మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, నక్కా బ్రహ్మేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు రాజేష్, బీజేపీ నాయకురాలు గీతాంజలి పాల్గొన్నారు.



సమావేశంలో మట్లాడుతున్న దామచర్ల సత్య

స్పందన బాగుంది...

కొండపి: ప్రజల్లో పార్టీ పట్ల స్పందన బాగుందని, నాయకులు అలసత్వం వీడి పనిచేయాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. ఆదివారం కొండపిలోని పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాయకులు ప్రజల్లోకి వెళ్లి పని చేయాలని, పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమందనాయుడు, పార్టీ నాయకులు బత్తుల నారాయణస్వామి, చాగంరెడ్డి నరసారెడ్డి, నన్నూరి సుబ్బరామయ్య పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొర్రపాటి వసంతరాయుడు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి నేతి రవికుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్ ఖాజాషా తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ముస్లింలు కలిసి తమకు ఆటోనగర్ ఏర్పాటు చేయాలని సత్యకు విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి రాగానే ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని సత్య హామీనిచ్చారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : ఏలూరి

చినగంజాం, మార్చి 31: రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ప్రగతిబాట పట్టించే సత్తా చంద్రబాబుకే ఉందని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కన్నారు. ఆదివారం పెదగంజాం పంచాయతీ పరిధిలోని ఆవులదొడి కొత్తగొల్లపాలెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు సారథ్యాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. శ్రీకాళహస్తి, ఎమ్మిగనూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనను తాను డ్రైవర్‌గా అభివర్ణించారని పేర్కొన్నారు. ప్రజలను రాతి యుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ తాను అని చెప్పారని, ప్రజల కోసం ఆయన తీసుకున్న బాధ్యత అన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని చెప్పారు. అన్ని రాష్ట్రాలు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయని, మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు ఉన్నారని చెప్పారు. ప్రజల బాధ్యత, యువత భవిష్యత్‌కు ఆయన హామీ ఇస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శరవేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబుదేనని చెప్పారు. పర్చూరు నియో జవర్గంలో అభివృద్ధి పునఃప్రారంభిస్తామన్నారు. అన్నివ ర్గాల ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఏలూరి పేర్కొ న్నారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో పేదలందరికి నివేశ స్థలాలు అందించి, నియోజకవర్గంలో 25వేల మందికి ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాజకీయాల కతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి పర్చూరును రోల్ మోడల్‌గా చేస్తామన్నారు. అన్నదాతల సంక్షేమానికి, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పిం చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొద వీరయ్య, వడ్లమూడి వెంకయ్య, నక్కల వీరరాఘవులు, మోటుమర్రి రామసుబ్బారావు, సందు శ్రీనివాసరావు, వడ్లమూడి సాంబశివరావు, కోమట్ల శ్రీనివాసరెడి, దండుప్రోలు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబునాయుడుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ఏలూరి

బాపట్లకు తరలిన శ్రేణులు

పర్చూరు: బాపట్లతో నిర్వహించిన ప్రజాగళం సభలో పాల్గొనేందుకు వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పసుపు కండువాతో స్వాగతం పలికి విధేయతను చాటుకున్నారు. కాగా అధినేత చంద్రబాబు నిర్వహిస్తున్న ప్రజాగళం సభకు పర్చూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఆపార్టీ శ్రేణులు బాపట్లకు తరలివెళ్లారు. మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాలు ఏర్పాటుచేసుకొని చంద్రబాబు సభకు వెళ్ళారు. కారంచేడు మండలంలోని కారంచేడు, స్వర్ణ, దగ్గుపాడు, తిమిడితపాడు, ఆదిపూడి, పోతినవారిపాలెం గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ప్రజాగళం సభకు వెళ్లారు.

కదిలిన మార్కాపురం

- యువత, మహిళలు అధిక సంఖ్యలో హాజరు
- తరలివచ్చిన సాధారణ ప్రజానీకం
- కందులకు మద్దతుగా కేరింతలు


ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబునాయుడు, పక్కన మాగుంట శ్రీనివాసులురెడ్డి, కందుల నారాయణరెడ్డి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో అనేక సందర్భాలలో మార్కాపురం వచ్చారు. అనేక సభల్లో పాల్గొని ప్రసంగించారు. అందులో ఎన్నికల ప్రచార సభలు కూడా ఉన్నాయి. కానీ ఆదివారం ఆయన పాల్గొన్న ప్రజాగళం సభకు ప్రజలు అధికసంఖ్యలో హాజరవడమేగాక ప్రసంగానికి అనుగుణంగా కేరింతలు కొట్టారు. మరో వైపు మహిళలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి అందునా కీలకమైన గ్రామాల నుంచి గతంలో ఎన్నడూ టీడీపీకి మద్దతివ్వని గ్రామాలు, ప్రాంతాల నుంచి కూడా ఆయావర్గాల ప్రజలు హాజరుకావడం చర్చనీ యాంశమైంది. ప్రజాగళం పేరుతో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పక్షాన చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విదితమే. అందులోభాగంగా జిల్లాకు తొలిసారిగా ఆదివారం మార్కాపురం వచ్చారు. ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఉన్న మార్కాపురంలో సభాకార్యక్రమం విజయ వంతా నికి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి చేదోడుగా నిలిచారు. సాయంత్రం మూడు గంటలకు రావాల్సిన చంద్రబాబు సభా వేదికకు 4.12 గంటలకు చేరారు. అప్పటికి కూడా ఎండ తీవ్రంగా ఉంది. అయి నా గడియారస్తంభం కూడలిలో నిర్వహించిన ప్రజాగళం సభకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

వైసీపీ పట్టున్న గ్రామాల నుంచి భారీగా వచ్చిన జనం

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సభకు ప్రజలు స్వచ్ఛందంగా ఎక్కువశాతం తరలి వచ్చినట్లు కనిపించింది. టీడీపీకి పెట్టనికోటగా ఉన్న మార్కాపురం పట్టణంతోపాటు ఇతర మండలాల్లో గతంలో వైసీపీకి పూర్తిపట్టున్న అనేక గ్రామాల నుంచి కూడా శ్రేణులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఇటీవల ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వైసీపీ నుంచి టీడీపీలోకి పలువురిని రాబట్టుకోవడం కూడా ఇందుకు కారణంగా భావిస్తు న్నారు. అంతకుమించి బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజలు, యువతీయువకు లు సభలో అధికంగా కనిపించారు. సభాప్రాంగణంలో ఉన్న ప్రజల్లోకెళ్లి చూస్తే ఈ విషయం ప్రస్ఫుటంగా కనిపించింది. సంపద సృష్టించ కుండా బటన్ నొక్కుడుతోనే పబ్బం గడుపుకోవా లని చూసిన జగన్ పరిపాలనా తీరుపై చంద్రబాబు తన ప్రసంగంలో విమర్శలు చేసినప్పుడు అరవై సంవత్సరాల వయసున్న వృద్ధురాలు అది నిజం.. నిజం.. అంటూ నినదించడం కనిపించింది. మరో ప్రాంతంలో ఒక కుటుంబ సభ్యులంతా పెద్దలు, పిల్లలతో సహా నిలబడి ఆయన ప్రసంగాన్ని ఆసక్తిగా వినడం కనిపించింది. వారంతా తాము పార్టీలకతీతం గా చంద్రబాబును చూడాలి, ఆయన మాటలు వినాలని తొలి సారిగా సభకు వచ్చినట్లు చెప్పారు.

కుటుంబ సమేతంగా వివిధ వర్గాల వారు హాజరు

నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని గిద్దలూరు పంపి అక్కడి ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం అభ్యర్థిగా వైసీపీ రంగంలోకి దింపింది. తదనుగుణంగా జరిగిన కొన్ని రాజకీయ పరిణామాల ప్రభావం కూడా జనసమీకరణలో కనిపించింది. టీడీపీకి పట్టుకొమ్మగా భావిస్తున్న మార్కాపురం మునిసిపాలిటీలోని దొడ్డ బజారు, తూర్పు వీధినుంచి కూడా ప్రజలు ఎక్కువ రావడం కనిపించింది. పూర్తిగా వైసీపీ ఆధిపత్యం ఉన్న ఆప్రాంతాల నుంచి వైసీపీ శ్రేణుల్లో కూడా మార్పురావడం వల్లే వారు రాగలిగారు. ఇంకా ముస్లిం మైనారిటీల హాజరు గణనీయంగా కనిపించింది. మరీ ముఖ్యంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్యవైశ్యుల్లోని టీడీపీ శ్రేణులంతా మారి పోయారని భావిస్తున్న నేపథ్యంలో ఆ సామాజిక వర్గానికి చెందిన పలు కుటుంబాల వారు కుటుంబ సమేతంగా వచ్చి సభలో పాల్గొనడం కనిపించింది. ఆ సందర్భంగా వారిని కదిలించగా రాష్ట్రంలో పరిస్థితులు, ప్రభుత్వాల పాలనా తీరుతెన్నులే తమకు ముఖ్య మంటూ వ్యాఖ్యానించారు. మార్కాపురం మండలంలో పెదనాగులవరం, మితనంపల్లి, దరిమడుగు, బోడ పాడు, రాయవరం తదితర ప్రాంతాల నుంచి ప్రజలు అధికంగా తరలివచ్చారు. తర్లుబాడు మండలంలో బోడపల్లి, కలుజువ్వలపాడు, చెరువు, చెన్నారెడ్డిపల్లి, కొనకనమిట్ల మండలంలో వాగుమడుగు, సిద్ధవరం, పెద్దారవీడు, పొదిలి మండలంలో పొదిలి నగర పంచాయతీ తలమల్ల, ఆముదాలపల్లి తదితర గ్రామాల నుంచి ప్రజలు అధికంగా తరలివచ్చినట్లు కనిపించింది. ప్రజలు రావడమే గాక చంద్రబాబు ప్రసంగానికి అనుగుణంగా కేరింతలు కొట్టారు. ఇక మార్కాపురం పట్టణంలో వ్యాపారవర్గ ప్రముఖులు, ఉద్యోగవర్గాల వారు సభాప్రాంగణానికి అల్లంత దూరం నుంచి చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకించడంతోపాటు సానుకూల స్పందన వ్యక్తం చేశారు. ఇలా ఏకోణంలో చూసినా గతంకన్నా చంద్రబాబునాయుడు పాల్గొన్న ప్రజాగళం సభకు అధికసంఖ్యలో ప్రజలు హాజరు కావటం పట్ల అటు కందుల నారాయణరెడ్డి ఇటు మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా పూర్తిస్థాయిలో సంతృప్తిని వ్యక్తం చేశారు.


చంద్రబాబును చూసి అభివాదం చేస్తున్న యువత, అభిమానులు

ఇవే చివరి ఎన్నికలు , ఆదరించండి : కందుల

'అన్నిరకాలుగా ఆలోచించి అనేక సర్వేలు చేసి ఇదే చివరి అవకాశం అంటూ చంద్రబాబునాయుడు గారు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం ఇచ్చారు. నేను నియోజకవర్గ ప్రజలను నమ్ముకుని కాలికి బలపం కట్టుకుని ఊర్లలో తిరుగుతూ నాకు చేతనైన సేవ చేశాను. ఇక ఇవే నాకు చివరి ఎన్నికలు. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి. ఒకవేళ మీరు గెలిపించుకపోతే ప్రజా జీవితంలో కనిపించవచ్చు' అని మార్కాపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి, మాజీఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి భావోద్వేగభరితమైన ప్రసంగం చేశారు. ఆదివారం సాయంత్రం గడియారస్తంభం కూడలిలో జరిగిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. తాను నియోజకవర్గ ప్రజలకోసం నిరంతరం పనిచేశాన న్నారు. ఆర్థిక వనరులు సహకరించినా సహకరించక పోయినా ప్రజలకు అండగా నిలబడి సేవ చేసినట్లు తెలిపారు. అనేక సందర్భాలలో పదవుల్లో లేకపోయినా ప్రభుత్వం సహకరించకపోయినా ప్రజాపోరాటాలు చేసి నట్లు గుర్తు చేశారు. ఇవన్నీ గమనించి అన్నీ ఆలోచించి తమ నాయకుడు చంద్రబాబునాయుడు ఈ పర్యాయం తనకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలు తనను గెలిపిస్తే వారి వెన్నంటే ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి, సిటింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు మాగుంట కుటుంబం చేసిన సేవలను గుర్తుచేశారు. చంద్రబాబు సారథ్యంలో కూటమి అభ్యర్థిగా తాను రంగంలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. తనను గెలిపించాలని కోరారు.

బాలాజీకి పూర్తి అండగా ఉంటాం

- చంద్రబాబు హామీ

తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు, జడ్పీ మాజీ చైర్మన్ నూకసాని బాలాజీకి పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని, భవిష్యత్తులో మంచి అవకాశం వచ్చినప్పుడు కల్పిస్తాని టీడీపీ అధిష్ఠానం హామీ ఇచ్చింది. ఆదివారం ఆపార్టీ అధినేత చంద్రబాబునాయుడు మార్కాపురం వచ్చిన సందర్భంలో టీడీపీ జిల్లా నాయకులు ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నాయకులందరి సూచన మేరకు ఎర్రగొండపాలెం టీడీపీ అభ్యర్థి ఎరిక్షన్‌బాబు హెలీపాడ్ వద్ద బస్సులో బాలాజీ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన బాబు నిన్ననే నేను ఆయనతో ఫోన్‌లో మాట్లాడాను. మరోసారి మాట్లాడతా నంటూ హామీ ఇచ్చారు. బాలాజీ భుజం తట్టి నేనున్నాను, మీపని మీరు చేయండని కూడా చెప్పారు.





చంద్రబాబు కాన్వాయికి అభివాదం చేస్తున్న కార్యకర్తలు, విజయకేతనం చూపుతున్న యువత, ఓ చిన్నారి, జయకేతనం చూపుతున్న మహిళలు

అరటితోట దగ్ధం

- రూ. 10 లక్షల ఆస్తినష్టం


కాలిపోయిన అరటితోట

గిద్దలూరు టౌన్, మార్చి 31 : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అరటితోట కాలిపోగా సుమా రు రూ.10లక్షల మేర నష్టం సంభవించింది. మండలంలోని దిగువమెట్ట తాండా పంచా యతీలోని పెద్దచెరువు గ్రామా నికి చెందిన బిలావత్ లక్ష్మీనాయక్ 5 ఎకరాలలో అరటిపంట సాగుచేశాడు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి గాలుల కారణంగా పంట మొత్తం అందులో వేసిన డ్రిప్ పైపులతో సహా కాలిపోగా 10లక్షల మేర ఆస్తినష్టం సంభవించిందని రైతు లక్ష్మీనాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఫైర్ ఇంజన్ వచ్చేలోపే పంటమొత్తం కాలిపోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమ తవ్వకాలపై చర్యలు


అక్రమ తవ్వకాలను పరిశీలిస్తున్న చైర్మన్

గిద్దలూరు టౌన్, మార్చి 31 : పట్టణంలోని నల్లబండ బజారు శివార్లలోని కొండపై జరిగిన అక్రమ తవ్వకాలను మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య పరిశీ లించారు. అక్రమార్కులు ఎక్సకవేటర్ సహాయంతో కొంత భాగాన్ని చదును చేసి ఉండడాన్ని గమనించారు. విచారణ చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని చైర్మన్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.

ప్రమాద బాధితునికి కందుల పరామర్శ


క్షతగాత్రుని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం రూరల్, మార్చి 31: పట్టణ పరిధిలోని జాతీయ రహదారి 565పై మార్కా పురం పట్టణానికి వచ్చే క్రమంలో బోడపాడు రోడ్డు జంక్షన్ వద్ద గుర్తుతెలియని కారు బైకును ఢీ కొట్టింది. దీంతో బైకుపై ఉన్న మోరబోయిన చిన్న రంగయ్య, మోరబోయిన పెద్దిరాజు అనే ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. కొనకలమిట్ల మండలం తువ్వపాడు గ్రామం నుంచి మార్కా పురం పట్టణంలో జరుగుతున్న ప్రజాగళం సభకు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరి గింది. స్థానిక జిల్లా వైద్యశాలలో చికిత్స పొందు తుండగా మాజీ ఎమ్మెల్యే, ఎన్డీఏ కూటమి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

త్రిపురాంతకం, మార్చి 31: ఈస్టర్ పండుగను క్రైస్తవులు మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా చర్చిలలో పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో సండే స్కూల్ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

గిద్దలూరు : ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చితోపాటు అన్ని ప్రధాన చర్చిలలో, అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని చర్చిలలో ఈస్టర్ సందర్భంగా ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్ పండుగ ప్రాముఖ్యత గురించి పాస్టర్లు వివరించారు. భక్తులు క్రైస్తవ భక్తి గీతాలు ఆలపించారు.

మార్కాపురం వన్‌టౌన్ : ఈస్టర్ పర్వదినాన్ని మార్కాపురం పట్టణంలోని అన్ని చర్చిలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏబీఎం కాంపౌండ్‌లోని తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో సంఘ కాపరి ఏసుదాసు ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్ చర్చ్, తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి, ఆర్‌సీఎం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, బైబిల్ పఠనాలు, స్తుతి కీర్తనలు ఆలపించారు.

'ప్రజాగళం'లో ఉరకలెత్తిన ఉత్సాహం

- మేము సైతం అంటూ హాజరైన చిన్నారులు, యువకులు
- యువత కేరింతలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మార్కాపురం రూరల్, మార్చి 31: పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన ప్రజాగళం సభలో యువకులు మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చూపారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తున్నంతసేపు యువకు లు ఈలలు, కేరింతలతో హోరెత్తించారు. యువ కులు మహిళలు ప్రజాగళం సభా ప్రాంగణం వద్ద తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల జెండాలు ఊపుతూ సభ జరుగుతున్నంత సేపు తన అభిమానాన్ని ఆనందోత్సవాలతో చూపించారు. మార్కాపురం జిల్లాగా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటిస్తామన్న చంద్రబాబు మాటతో సభా ప్రాంగణంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ చేతులు పైకెత్తి విజయకేతనం చూపిస్తూ బాబు ప్రసంగానికి అడుగడుగునా వారి స్పందనను ఆనందాన్ని వ్యక్తం చేశారు.



కేరింతలు కొడుతున్న యువత

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాగళం సభ సందర్భంగా నృత్య కళాకా రులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రజావ్యతిరేక విధానాలపై, రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై పాటల, నృత్య రూపంలో చేసిన కార్యక్రమాలను సభకు వచ్చిన ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

ప్రజాగళానికి తరలిన తమ్ముళ్లు

తర్లుపాడు : మార్కాపురంలో నిర్వహించే ప్రజాగళం యాత్రకు మండలం నుంచి భారీగా తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. దాదాపుగా 20 లారీలు, కార్లు, బైకులలో ఎక్కువ మంది తరలివెళ్లారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ ప్రజాగళం యాత్రకు తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షులు ఉడుము ల చిన్నపురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యదర్శి కంచెర్ల కాశయ్య, మాజీ ఎంపీటీసీ పుచ్చనూతల గోపినాథ్ చౌదరి ఆధ్వర్యంలో మార్కాపురానికి తరలివెళ్లారు.

పొదిలి : మార్కాపురంలో జరుగుతున్న చంద్రబాబునాయుడు తలపెట్టిన ప్రజాగళం సభకు పొదిలి నుండి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఎంపీటీసీ మాజీ సభ్యులు ఇమాంసా ఆధ్వర్యంలో మార్కాపురం బయలుదేరి వెళ్లారు.



పొదిలి, తర్లుపాడు నుంచి ప్రజాగళం సభకు తరలుతున్న కార్యకర్తలు

ప్రజల ప్రాణాలతో ఆర్టీసీ చెలగాటం..!

- అనారోగ్యంతో ఉన్న డ్రైవర్‌కు విధులు
- సెలవు ఇవ్వలేదంటున్న డ్రైవర్
- అనుమతి తీసుకోలేదన్న సీఐ

పొదిలి, మార్చి 31 : పొదిలి డిపో పరిధిలో అధికారులు, ఉద్యోగుల మధ్య సమన్వయం లోపించింది. అనారోగ్యంతో ఉన్న డ్రైవర్‌తో బస్సు నడిపించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లో కి వెళితే పొదిలి డిపోలో డ్రైవర్‌గా ఉన్న ఎండీఏ బాజీ అనారోగ్యంతో ఉన్నారు. ఆయన రెండు రోజులు సెలవు మంజూరు చేయాలని కోరాడు. అయితే ఆ సెలవు మంజూరు కాలేదు. సెలవుకు బాజీ అనుమతి తీసుకోలేదు. ఒక రోజు సెలవు కేటాయించి మరో రోజు బాజీకి విధులు కేటాయించారు. అయితే తాను అనారోగ్యంతో ఉ న్నాని సెలవు పెట్టానని బాజీ పేర్కొంటున్నాడు. ఆర్టీసీ సీఐ మాత్రం ఒక డ్యూటీకి వెళ్లివచ్చాడని రెండో డ్యూటీకి వెళ్లే క్రమంలో డ్రైవర్ హడావుడి చేశానడి ఆర్టీసీ సీఐ ధనమ్మ తెలిపారు.

చేతికి క్యానులాతో విధులా..!

డ్రైవర్ బాజీ చేతికి క్యానులాతో ఉదయం పొదిలి నుంచి ఒంగోలు వెళ్లి వచ్చాడు. ఆ తర్వాత నీరసంగా ఉందని బాగలేదని చెప్పాడు. అయిన ప్పటికీ, చేతికి క్యానుతాలతో డ్రైవర్ విధులు ఎందుకు కేటాయించారన్నది ప్రశ్నార్థకంగా ఉంది. డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి సక్రమంగా లేకపోయినా విధులు కేటాయించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడంతో సమా నం. ఒకవేళ డ్రైవర్ బాజీ నిజంగానే సెలవు తీసుకోకుండా విధులకు గైర్హాజరైతే శాఖపరమైన చర్యలు తీసుకోవచ్చు. క్యానులాతో విధులకు హాజరవుతాను అంటే అధికారులు అనుమ తించకూడదు. కాని డ్రైవర్ ఒక ట్రిప్ క్యానులాతో విధులు నిర్వహించగా, మరో ట్రిప్పును అధికారులు బలవంతంగా కేటాయించారు. మొత్తంగా అనారోగ్యంతో ఉన్న డ్రైవర్ విధులు నిర్వహించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడమే అవుతుంది..!


చేతికి క్యానులాతో స్టీరింగ్ పట్టిన బాజీ

కర్కశంగా వ్యవహరిస్తున్నారు

పొదిలి ఆర్టీసీ అధికారులు ఉద్యోగులు, కార్మికులతో కర్కశంగా వ్యవహిస్తున్నారు. 103 డిగ్రీల జ్వరం ఉందని చెప్పినప్పటికీ, డ్యూటీ చార్టులో డ్యూటీ వేశారు. మరో డ్రైవర్‌ను ప్రత్యామ్నాయంగా చూసినప్పటికీ, సూపరిం టెండెంట్ ధనమ్మ ఒప్పుకోలేదు. విధిలేని పరిస్థితుల్లో డ్యూటీకి వెళుతున్నాను. ప్రముఖ వైద్యశాలలో చికిత్సపొందుతున్న ప్రిస్క్రిప్షన్ చూపించినా డ్యూటీ చేయాల్సిందేనని హుకుం జారీచేసింది. దీంతో డ్యూటీకి వెళ్లాను. ప్రజల ప్రాణాలకు ధనమ్మదే బాధ్యత. -ఎండీఏ బాజీ

సెలవు మంజూరు చేయలేదు

డ్రైవర్‌బాజీ రెండు రోజుల సెలవు అడిగారు. అయితే ఆ సెలవును మంజూరు చేయించుకో లేదు. అయినప్పటికీ, ఒక రోజు సెలవు ఇచ్చాం. రెండో రోజు యథావిధిగా సిబ్బంది డ్యూటీ వేశారు. దీంతో ఆయన ఒక ట్రిప్ ఒంగోలు వెళ్లి వచ్చారు. మరో ట్రిప్ వెళ్లే క్రమంలో హడావుడి చేశాడు. అనారోగ్యం ఉంటే ఆయన నేరుగా 'సిక్ లీవ్ తీసుకోవచ్చు. ఒకవేళ మాకు తెలియజేసినా, నేరుగా ఆస్పత్రిలో చేర్పేవారం. **ధనమ్మ, ఆర్టీసీ సీఐ**

అవీ..ఇవీ..

నేడు శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ


పూజల్లో పాల్గొన్న మహిళలు

పెద్ద దోర్నాల, మార్చి 31: మండలంలోని అయినముక్కు ల గ్రామం కొండారెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన రామా లయంలో సోమవారం సీతారా ముల విగ్రహ ప్రతిష్ఠ మహో త్సవం నిర్వహించనున్నారు. శ్రీ సీతారాములు లక్ష్మణుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల య కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కాకర్ల ప్రసాద్ పర్యవేక్షణలో ప్రతిష్ఠాపకులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామశర్మ వేద పండితులు హోమార్చన, పారాయణం, శాంతిహోమం తదితర ప్రత్యేక క్రతువులు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యల్లో పాల్గొని కలశాలతో జలాభిషేకం చేశారు.

చిన్నారికి రక్తదానం

గిద్దలూరు, మార్చి 31 : గిద్దలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి అత్యవసర పరిస్థితి ఏర్పడడంతో రజినీకాంత్ అనే దాత ద్వారా రక్తదానం చేయించి ఆదుకున్నట్లు 'మేమున్నాము' సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారు, రక్తదాతలు 9959954610 సంప్రదించాలని కోరారు.

నవోదయకు విద్యార్థుల ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న లక్ష్మీదేవి

మార్కాపురం వన్ టౌన్, మార్చి 31: పట్ట ణంలోని సాయి నవోద య కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన తొమ్మిది మంది విద్యార్థులు నవో దయ పాఠశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకురాలు లక్ష్మీదేవి విద్యార్థులను అభినందించి మాట్లాడారు. రేవంత్‌కుమార్, యువ తేజ, భావేష్, జాయిర్ మెర్లిన్, నాగసాహిత్య, భరత్, సూర్యప్రకాశ్, సాత్విక్, లుహాన్ మయూర్‌లు ఎంపికయ్యారన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

మార్కాపురం వన్ టౌన్, మార్చి 31: మార్కాపురం శాఖ గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు ఉప యోగపడే పుస్తకా లను దాత కదం శ్రీనివాసరావు ఆది వారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు శివారెడ్డి మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు తయారయ్యే అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగకరమన్నారు.

3 నుంచి పింఛన్ల పంపిణీ

గిద్దలూరు, మార్చి 31 : గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధాప్య వితంతు, వికలాంగుల పింఛన్లను వార్డు వలంటీర్లతో కాకుండా వార్డు సచివాలయ కార్యదర్శులతో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పింఛన్‌దారులు ఈ మార్పును గమనించాలని పేర్కొన్నారు.

పోలేరమ్మకు ఆదివారం జాతర


విశేష అలంకరణలో పోలేరమ్మ

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 31: మార్కాపురం పట్టణ శివారులలో వెలసిన అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివా రం జాతర ఘనంగా నిర్వహించారు. ఉగాది పండు గ ముందుగా ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా ఈ జాతర జరిగింది. అర్చకులు పవన్ కుమార్‌శర్మ పంచామృత అభిషేక సహిత విశేష ద్రవ్యాలతో అభిషేకం చేసి అమ్మ వారిని నిమ్మకాయ దండలు, వివిధ పుష్ప మాలలతో అలంకరించారు. మహిళలు పొంగళ్లు వండి నైవేద్యం సమర్పించి నాగుల పుట్టలో పాలు పోశారు. ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వైసీపీ నుంచి టీడీపీలో భారీ చేరికలు

- గెలిపించండి అభివృద్ధిని చూపిస్తాం
- మాగుంట శ్రీనివాసులరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి


టీడీపీలో చేరిన కార్యకర్తలతో శ్రీనివాసులరెడ్డి, అశోక్‌రెడ్డిలు

బేస్తవారపేట, మార్చి 31: 'వైసీపీలో అందరం ఇబ్బందులు ఎదుర్కొన్నాం. అందుకే ప్రజలు టీడీపీ గెలుపు కోసం ఎదురు చూస్తున్నారు. టీడీపీ పార్టీని గెలి పించండి అభివృద్ధి చేసి చూపిస్తాం' అని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. బేస్తవారపేటలో ఆదివారం రాత్రి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ.. గిద్దలూరు నియోజకవర్గంలో ఒక ఎమ్మెల్యే తనపై ఎన్నో అసత్య ప్రచారాలు చేశారన్నారు. తొలి నుంచి మాగుంట కుటుంబం ప్రజలకు సేవచేయడం కోసమే పనిచేసిందన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరులో రౌడీరాజకీయాలు చెల్లవన్నారు. గిద్దలూరు ప్రజలు తెలివితేటలలో ముందు ఉన్నారని అన్నారు. 'నేను స్థానికుడిని మీ అందరి మధ్య నిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అన్నారు. కూటమి మద్దతుతో టీడీపీ నుంచి ఒంగోలు ఎంపీగా పోటీలో ఉంటున్న మాగుంట శ్రీనివాసులరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. రౌడి రాజకీయాలకు భయ పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి విషయంలో ధైర్యంగా పోరాడతామని అన్నారు. బేస్తవారపేటలో వైసీపీలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆర్యవైశ్యకుటుం బాలు, బీసీ కాలనీలో పద్మశాలి వర్గం నుండి వందల సంఖ్యలో కార్యకర్తలు టీడీపీలో చేరారు. టీడీపీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం సాగిస్తామని అన్నారు. బేస్తవారపేట సర్పంచ్ తండ్రి బుద్దుల ప్రేమానంద్, మండల మాజీ ఉపాధ్యక్షులు బల్లాని సుబ్బరత్నం, కంభం మాజీ వైస్ చైర్మన్ మట్టారమేష్,వా సవీ దేవాలయ ధర్మకర్త బొంత లక్ష్మణ్ స్వామి గుప్త, శివ,భవనాశి నాగలక్ష్మి, లక్ష్మి దేవి,సానుగంటి నరశింహ,అనుముల శ్రీనివాసులు, గోపిశెట్టి రమణ, అవ్వారి రమణ, దూదెకులనూర్ హుస్సేన్, అప్సర, శేగు గంగాధర్, గర్రె రంగయ్య, వాగి చెర్ల మారుతి, తదితరులు పార్టీలో చేరారు. బేస్తవారపేటలో జరిగిన కార్యక్రమంలో అర్ధవీడు మండలం లింగాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాడు. కంభం సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నర్రాల చెన్నారెడ్డి, శివరామిరెడ్డి, కేశవరెడ్డి, నన్నేబోయిన శ్రీనివాసులు, నర్రాల వెంకటేశ్వరరెడ్డి, నర్రాల రమణారెడ్డి, కంభాల పెద్దన్న, భీమిరెడ్డి, నారాయణరెడ్డి, పిక్కిలి నరసింహులు తదితరులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సభ్యులు జేవీ.నారాయణరావు, జనసేన ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మాగుంట రాఘవరెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కుప్పా రంగనాయకులు, సోరెడ్డి మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పూనూరు భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల విశ్వనాథం, చెట్టిచెర్ల మాజీ సర్పంచ్ తిగిరెడ్డి భూపాల్‌రెడ్డి, దూదెకుల ఆదాం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి


టీడీపీలో చేరిన అక్కలరెడ్డిపల్లె గ్రామస్థులు

ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, మార్చి 31 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కెఎస్‌పల్లి పంచాయతీ పరిధిలోని అక్కలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వార్డుసభ్యుడు చిలకల పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ ముత్తుముల అశోక్‌రెడ్డి కండువా కప్పి ఆపార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. అభివృద్ధి కేవలం టీడీపీహయాంలోనే జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ అందించింది కేవలం టీడీపీనేనన్నారు. కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, మండలపార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, టీడీపీ నాయకులు సీ.హెచ్.జయరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

స్వర్ణ కార్మిక కుటుంబాలు టీడీపీలో చేరిక

బేస్తవారపేట పట్టణానికి చెందిన 20 స్వర్ణకార్మిక కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరాయి. వీరికి ముత్తుముల అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో స్వర్ణకార్మికుల సంఘం అధ్యక్షులు బూదారి మల్లికార్జున్, దండె శేషు, టి.నాగేంద్ర, టి.శివప్రసాద్, మహానంది, పుల్లారావు, భాషా, సిద్ధయ్య, రాము, జనార్ధన్, అశోక్, రంగనాయకులు, మణికంఠ, బాలు, వెంకటేశ్వర్లు ఉన్నారు. వీరంతా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

గిద్దలూరు టౌన్ : మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా స్వావలంబన సాధించడానికి టీడీపీ తోడ్పడిందని గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి భార్య ముత్తుముల పుష్పలీల అన్నారు. ఆదివారం పట్టణంలోని రాచర్ల రోడ్డులోని 19, 20 వార్డుల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వేంకటేశ్వరకాలనీలో పుష్పలీల మాట్లాడుతూ.. టీడీపీ ప్రవేశపెట్టనున్న సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ హయాంలోనే మహిళలకు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చంద్రబాబు కృషి చేశారని గుర్తుచేశారు. ముత్తుముల అశోక్‌రెడ్డి శాసన సభ్యునిగా ఉన్న కాలంలో పట్టణానికి ఎక్కువ నిధులు తీసుకొచ్చి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశార న్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు పిడతల సరస్వతి, కౌన్సిలర్ పాలుగుళ్ల శ్రీదేవి, పట్టణ పార్టీ అధ్యక్షులు షాన్వావలి, టీడీపీ నాయకులు ఓబయ్య, గోపాల్‌రెడ్డి, రఫి తదితరులు ఉన్నారు.

బేస్తవారపేటలో వైసీపీకి భారీ షాక్

బేస్తవారపేట : పట్టణంలో టీడీపీ ఇన్‌చార్జీ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో ఆదివారం పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థాన ధర్మకర్త వైసీపీ నాయకులు బొంతల లక్ష్మణ్‌స్వామి గుప్త, గర్రె రంగయ్య, శేగు గంగాధర్, చాటకొండు సత్యనారాయణ,పంచాయతీ ఏడోవార్డు సభ్యుడు దూదెకుల శివతోపాటు వారి అనుచారులు ఆదివారం టీడీపీలో చేరారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం తమ వంతు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆర్యవైశ్య నాయకులు అన్నారు.

కంభం : జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని గెలిపించాలని జనసేన జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిద్దలూరు నియోజకవర్గంలో జనసేన అధ్యక్షులు బెల్లంకొండ సాయిబాబా, జిల్లా, మండల పార్టీల నాయకులు పవన్‌కళ్యాణ్ ఆదేశాలను పాటించాలన్నారు.


భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లు అందజేస్తున్న ముత్తుముల పుష్పలీల

బలిజ కులానికి చెందిన నాయకులు పొత్తు ధర్మాన్ని పాటిస్తూ టీడీపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికల తరువాత అందరూ కలిసి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు కాల్వ బాలరంగయ్య, గజ్జలకొండ నారాయణ, కంభం మండల అధ్యక్షులు తాడిశెట్టి ప్రసాద్, బేస్తవారపేట మండల అధ్యక్షులు గుంతల మధుసూదన్‌రెడ్డి, అర్ధవీడు మండల అధ్యక్షులు కలగొట్ల అల్లూరయ్య, రాచర్ల మండల అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు దమ్ము తిరుపాలు, తుమ్మళ్ళపల్లి లోకేష్, సంయుక్త కార్యదర్శులు వేము ప్రవీణ్, హజ్మతుల్లా, మీనిగ నాగేశ్వరరావు, అనీల్ కుమార్, గాజుల సురేష్, దండి శ్రీను, శ్రీపతి క్రిష్ణయ్య, గుర్రాల రామక్రిష్ణ, పార్శ బాలయ్య, కోళ్ళ రమణ తదితరులు పాల్గొన్నారు.


ఉగ్రను గెలిపిస్తామంటూ ప్రతిజ్ఞ చేస్తున్న బీసీ సంఘ నాయకులు

బీసీలంతా ఉగ్ర వెంటే

» టీడీపీ గెలుపే లక్ష్యం

» ముక్తకంఠంతో నినదించిన సంఘ నేతలు

కనిగిరి, మార్చి 31: కనిగిరి ప్రాంత అభివృద్ధి కోసం తపించే టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వెంటే నడుస్తామని బీసీ సంఘ నేతలు ముక్తకంఠంతో నినదించారు. పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వివిధ బీసీ సంఘాల ముఖ్యనేతలు పాల్గొని ఉగ్ర గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో పనిచేసేందుకు సిద్ధంగా ఉంటామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా బీసీ సం ఘాల తొగట క్షత్రియ సంఘ నాయకులు ప ల్లా మాలకొండరావు, యాదవ సంఘం నాయకులు చావలి చినవెంకటేశ్వర్లు యాదవ్ మా ట్లాడుతూ ఉగ్ర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కనిగిరి ప్రాంతంలో జరిగిన అభివృద్ధికి సాక్షాలున్నాయన్నారు. పదవులపై కాంక్షతో పదేళ్లు పాలించిన పారిశ్రామిక వేత్తలు పదవుల్లో లేకపోయేసరికి కనిగిరి ప్రాంతం నుంచి పత్తా లే కుండా పోయారన్నారు. ఇక్కడి ప్రజలపై మక్కువతో దశాబ్దం పాటు ఏ పదవీ లేకపోయినా ఉగ్ర అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారన్నారు. అనేక కుటుంబాలకు వైద్యసేవలు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కులాలు, మతాలకు అతీతంగా డాక్టర్ ఉగ్రను గెలిపించుకు తీరాలన్నారు. ప్రజల కోసం సేవచేసే వారు, సమర్థుడైన ఉగ్రను ఎన్నుకోవాలన్నారు. ఉగ్ర 5ప్రణాళికలతో ప్రజల్లోకి వస్తున్నారన్నారు. వాటి సాధనకు ఇప్పటికే అధినేత చంద్ర బాబుతో హామీని కూడా తీసుకున్నారన్నారు. టీడీపీతోనే బీసీలకు అండ అని, అందుకే ప్రతి బీసీ ఉగ్రకు అండగా నిలబడాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం నాయకులు సిద్ధాంతి బారాయిమాం, బాలమదార్, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు చింతలపూడి తిరుపాలు, చిలకపాటి లక్ష్మయ్య మనోహర్, వాల్మీకి, సంఘం నాయకులు చొప్పరపు తిరుపతయ్య, గడ్డి నరసింహులు, కొబ్బరిబొండాల సుబ్బారావు, రామారావు, ముతరాజ్ సంఘం నాయకులు ఇండ్లా కోటేశ్వరరావు, యాదవ సంఘం నాయకులు చింతం శ్రీనివాసులు యాదవ్, చీర్లనాగ, సూర్యబలిజసంఘం నాయకులు చెరుకూరి నరసింహారావు, సీదావిశ్వేశ్వరరావు, మద్దెల ఆంజనేయులు, మేదర సంఘం నాయకులు వీర నరసింహు లు, గౌడ సంఘం నాయకులు బ్రహ్మంగౌడ్, కేవీఎస్‌గౌడ్, శాలివాహన సంఘం నాయకులు అంజనేయులు, వడ్డెర సంఘం నాయకులు రత్తయ్య, మైనార్టీనాయకులు ఎస్‌కేజానీ, షేక్ నజీముద్దీన్, జంగందేవర సంఘం నాయకులు బాలయ్య, దొమ్మిరసంఘం నాయకులు అన్నపరెడ్డి కొండయ్య ప్రసాద్‌లతో పాటు వివిధ సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

నారాయణస్వామికి పూజలు

పామూరు (సీఎస్‌పురం), మార్చి 31 : మండలంలోని మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయంలోని స్వామి వార్లకు మహా నైవేద్యం సమర్పించి గోపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ ఈవో గిరిబాబు నరసింహబాబు పాల్గొన్నారు.

నేడు ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల

దర్శి మార్చి 31 : శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల సోమవారం పట్టణంలో వైభవంగా జరగనుంది. ప్రతి ఏడాది పాల్గుణ బహుళ సప్తమి రోజున తిరునాళ్ల గత 54 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. తిరునాళ్ల సందర్భంగా స్వామి వారికి ఉదయం అభిషేకం, లక్ష తమలపాకుల అర్చన తదితర పూజలు నిర్వహిస్తారు. మహిళలు ఆలయం వద్ద పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. రాత్రివేళ భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

బైకు దొంగలపై కేసు

పీసీపల్లి, మార్చి 31 : వ్యసనాలకు అలవాటు పడి బైకును దొంగలించిన ఇద్దరు యువకులపై పీసీపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ టీ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు రెండురోజుల కిందట ఇద్దరు యువకులు పెదఅలవలపాడు వద్ద ద్విచక్రవాహనంతో ఉండగా అదుపులోకి తీసుకున్నారు.


పథకాలపై ప్రచారం చేస్తున్న కూటమి సభ్యులు

ఇంటింటికీ చంద్రబాబు గ్యారెంటీ

పామూరు, మార్చి 31 : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రకటించిన బాబు గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలతో పేద మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని టీడీపీ మండలాధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర ఆదేశాలమేరకు పామూరు పట్టణంలోని మూత్ నెంబర్ 275 లోగల తూర్పువీధి, సీతారామునితోటలో సూపర్‌సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వచ్చిన వైసీపీ పాలకులు రాష్ట్ర అభివృద్ధిని 20 ఏళ్లు వెనక్కి పంపారని ధ్వజమెత్తారు. అన్నింటిపైనా ధరలు, చార్జీలు మోపి పేదలపై పెనుభారాలు మోపారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వైసీపీని చిత్తుగా ఓడించాలన్నారు. ఎమ్మెల్యేగా డాక్టర్ ఉగ్రను, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, టీడీపీ పట్టణ గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాజారహంతుల్లా, ఇర్రి కోటిరెడ్డి, ఎన్.సాంబయ్య, ఎం.రమణయ్య, పువ్వాడి వెంకట్‌చౌదరి, దేవరపు మాల్యాద్రి, ముబినా మౌలాలి, చినహజరత్, షత్తు మస్తాన్, గుత్తి మహేష్ సయ్యద్ ఖాదర్‌బాష, నాగిరసూల్, తెలుగు మహిళలు ఎం రమాదేవి, షేక్ నూర్‌బీ, జనసేన నాయకలు దరిశి ఏడుకొండలు, షేక్ సందానిబాషా, గుత్తి మహి పాల్గొన్నారు. కాగా మండలంలోని తూర్పుకట్టకిందపల్లి, కంభాలదిన్నె గ్రామాల్లో టీడీపీ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించి సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాలపర్తి వెంకటేశ్వర్లు, మన్నం రమణయ్య, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థులకు శుభాకాంక్షలు


లక్ష్మి, ఎంపీ మాగుంటతో వేణుబాబు

తాళ్లూరు, మార్చి 31: ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, తనయుడు మాగుంట రాఘవరెడ్డి, దర్శి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, భర్త కడియాల లలితసాగర్‌ను రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు ప్రజాగళం సభ సందర్భంగా మార్కాపురంలోని మాగుంట కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు


ఏబీఎం చర్చిలో సందేశమిస్తున్న పాస్టర్

దొనకొండ, మార్చి 31 : మండలంలోని అన్ని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఆదివారం క్రైస్తవులు భక్తిశ్రద్ధల తో ఘనంగా నిర్వహించారు. దొనకొండలోని ఆర్సీఎం, ఏబీఎం, లూథరన్, సీఎస్ఐ, క్రీస్తు సం ఘం, మరికొన్ని చర్చిలకు క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక ప్రార్థనలు చేశారు. క్రీస్తు సమాధిలోంచి లేచి వచ్చిన శుభవేళనే ఈస్టర్ పండుగగా జరుపుకుంటామని, క్రీస్తు ప్రభువు మానవాళి కోసం మరణించి తిరిగి లేచారని, ఆయన శాంతి, ప్రేమ, క్షమాపణ, కరుణ గుణాలను అనుసరిస్తూ సమాజంలో నడుచుకోవాలని చర్చిల్లో సంఘ కాపరులు ప్రజలకు వివరించారు. అనంతరం ఒకరినొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుకొని చర్చిల వద్దకు వచ్చిన పేదలకు దాన ధర్మాలు చేశారు.

పామూరు : పవిత్ర పర్వదినం ఈస్టర్‌ను ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్ జోసెఫ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బంకాయోబు, కోశాధికారి తాళ్లూరి బాబు, కమిటీ చైర్మన్ గోవిందరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటర్లను బెదిరిస్తే చర్యలు : సీఐ

తాళ్లూరు మార్చి 31 : ఎన్నికల్లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తే చర్యలు తప్పవని దర్శి సీఐ ఎస్కే షమీఉల్లా హెచ్చరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం గ్రామస్థులతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అధికారయంత్రాంగం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో వివాదాలు, గొడవలు సృష్టించేందుకు యత్నిస్తే ఉక్కుపాదంతో అణచి వేస్తామన్నారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటును వేయాలన్నారు. ఈ క్రమంలో ఎవరైనా అడ్డుపడినా, ఒత్తిడి చేసినా చర్యలు తప్పవన్నారు. డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఇనుమడింప చేసేలా వ్యవహరించాలన్నారు. ఎక్కడైనా ఓటర్లను ప్రలోభ పెట్టే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లయితే సంబంధిత సమాచారాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఓటరు తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసుకోవచ్చని, అంతే కాని తాము చెప్పిన వారికే ఓటు వేయాలని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని సూచించారు. గొడవల్లో తలదూర్చేవారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. గొడవలకు పాల్పడిన వారిపై రౌడీషీటర్ కేసులు నమోదు చేస్తామని, దీని వల్ల వారి కుటుంబాలుఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అనుమానితులు సంచరిసుంటే తమకు తెలియపరచాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై వైవీ రమణయ్య, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పీసీపల్లి, మార్చి 31 : మద్యం బాటిళ్లను అక్రమంగా కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. ఎస్ఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు మండలంలోని గుంటుపల్లిలో ఓ వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు ఆ గ్రామానికి వెళ్లగా అక్కడ టి.రమేష్‌బాబు అనే వ్యక్తి మద్యం బాటిళ్లతో వెళ్తున్నారు. అతన్ని విచారించగా అతనివద్ద 13 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. అతనిపై కేసు నమోదుచేసి అరెస్టు చేశారు.

ఇటు ఉగ్రనరసింహుడు.. అటు జయసింహుడు

ప్రచారంలో నిమగ్నమైన తండ్రీ కొడుకులు


ఇంటింటి ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మార్చి 30 : కనిగిరి ప్రాంతంలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని చిన్న కుర్రాడు తిరుగుతున్నాడయ్యా.. ఈ సారి ఉగ్రనరసింహారెడ్డి కొడుకే నాన్నను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సారి మేమంతా డాక్టర్ ఉగ్రను గెలిపిస్తామన్న చర్చ ప్రధానంగా సాగుతోంది. ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అభ్యర్థి మానాన్న (డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి)ని గెలిపించాలని కనిగిరి ప్రాంతంలో పథకాలను ప్రజలకు వివరిస్తూ డాక్టర్ ఉగ్ర తనయుడు జయసింహారెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తుండడం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

కనిగిరి పట్టణంలోని బీసీ కాలనీలో ఆదివారం రాత్రి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ అధికారంలోకి రావడం ఎంత ముఖ్యమో తెలిపారు. ప్రతి మహిళ మనోధైర్యంతో కుటుంబాన్ని నడుపుకోవాలంటే తెలుగుదేశం చంద్రబాబు వస్తేనే సాధ్యమన్నారు. బాబు గ్యారెంటీ పథకాల్లో మహిళలకే అగ్రభాగం కేటాయించారన్నారు. జగన్‌రెడ్డి విముక్త పాలన దగ్గర పడిందని, ప్రజల్ని పట్టి పీడించిన వైసీపీ కాలగర్భంలో కలవనుందన్నారు. దుర్మార్గుల పాలన ఎంతో కాలం నడవది, రాజశేఖర రెడ్డి పేరు చెప్పుకుని, ప్రజల్ని నమ్మించి ఒంచించిన జగన్ ఓడించేందుకు ప్రజలంతా సిద్ధంకావాలని ఉగ్ర పిలుపునిచ్చారు. ఉగ్ర ప్రచార సమయంలో నీటి సమస్యపై ఇబ్బందులు పడుతున్నామని మహిళలు వాపోయారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయిలను వేయించి ఇబ్బందులు తొలగిస్తామని ఉగ్ర హామీ ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, ఫిరోజ్, గండికోట రమేష్, అహ్మద్, నారాయణ, టీడీపి నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

నాన్నను గెలిపించండి

తనయుడు జయసింహారెడ్డి

డాక్టర్ ఉగ్ర తనయుడు జయసింహారెడ్డి కనిగిరిలో, పామూరు మండలాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ ప్రతి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. నాన్నను గెలిపించండి.. అన్ని సమస్యలూ పరిష్కరిస్తారు.. మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని తనయుడు జయసింహారెడ్డి మాట్లాడుతుండడం అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. అదే సమయంలో కనిగిరి ప్రాంతంలో ఏం అభివృద్ధి చేస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందో ఒక్కక్కటిగా వివరిస్తుండడాన్ని అందరూ ఆసక్తిగా విన్నారు. నాన్నకు మా ఆలనా పాలన కంటే కనిగిరి ప్రాంత అభివృద్ధి, ప్రజల కష్టాలపైనే ఆలోచన ఎక్కువన్నారు. సేవ కోసం పరితపించే నాయకుడిని, అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడిని ఎన్నుకుంటేనే అందరికీ బాగుంటుందని జయసింహుడు అన్నారు. రాష్ట్ర భవిష్యత్, కనిగిరిలో వలసల నివారణకు ఉగ్రను గెలిపించాలని కోరారు. తండ్రికి తగ్గ తనయుడు జయసింహుడని పలువురు అంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


అవ్వతో మాట్లాడుతున్న జయసింహారెడ్డి

గెలవగానే వలసల నివారణ

టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర హామీ


డాక్టర్ ఉగ్ర సమక్షంలో పార్టీలో చేరిన బీసీ కాలనీవాసులు

వెలిగండ్ల, మార్చి 31 : టీడీపీ అధికారంలోకి రాగానే కనిగిరి ప్రాంతంలో వలసలను నివారిస్తానని టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం కనిగిరి టీడీపీ కార్యాలయంలో వెలిగండ్ల మండలం బీసీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఉగ్ర ఆహ్వానించారు. నియోజకవర్గంలో ప్రతి చోటకూ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని తాను ఎమ్మెల్యేగా గెలిచాక సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యుడు చిలకల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మౌలాలీ, సుబ్బారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి సలోమన్ రాజు, తెలుగుయువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, అక్కి శ్రీను, కారంపూడి కృష్ణారావు, తిరపతిరెడ్డి, రైతు అధ్యక్షుడు మీనిగ కాశయ్య, నారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టుకు రాజీనామా టీడీపీలో చేరిక

పామూరు, మార్చి 31 : పట్టణంలోని 3వ సచివాలయం పరిధికి చెందిన వలంటీర్ సుభాని తన పోస్టుకు రాజీనామ చేసి ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. వలంటీర్ సుభానితో పాటు సతీమణి పామూరు పంచాయతీ 13 వార్డు మెంబర్ షేక్ సబీనా కూడా టీడీపీలో చేరారు. వలంటీర్ పోస్టుకు సుభాని శనివారమే రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో పుట్టారెడ్డికి సమర్పించారు. తన రాజీనామపత్రాన్ని అధికారులు ఆమోదించినట్లు సుభానీ తెలిపారు. పామూరు 5వ ఎంపీటీసీ సభ్యులు షేక్ నాసరబీ, ఆమె భర్త పంచాయతీ 16వ వార్డు సభ్యుడు షేక్ నాయబ్‌రసూల్ వైసీపీకి గుడ్‌బై చెప్పి ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. 17వ వార్డుకు చెందిన పటాన్‌రఫి వైసీపీని వీడారు. గతంలో వైసీపీనివీడి టీడీపీలో చేరిన వారిలో పామూరు పట్టణ 2, ప్రాదేశిక సభ్యులు ఆకుపాటి వెంకటేష్ ఇదివరకే వైసీపీని వీడి టీడీపీలో చేరగా, తాజాగా 5, ఎంపీటీసీ సభ్యులు, 13, 16, 17 పంచాయతీ వార్డు సభ్యులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఇంకా మరి కొంత మంది వార్డు మెంబర్లు వైసీపీని వీడే అవకాశాలు ఉన్నాయి.

వైసీపీని వీడిన చింతలపాలెం వాసులు

పామూరు : తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర అన్నారు. మండలంలోని చింతలపాలెం గ్రామంలో అంకేపల్లి గోపిరెడ్డి ఆధ్వర్యంలో 10 కుటుంబాలు వైసీపీ వీడి ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండల, గ్రామ పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కేతు విజయభాస్కరరెడ్డి మాజీ సర్పంచ్‌లు ఇల్లూరి రామిరెడ్డి, పోతురాజు వెంకటరత్నం, నరసింహారావు, ప్రసాద్ రెడ్డి, డిమాల్యాద్రి, స త్యం బీ మార్కు, నాయకులు పాల్గొన్నారు. కంభాలదిన్నెలో నిర్వహించిన ప్రచారంలో ఉగ్ర తనయుడు జయసింహారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రమణయ్య, నరసింహారావు, మహిళలు పాల్గొన్నారు.

మత సామరస్యానికి చిహ్నం ఇఫ్తార్


ఇఫ్తార్‌ను ఇస్తున్న గద్దె కుటుంబీకులు

పామూరు, మార్చి 31 : ఇఫ్తార్ మత సామరస్యానికి చిహ్నం లాంటిదని పామూరు బులియన్ మార్చంట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పోతురాజు వెంకటరత్నం పేర్కొన్నారు. ఆకులవీధిలోని దర్వాజా గల్లీలో రంజాన్ ఉపవాసాలు ఆచరిస్తున్న ముస్లింలకు గద్దె శేషు, కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారంతో ఆదివారం ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చే శారు. ముందుగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాకొల్లు వెంకటరత్నం, సుంకే మోహన్, ఆవుల అంజి కటికం మోహన్‌రావు, సుంకే వెంకటరత్నం, గద్దె సుబ్బయ్య, గోపి, ప్రసాద్ షేక్ షాహుల్, సత్తార్, ఖాజా మోహిద్దీన్, రఫి, సంధాని, రహిమాన్ షరీఫ్, మహిళలు పాల్గొన్నారు.


సీహెచ్‌సీకి బీరువాల బహూకరణ

పామూరు, మార్చి 31 : పట్టణానికి చెందిన వ్యాపారి పాబోలు శివ ఆర్థిక సాయంతో సమకూర్చిన రెండు బీరువాలను మానవతా సంస్థ ఆధ్వర్యంలో సీహెచ్‌సీ వైద్యశాలకు డాక్టర్ గద్దె హేమసుధ సమక్షంలో ఆదివారం బహూకరించారు. వైద్యశాల అవసరాలకు ఉపయోగకరంగా బీరువాలను దాత దాత శివ సంస్థ సభ్యులను గద్దె అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మస్తాన్‌రావు, డైరెక్టర్ మాల్యాద్రి, ప్రభాకర్‌రావు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పీసీపల్లి, మార్చి 31 : పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఎస్ఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు చినవరిమడుగు గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్లగా జూదమాడుతున్న ముగ్గురు వ్యక్తులు కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని రూ.3,290 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ ముగ్గురిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



బాపట్ల జిల్లా వార్తలు

సోమవారం 1 ఏప్రిల్ 2024

బాపట్ల బ్రహ్మరథం పట్టింది.. సముద్ర తీరం జనసందోహంతో పోటెత్తింది.. ప్రజాగళం విజయవంతం అయింది. ప్రచారంలో భాగంగా, ప్రజాగళం సభలో పాల్గొనేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బాపట్లకు విచ్చేశారు. ఆయనకు అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. అశేష జనసందోహాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించి వారిలో చైతన్యాన్ని నింపారు. బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దోపిడీ దారుడని, కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సేవాభావం కలవాడని ఎవరికి పట్టం కట్టాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ఆయన ప్రసంగానికి విశేష స్పందన లభించింది. టీడీపీ, జనసేన, బీజేపీ జెండాల రెపరెపలతో బాపట్ల కొత్త శోభను సంతరించుకుంది.





బాపట్లలో జరిగిన ప్రజాగళం సభకు హాజరైన జనసందోహం

బాపట్ల.. బ్రహ్మరథం

- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాగళం సభకు విశేష స్పందన
- ఎమ్మెల్యే కోన రఘుపతి దోపిడీ దారుడు
- టీడీపీ అభ్యర్థి నరేంద్రవర్మ సేవా దృక్పథం కలిగిన వారు
- ఎవరికి పట్టం కట్టాలో ప్రజలే తేల్చుకోండి
- బాపట్లకు వరాల జల్లు
- ఇంజనీరింగ్ కళాశాల వద్ద నుంచి అంబేద్కర్ కూడలి వరకు రోడ్‌షో



బాపట్ల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బాపట్ల ప్రజానీకం అడుగడుగునా బ్రహ్మరథం పట్టింది. ప్రజాగళం సభలో పాల్గొనడానికి ఆదివారం బాపట్లకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు సాయంత్రం 6:20 గంటల సమయంలో ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ లో దిగారు. అక్కడ నుంచి అంబేద్కర్ కూడలికి బయల్దేరిన చంద్రబాబుకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 216 జాతీయ రహదారిలోని కుక్కలవారిపాలెం, దరివాదకొత్తపాలెం మీదుగా చంద్రబాబు పట్టణంలోని అంబేద్కర్ కూడలికి చేరుకున్నారు. అక్కడ హాజరైన అశేష జనసందోహం అధినేతకు ఘన స్వాగతం పలికింది. సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది. టీడీపీ, జనసేన, బీజేపీ జెండాల రెపరెపలతో అంబేద్కర్ కూడలి కొత్త శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన, ఎమ్మెల్యేలు ఏలూరి, గొట్టిపాటి, అనగాని మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబుతో పాటు సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎన్ విజయకుమార్, చీరాల అసెంబ్లీ అభ్యర్థి కొండయ్య యాదవ్, జనసేన బాపట్ల ఇన్‌చార్జి నామన శివన్నారాయణతో పాటు టీడీపీ తెలుగు మహిళ కార్యదర్శి మానం విజేత, తాతా జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చంద్రబాబు ప్రసంగం..

చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ బాపట్ల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దోపిడీ దారుడని, కూటమి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ సేవాభావం కలవాడని ఎవరికి పట్టం కట్టాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. వైసీపీ ఎంపీ అభ్యర్థి ఒక రౌడీ అని, కూటమి అభ్యర్థి కృష్ణప్రసాద్ నిజాయితీగల ఐపీఎస్ అధికారిగా సేవలందించాడని గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే అభివృద్ధి దిశగా బాపట్లను నడిపిస్తాడన్నారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో ప్రాజెక్టుల్లో తనతో కలిసి పనిచేసిన అనుభవం కూడా ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ సొంతం అన్నారు. ఆక్వా రంగం కుదేలైందని రూ.1.50కే కరెంట్ ఇచ్చే బాధ్యత తీసుకుంటామని అన్నారు. మత్స్యకారులను దెబ్బతీసే విధంగా తీసుకొచ్చిన జీవో నెం.217ను రద్దు చేసి స్వేచ్ఛని కల్పిస్తానన్నారు. బాపట్లను టూరిజం హబ్ గా మార్చడంతో పాటు ఆక్వా, అగ్రికల్చర్‌ను అభివృద్ధి చేస్తానని చంద్రబాబు అన్నారు.

తేడా చూడాలి...

బాపట్ల టీడీపీ అభ్యర్థి నరేంద్రవర్మ ఎలాంటివాడో, ఇక్కడున్న వైసీపీ అభ్యర్థి ఎలాంటి వాడో తేడా ప్రజలు గమనించాలని చంద్రబాబు కోరారు. బాపట్లకు టిడ్కో ఇళ్లను రానివ్వకుండా చేశాడన్నారు. ఇక్కడున్న ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ గతంలో ఐపీఎస్ అధికారిగా ఇన్‌ఫ్రాస్టక్చర్‌లో భాగస్వామి అయ్యారు. ఆయనను గెలిపిస్తే బాపట్ల అభివృద్ధి చెందు తుంది. ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ పనితీరును వ్యక్తిగతంగా నేను చూశానన్నారు. మంచి వ్యక్తని, నీతి, నిజాయితీలతో బతికి పదిమందికి ఉపయోగపడ్డాడని కితాబిచ్చారు. అందుకే వెతికి వెతికి ఓ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కృష్ణప్రసాద్‌కు అవకాశం ఇచ్చామన్నారు. ఎంపీ,ఎమ్మెల్యేలిద్దరిని గెలిపించాల్సిన బాధ్యతప్రజలపై ఉందన్నారు.

అన్ని స్థానాలు గెలవాలి

బహిరంగ సభ అనంతరం ఇంజ నీరింగ్ కళాశాలకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బాపట్ల పార్ల మెంట్ పరిధిలోని నాయకులందరితో బస్సులో సమావేశమయినట్లు సమాచారం. 7 అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంట్ స్థానంలో కూడా కచ్చితంగా విజయం సాధించాల్సిందేనని చెప్పినట్లు సమాచారం. ఇందుకోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.జనసేన, బీజేపీ నేతలతో సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు తెలుస్తోంది. మళ్లీ త్వరలోనే జిల్లా పరిధిలో పర్యటనకు వస్తానని ఆలోగా ఎక్కడైనా ఇబ్బందులుంటే పరిష్కరించుకోవాలని నేతలకు సూచించినట్లు తెలుస్తోంది.

గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌తో అరగంట పాటు ప్రత్యేకంగా చంద్రబాబు సమావేశమయ్యారు. కర్లపాలెం వైసీపీ నేతలు, అప్పికట్ల వైసీపీ సర్పంచ్ గుత్తికొండ రజనీ, అల్లం గోపి తదితర నాయకులు టీడీపీలో చేరారు.

గెలుపుపై అనుమానం లేదు..

బాపట్ల ప్రజలు పలికిన అపూర్వ స్వాగతం చూస్తుంటే తనకు గెలుపుపై ఎలాంటి అనుమానం లేదని చంద్రబాబు అన్నారు. ఈస్టర్ రోజు బాపట్లలో ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రాసి మనకు ఇచ్చిన అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాంలు ఏప్రిల్ నెలలోనే పుట్టారన్నారు. గడచిన ఏడాది డిసెంబరులో తాను మిచౌంగ్ తుఫాన్ బాధితులను పరామర్శించడానికి బాపట్లకు వచ్చి వారికి ధైర్యం చెప్పానని గుర్తు చేశారు.



ప్రసంగిస్తున్న చంద్రబాబు, పక్కన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తేనేటి కృష్ణప్రసాద్, వేగేశన నరేంద్రవర్మ

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.26(సోమవారం)

సహారీ (ఉదయం) 4.46 (మంగళవారం)

పింఛన్.. జాప్యం!

- మూడో తేదీ తరువాతే...
- నిధులు లేక వాయిదా వేసిన ప్రభుత్వం
- ఎన్నికల కమిషన్‌పై నెపం మోపి కొత్త నాటకం
- సచివాలయాల వద్ద పంపిణీకి ఏర్పాట్లు
- ప్రతిపక్షాల మీద విషం చిమ్మడమే లక్ష్యంగా ప్రచారం

గుంటూరు, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందజేస్తాం అని చెబుతూ వస్తున్న ప్రభుత్వం గత కొంత కాలంగా పింఛన్ల పంపిణీలో పిల్లిమొగ్గలు వేస్తోం ది. ఖజానా మొత్తాన్ని ఖాళీ చేసిన ప్రభుత్వం పింఛను పంపిణీకి నిధులు దొరక్క రకరకాల కారణాలు చెబుతూ ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేయకుండా తప్పుకుంటూ వస్తోంది. కొత్త ఏడాది తొలిరోజైన జనవరి ఒకటో తేదీన కూడా పింఛనుదారులకు ఇదే అను భవం ఎదురైంది. ఫిబ్రవరి నెలలోనూ అదే పరి స్థితి. కాగా ఈనెల కూడా పింఛను పంపిణీ వాయిదా పడింది. నిధులు లేవన్న వాస్తవాన్ని మరుగుపరిచి ఎన్నికల కమిషన్‌పై నెపం మోపేందుకు ప్రయత్నిస్తోంది.



ప్రతిపక్షాల మీదకు నెపం

నిధులు లేక ఆగిపోయిన పింఛను పంపిణీకి కారణం ప్రతిపక్షాలే అని ఎదురుదాడి చేసేందుకు ప్రభుత్వం పూనుకుంటోంది. ప్రతిపక్షాలు వలం టీర్లపై ఫిర్యాదులు చేసి, వారిని పింఛను పంపిణీకి రాకుండా అడ్డుకున్న కారణంగా పింఛన్ల పంపిణీ ఆగిపోయిందనే విధంగా ప్రచారం సాగిస్తున్నారు. వారి వల్లే పింఛన్ల పంపిణీ పూర్తిగా ఆగిపోయి, నగదు అందకుండా పోతోందని కొన్ని చోట్ల ప్రతిపక్షాలపై విషం చిమ్మే పనులు చేస్తు న్నారు. ఎన్నికల కమిషన్ ప్రభుత్వోద్యోగులతో పంపిణీ చేయించాలని చెప్పిన విషయాన్ని మరుగుపెట్టి లబ్ధిదారులను వంచించేందుకు ప్రయత్నిస్తున్నారు. లబ్ధిదారులను ఆందోళనకు గురి చేయడం ద్వారా ప్రతిపక్షాల పట్ల వారిలో వ్యతిరేకత తీసు కురావచ్చని అధికార పక్ష నేతలు భావిస్తున్నారు. అందుకోసం పింఛన్ల పంపిణీని సచివాలయాలకు పరిమితం చేశారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా డోర్ డెలివరీ చేయకుండా పింఛనుదారులనే సచివాలయాలకు రప్పించి అక్కడే ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తద్వారా అక్కడ పడిగాపులు పడే లబ్ధిదారుల్లో ప్రతిపక్షాల పట్ల వ్యతిరేక భావం కలిగేలా చేయాలని చూస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. అయితే నిధులు లేక పంపిణీ ఆగిందన్న విషయం గ్రహించిన లబ్ధిదారులు ప్రభు త్వం, వలంటీర్లతో చేయిస్తున్న ప్రచారాన్ని అంతగా పట్టించుకోవడం లేదు.

బ్యాంకులకు సెలవలంటూ బుకాయింపులు

మార్చి నెల 31తో ఆర్థిక సంవత్సరం ముగిసి ఏప్రిల్ ఒకటి నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం మొ దలవుతోంది. బ్యాంకు లావాదేవీల ముగింపు కార ణంగా సకాలంలో పింఛన్లు ఇవ్వలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఇందులో వాస్తవం లేదని తెలుస్తోంది. పింఛన్లు ఏప్రిల్ ఒకటో తేదీ సోమవారం నుంచి పంపిణీ చేయాల్సిన నేపథ్యంలో శనివారం, ఆదివారం సెలవులు కాబట్టి నిధులను ప్రభుత్వం శుక్రవారంనాటికే బ్యాంకుల్లో డిపాజిట్ చేయాలి. అలా చేయలేదని తెలుస్తోంది. పైగా ఈనెల ఆఖరి శనివారం, ఆదివారం కూడా బ్యాంకులు పనిచేశాయి. అది కూడా ప్రభుత్వానికి కలిసి వచ్చే అంశమే అయినప్పటికీ బ్యాంకుల్లో నిధులు జమకాలేదని తెలుస్తోంది. కాగా ఇప్పుడు సోమవారం బ్యాంకులకు సెలవు అందువల్ల మూ డో తేదీకి వాయిదా వేస్తున్నామని చెబుతున్నారు.

స్మగ్లర్‌లను కాదు.. సేవకులను గెలిపించండి





మార్కాపురంలో జరిగిన ప్రజాగళం సభలో మాట్లాడుతున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

- చెవిరెడ్డి నేర చరిత్ర విప్పిన చంద్రబాబు
- వెలిగొండను నేనే ప్రారంభిస్తా పుష్కలంగా నీరు తెస్తానని హామీ
- మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు
- పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు
- మార్కాపురంలో నీరా'జనం'

'స్మగ్లింగ్, రౌడీయిజం ప్రవృత్తిగా ఉన్న వ్యక్తులను సీఎం జగన్ ఎన్నికల రంగంలోకి తెచ్చాడు. సేవా గుణం కలిగిన వారిని, నిరంతరం ప్రజల్లో పనిచేసే నాయకులను టీడీపీ బరిలో నిలిపింది. ఆ తేడాను గుర్తించి స్మగ్లర్లను ఓడించి ప్రజాసేవకులను గెలిపించాల్సిన బాధ్యత మీదే' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు. అదేసమయంలో ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్మగ్లింగ్ చరిత్రను వివరించారు. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన తానే దాన్ని ప్రారంభిస్తానని చెప్పారు. పూర్తిస్థాయిలో నీటిని కేటాయించి జాతికి అంకితం చేస్తానని ప్రకటించారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం మార్కాపురంలో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు ప్రసంగానికి ఆద్యంతం సభికుల నుంచి విశేష స్పందన లభించింది. ఎండ తీవ్రతను లెక్కచేయకుండా జనం పోటెత్తారు.

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన అనంతరం ప్రచార కార్యక్రమంలో భాగంగా తొలిసారి ఆదివారం ఒంగోలు లోక్‌సభ పరిధిలోని మార్కాపురంనకు టీడీపీ అధినేత చంద్రబాబు వచ్చారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పక్షాన మార్కాపురం గడియార స్తంభం సెంటర్‌లో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాలు, అందులోని కొన్ని కీలక గ్రామాల నుంచి సభకు భారీగా ప్రజలు హాజరయ్యారు. వారిలో యువకులు, మహిళలు ఆయా వర్గాలకు చెందిన సాధారణ ప్రజలు అధికంగా ఉన్నారు. చంద్రబాబు ప్రసంగంలో ప్రతి అంశానికి ప్రజల నుంచి పూర్తిస్థాయిలో సాకుకూల స్పందన వ్యక్తమవడంతో పాటు వారు కేరింతలు కొట్టడం కనిపించింది. జాతీయ, రాష్ట్రస్థాయితోపాటు స్థానిక అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ చంద్రబాబు ఉపన్యాసం కొనసాగింది.

చెవిరెడ్డి స్మగ్లర్.. మాగుంట సేవకుడు

ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్న టీడీపీ కూటమి, వైసీపీ అభ్యర్థుల మధ్య ఉన్న తేడాను చంద్రబాబు ప్రధానంగా ప్రస్తావించారు. 'ఇక్కడ పోటీలో ఉన్న వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎర్రచందనం స్మగ్లర్. పుష్ప సినిమాలో ఎర్రచందనం స్మగ్లింగ్ ఎలా జరుగుతుందో మీరు చూశారు. అలాంటి స్మగ్లింగ్‌లో చెవిరెడ్డి ఆరితేరారు. ఈ పుష్పను మీరు తరిమి కొట్టాలి. రౌడీయిజం ప్రవృత్తిగల వారిని జగన్ ఏరికోరి రంగంలోకి దించారు. మనం సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు చేసే గౌరవప్రదమైన కుటుంబ వారసుడు మాగుంట శ్రీనివాసులరెడ్డిని బరిలోకి దింపాం. గత ఐదేళ్లుగా వైసీపీ మాగుంటను అనేక రకాలుగా అవమానించింది. చివరకు టికెట్ ఇవ్వను పొమ్మంది. ఆయన స్థానంలో స్మగ్లర్‌ను తెచ్చారు. అందుకే సేవాగుణం కలిగిన మాగుంటను తెలుగుదేశం పోటీకి దించుతోంది. ఈ విషయాన్ని బేరీజు చేసుకొని స్మగ్లర్‌ను తరిమికొట్టి సేవకుడైన మాగుంటను గెలిపించాలి' అని ప్రజలను చంద్రబాబు కోరారు.

నిరంతరం మీతో ఉండే నేత కందుల

మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నిరంతరం మీతో ఉండే కందుల నారాయణరెడ్డిని బరిలో దింపామని చంద్రబాబు అన్నారు. ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని గౌరవించి ఆయన్ను అభ్యర్థిగా ప్రకటించామన్నారు. 'ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే (ప్రస్తుతం గిద్దలూరు వైసీపీ అభ్యర్థి) ఆయన సోదరుడు, మామ, బావమరిది చేసిన అవినీతి బాగోతాలు మీకందరికీ తెలుసు. ఇప్పుడు ఇక్కడ రంగంలోకి వచ్చి ఇది నా ప్రాంతం అంటూ కొత్త అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నారు. కానీ నారాయణరెడ్డి మీతోనే ఉంటూ మీలోనే తిరుగుతూ మీకోసం పనిచేశాడు. అటు మాగుంటకు, ఇటు నారాయణరెడ్డికి ఓటు వేసి గెలిపించండి' అని ప్రజలకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

వెలిగొండ ప్రారంభం ఒక డ్రామా

'ప్రజల ఆకాంక్ష మేరకు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి నేనే శంకుస్థాపన చేశా. 2014లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనులను ముమ్మరం చేసి 80 శాతం పూర్తి చేశా. అధికారంలోకి వస్తే తొలి ఏడాదే ప్రాజెక్టును ప్రారంభిస్తానని చెప్పిన జగన్ ఐదేళ్ల తరువాత ఎన్నికల సమరానికి ముందుగా ఒక డ్రామా ఆడారు. నిర్వాసితులకు డబ్బులు ఇవ్వలేదు. అనేక పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటికి తోడు ప్రాజెక్టులోకి నీరొచ్చే పరిస్థితి కల్పించకుండా రిబ్బన్ కటింగ్ చేసి ప్రజలను మోసం చేశాడు' అని చంద్రబాబు విమర్శించారు. శ్రీశైలం నుంచి సరిపడా నీరు రాకపోయినా గోదావరి జలాలను వెలిగొండకు మళ్లించేందుకు గతంలో తాను ఒక పథకాన్ని రూపొందించానని చెప్పారు. నదుల అనుసంధానం ద్వారా ఆకార్యక్రమం పూర్తి చేసేందుకు పనులు కూడా ప్రారంభించానని చెప్పారు. జగన్ వచ్చిన తర్వాత దాన్ని విస్మరించి ప్రాజెక్టుకు నీరొచ్చే అవకాశం లేకుండానే, పనులు పూర్తి చేయకుండానే ప్రారంభించినట్లు డ్రామా ఆడారని ధ్వజమెత్తారు. భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి రాగానే గోదావరి జలాలను కూడా వెలిగొండకు మళ్లించే కార్యక్రమం పూర్తి చేస్తానని, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రాజెక్టును తానే జాతికి అంకితం చేస్తానని హామీ ఇచ్చారు.

మార్కాపురం జిల్లా చేస్తా.. పరిశ్రమలు తెస్తా

'గత ఎన్నికల్లో ఈప్రాంత ప్రజలంతా నా మాట వినకుండా జగన్‌ను నమ్మి వైసీపీని గెలిపించారు. చివరకు మీ ఆకాంక్షకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనలో మార్కాపురం కేంద్రంగా జిల్లా కూడా ఏర్పాటు చేయలేదు. మీ ఆకాంక్షలో న్యాయం ఉంది. మా ప్రభుత్వం ఏర్పడగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయటమే కాక ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు పెంపొందిస్తా' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఎండను లెక్కచేయకుండా పోటెత్తిన జనం

వేసవి తీవ్రతను లెక్కచేయకుండా చంద్రబాబు ప్రజాగళం సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. గత ఏప్రిల్‌లో చంద్రబాబు మార్కాపురం వచ్చారు. అప్పుడు సభ కన్నా మిన్నగా ఇప్పుడు ప్రజలు పోటెత్తడమేకాక ఆయన ప్రసంగానికి అనుగుణంగా స్పందిస్తూ జేజేలు పలికారు. రమారమి 45 నిమిషాలపాటు చంద్రబాబు ప్రసంగించగా ఆద్యంతం సభికులు కేరింతలు కొట్టడం కనిపించింది. అనేక సందర్భాల్లో జగన్ ప్రభుత్వ నిర్ణయాలు, స్థానిక వైసీపీ అభ్యర్థుల బాగోతాలపై చంద్రబాబు ప్రజాస్పందన కోరగా ఆయన ప్రసంగానికి అనుగుణంగా చప్పట్లు కొట్టారు. ప్రసంగం పూర్తయిన తర్వాత చంద్రబాబు రెండు నిమిషాలకుపైనే వేదికపై ఉండి అభివాదం చేయగా ప్రజలు కూడా కదలకుండా సానుకూలంగా స్పందించారు.



చంద్రబాబును కలిసిన అభ్యర్థి లక్ష్మి, కుటుంబ సభ్యులు

చంద్రబాబును కలిసిన దర్శి అభ్యర్థి లక్ష్మి

దర్శి, మార్చి 31 : మార్కాపురంలో ప్రజాగళం సభకు హాజరైన టీడీపీ అధినేత చంద్రబాబును ఆ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్, మామ డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు కలిశారు. ఈ సందర్భంగా దర్శి అసెంబ్లీ అభ్యర్థిగా లక్ష్మి పేరును ప్రకటించినందుకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ బొకేను అందజేశారు. ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి విజయం సాధించాలని బాబు వారికి దిశానిర్దేశం చేశారు.

టీడీపీలో చేరిన సూర్యప్రకాష్‌రెడ్డి



చంద్రబాబు సమక్షంలో
టీడీపీలో చేరిన సూర్యప్రకాష్‌రెడ్డి, పక్కన దామచర్ల జనార్దన్

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

మార్కాపురం నియోజకవర్గంలో వైసీపీ తిరుగుబాటు నాయకుడిగా గుర్తింపు పొందిన ఒంగోలుకు చెందిన సూర్యప్రకాష్‌రెడ్డి ఆదివారం టీడీపీలో చేరారు. చాలాకాలం నుంచి వైసీపీలో ఉన్న ఆయన కొంతకాలంగా మార్కాపురం నియోజకవర్గంలో పనిచేస్తూ అక్కడ వైసీపీ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, ఆయన కుటుంబసభ్యులు, అనుచరులు చేస్తున్న భూదందాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో కొద్దినెలల క్రితం ఆయన్ను వైసీపీ అధిష్ఠానం పార్టీ నుంచి బహిష్కరించింది. ఈనేపథ్యంలో ఆయన ఆదివారం మార్కాపురం వచ్చిన చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ సహకారంతో ఆయన టీడీపీలో చేరగలిగారు. ఒంగోలుకు చెందిన సూర్యప్రకాష్‌రెడ్డి అన్న భాస్కర్‌రెడ్డి సతీమణి నియంతారెడ్డి కార్పొరేషన్‌లో 37వ డివిజన్‌కు వైసీపీ కార్పొరేటర్‌గా ఉన్నారు. గతంలో సూర్యప్రకాష్‌రెడ్డి వైసీపీలో మాజీ మంత్రి బాలినేని అనుచరునిగా చెప్పుకునేవారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్



జిల్లాలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తు పునరుత్థానాన్ని ఘనంగా స్వాగతించారు. ఆదివారం తెల్లవారు జామునుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒంగోలులోని జువెట్ ప్రార్థన కొండపై సూర్యోదయ ఆరాధనలో పాస్టర్లు వాక్యోపదేశం చేశారు. సాయంత్రం శ్మశానాల్లోని బంధువుల సమాధుల వద్ద పెద్దసంఖ్యలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు.

- ఒంగోలు కార్పొరేషన్

ఇటు ఉగ్రనరసింహుడు అటు జయసింహుడు

ప్రచారంలో నిమగ్నమైన తండ్రీ కొడుకులు



ఇంటింటి ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మార్చి 30 : కనిగిరి ప్రాంతంలో తె లుగుదేశం పార్టీని గెలిపించాలని చిన్న కుర్రా డు తిరుగుతున్నాడయ్యా.. ఈ సారి ఉగ్రనరసింహారెడ్డి కొడుకే నాన్నను గెలిపించాలని అ భ్యర్థిస్తున్నారు. ఈ సారి మేమంతా డాక్టర్ ఉగ్రను గెలిపిస్తామన్న చర్చ ప్రధానంగా సాగుతోంది. ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అభ్యర్థి మానాన్న (డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి)ని గెలిపించాలని కనిగిరి ప్రాంతంలో పథకాలను ప్రజలకు వివరిస్తూ డాక్టర్ ఉగ్ర తనయుడు జయసింహారెడ్డి ఇంటింటి ప్రచా రం చేస్తుండడం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

కనిగిరి పట్టణంలోని బీసీ కాలనీలో ఆదివా రం రాత్రి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ అధికారంలోకి రావడం ఎంత ము ఖ్యమో తెలిపారు. ప్రతి మహిళ మనోధైర్యంతో కుటుంబాన్ని నడుపుకోవాలంటే తెలుగుదేశం చంద్రబాబు వస్తేనే సాధ్యమన్నారు. బాబు గ్యారెంటీ పథకాల్లో మహిళలకే అగ్రభాగం కేటాయించారన్నారు. జగన్‌రెడ్డి విముక్త పాల న దగ్గర పడిందని, ప్రజల్ని పట్టి పీడించిన వైసీపీ కాలగర్భంలో కలవనుందన్నారు. దుర్మార్గుల పాలన ఎంతో కాలం నడవది, రాజశేఖరరెడ్డి పేరు చెప్పుకుని, ప్రజల్ని నమ్మించి ఒం చించిన జగన్ ఓడించేందుకు ప్రజలంతా సిద్ధంకావాలని ఉగ్ర పిలుపునిచ్చారు. ఉగ్ర ప్ర చార సమయంలో నీటి సమస్యపై ఇబ్బందు లు పడుతున్నామని మహిళలు వాపోయారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయిలను వేయించి ఇబ్బందులు తొలగిస్తామని ఉగ్ర హామీ ఇచ్చారు. ఆయన వెంట టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, ఫిరోజ్, గండికో ట రమేష్, అహ్మద్, నారాయణ, టీడిపి నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

నాన్నను గెలిపించండి

డాక్టర్ ఉగ్ర తనయుడు జయసింహారెడ్డి కనిగిరిలో, పామూరు మండలాల్లో సుడిగాలి పర్యటన చేస్తూ ప్రతి ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. చంద్రబాబు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. నాన్నను గెలిపించండి.. అన్ని సమస్యలూ పరిష్కరిస్తారు.. మీకు ఎ ల్లప్పుడూ తోడుగా ఉంటారని తనయుడు జ యసింహారెడ్డి మాట్లాడుతుండడం అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. అదే సమయంలో కనిగిరి ప్రాంతంలో ఏం అభివృద్ధి చేస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందో ఒక్కక్కటిగా వివరిస్తుండ డాన్ని అందరూ ఆసక్తిగా విన్నారు. నాన్నకు మా ఆలనా పాలన కంటే కనిగిరి ప్రాంత అభివృద్ధి, ప్రజల కష్టాలపైనే ఆలోచన ఎక్కు వన్నారు. సేవ కోసం పరితపించే నాయకుడిని, అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడిని ఎన్నుకుంటేనే అందరికీ బాగుంటుందని జయ సింహుడు అన్నారు. రాష్ట్ర భవిష్యత్, కనిగిరిలో వలసల నివారణకు ఉగ్రను గెలిపించాలని కోరారు. తండ్రికి తగ్గ తనయుడు జయసింహు డని పలువురు అంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సచివాలయాల్లోనే పింఛన్లు

- నగదు పంపిణీ బాధ్యతల నుంచి వలంటీర్లను తప్పించిన ఎన్నికల కమిషన్
- సిబ్బందితో పంపిణీ
- 3న బ్యాంకుల నుంచి నగదు డ్రా
- ఆ రోజే ఇవ్వడం ప్రారంభించాలని ఆదేశాలు
- కానీ ఇంతవరకు జిల్లాకు రాని నిధులు
- పంపిణీలో జాప్యం చేసే అవకాశం



ఒంగోలు నగరం, మార్చి 31 : ప్రతినెలా ఒకటో తేదీనే మీ ఇంటికే పింఛన్ సొమ్ము అన్న ప్రభుత్వం నిర్ణయానికి ఈ నెల నుంచి బ్రేక్‌పడింది. ఆయా గ్రామాల్లో పింఛన్ల పంపిణీని సచివాలయాల్లోనే చేయనున్నారు. లబ్ధిదారులు సచివాలయాలకు వచ్చి పింఛన్ సొమ్మును తీసుకోవాల్సి ఉంది. భారత ఎన్నికల కమిషన్ రాష్ట్రంలోని వల ంటీర్ల ద్వారా పింఛన్ సొమ్మును పంపిణీ చేయవద్దంటూ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం సచివాలయాల్లో పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ ఒకటి, రెండు తేదీల్లో బ్యాంకుల్లో లావాదేవీలు లేకపోవటంతో ఈనెల 3 నుంచి పింఛన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం ముందుగానే నిర్ణయించింది. అయితే 3వతేదీ నుంచి వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటికే పింఛన్ సొమ్మును అందించాలని తొలుత నిర్ణయించింది. ఈలోగా ఈసీ వలంటీర్ల ద్వారా నగదు పంపిణీకి బ్రేక్ వేసింది. ప్రభుత్వం పథకాల పంపిణీలో వలంటీర్ల పాత్ర ఉండకూడదని ఎన్నికల క మిషన్ స్పష్టంగా ఆదేశాలు జారీచేసింది. దీంతో ఇంటింటికి పింఛన్ అందించే కార్యక్రమానికి ఫుల్‌స్టాప్ పడింది. ఆయా సచివాలయాల్లోని సిబ్బంది పింఛన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలను జారీచేసింది. పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు ఏదైనా గుర్తింపుకార్డు చూపించి లబ్ధిని పొందాల్సి ఉంది. సచివాలయంలో పనిచేసే 14మంది సిబ్బందికి పింఛన్‌ల పంపిణీకి సంబంధించి లాగిన్ ఇచ్చారు. దాని ద్వారా ఆధార్, వేలిముద్ర తీసుకుని పింఛన్‌ను పంపిణీ చేస్తారు. కాగా 3వ తేదీ నుంచి 8వరకు అధికారికంగా షెడ్యూల్ ఇవ్వడం గమనార్హం. పింఛన్ పుస్తకాలను ఎట్టిపరిస్థితుల్లోనూ లబ్ధిదారులు సచివాలయానికి తీసుకుపోకూడదని ఆదేశాలు ఇచ్చారు. పుస్తకంపై సీఎం జగన్ ఫొటో ఉండటమే దానికి కారణం.

ఇప్పటికే 3తేదీని ప్రకటించిన ప్రభుత్వం

జిల్లాలో మొత్తం వివిధ రకాల పింఛన్లు పొందుతున్న వారు 2,94,888 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి పింఛన్ పంపిణీ చేసేందుకు ప్రతి నెలా ప్రభుత్వం రూ.88.22 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. కాగా బ్యాంకుల నుంచి ఒకటి రెండు తేదీల్లో లావాదేవీలు లేవంటూ పింఛన్ల పంపిణీని ఏప్రిల్ మూడో తేదీకి రాష్ట్రప్రభుత్వం వాయిదా వేసింది. కాగా పింఛన్ల పంపిణీకి అవసరమైన నిధులను ఇంతవరకు జిల్లాకు విడుదల చేయలేదు. దీంతో ప్రభుత్వం మూడో తేదీ నుంచి పింఛన్ల పంపిణీ అని ప్రకటించినా మరింతగా అలశ్యమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. మూడో తేదీన సచివాలయం సిబ్బంది బ్యాంకులకు వెళ్లి నగదును తీసుకు వచ్చేసరికి ఆలస్యం జరిగే అవకాశం ఉంది. దీంతో పింఛన్ల పంపిణీ నాలుగో తేదీ నుంచే ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పింఛన్ల పంపిణీకి సంబంధించి ఇప్పటివరకు వలంటీర్లు తమ వద్ద ఉన్న సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లో లబ్ధిదారుల వేలిముద్రలు వేయించుకుని పింఛన్ సొమ్మును అందజేసేవారు. ఈసీ ఆదేశాల మేరకు వలంటీర్ల వద్ద ఉన్న ట్యాబ్‌లను అధికారులకు అప్పగించాల్సి ఉంది.

బీసీలంతా ఉగ్ర వెంటే

- టీడీపీ గెలుపే లక్ష్యం
- ముక్తకంఠంతో నినదించిన సంఘ నేతలు

కనిగిరి, మార్చి 31: కనిగిరి ప్రాంత అభివృద్ధి కోసం తపించే టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వెంటే నడుస్తామని బీసీ సంఘ నేతలు ముక్తకంఠంతో నినదించారు. పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వివిధ బీసీ సం ఘాల ముఖ్యనేతలు పాల్గొని ఉగ్ర గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో పనిచేసేందుకు సిద్ధంగా ఉంటామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా బీసీ సం ఘాల తొగట క్షత్రియ సంఘ నాయకులు ప ల్లా మాలకొండరావు, యాదవ సంఘం నాయకులు చావలి చినవెంకటేశ్వర్లు యాదవ్ మా ట్లాడుతూ ఉగ్ర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కనిగిరి ప్రాంతంలో జరిగిన అభివృద్ధికి సాక్షాలున్నాయన్నారు. పదవులపై కాంక్షతో పదేళ్ల పాలించిన పారిశ్రామిక వేత్తలు పదవుల్లో లేకపోయేసరికి కనిగిరి ప్రాంతం నుంచి పత్తా లే కుండా పోయారన్నారు. ఇక్కడి ప్రజలపై మక్కువతో దశాబ్దం పాటు ఏ పదవీ లేకపోయినా ఉగ్ర అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారన్నారు. అనేక కు టుంబాలకు వైద్యసేవలు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కులాలు, మతాలకు అతీతంగా డాక్టర్ ఉగ్రను గెలిపించుకు తీరాలన్నారు. ప్రజల కోసం సేవచేసే వారు, సమర్థుడైన ఉగ్రను ఎన్నుకోవాలన్నారు. ఉగ్ర 5ప్రణాళికలతో ప్రజల్లోకి వస్తున్నారన్నారు. వాటి సాధనకు ఇప్పటికై అధినేత చంద్ర బాబుతో హామీని కూడా తీసుకున్నారన్నారు. టీడీపీతోనే బీసీలకు అండ అని, అందుకే ప్రతి బీసీ ఉగ్రకు అండగా నిలబడాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘ నాయకులు సిద్ధాంతి బారాయిమాం, బాలమదార్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు చింతలపూడి తిరుపాలు, చిలకపాటి లక్ష్మయ్య, మనోహర్, వాల్మీకి, సంఘం నాయకులు చొప్పరపు తిరుపతయ్య, గడ్డి నరసిం హులు, కొబ్బరిబొండాల సుబ్బారావు, రామారావు, ముతరాజ్ సంఘం నాయకు లు ఇండ్లా కోటేశ్వరరావు, యాదవ సంఘం నాయకులు చింతం శ్రీనివాసులు యాదవ్, చీర్లనాగ, సూర్యబలిజసంఘం నాయకులు చెరుకూరి నరసింహారా వు, సీదావిశ్వేశ్వరరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాలపై వైసీపీ ప్రభుత్వం అలక్ష్యం

- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మార్చి 31: గుండ్లకమ్మ రిజర్వాయర్ ముంపు గ్రామాలు, పునరావాస కాలనీల సమస్యలను గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలి వేసిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆయన చేపట్టిన ఎన్నికల ప్రచారం 2వ రోజు ఆదివారం అద్దంకి మండలంలోని మణికేశ్వరంలో సాగింది. ముందుగా మణికేశ్వరం మల్లేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పక్కనే ఉన్న గుండ్లకమ్మ నదిని చూసి చలించిపోయారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ నేతలకు గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో ఇసుక తవ్వకాలపై ఉన్న శ్రద్ధ వరదకు కొట్టుకుపోయిన రిజర్వాయర్ గేట్లు ఏర్పాటుపై లేదన్నారు. ఇసుక త వ్వకాల ద్వారా అక్రమార్జనకు అలవాటుపడి గేట్లు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిత్యం వందలాది ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నార న్నారు. గత ఏడాది గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో డ్రెడ్జర్‌ల ద్వారా ఇసుక తవ్వకాలను అడ్డుకున్న వైసీపీ నేతలు ఇప్పుడు మిన్నకుండటం దేనికి సంకేతమని చెప్పారు గుండ్లకమ్మ రిజర్వాయర్ ఆధారంగా చేపల వేట సాగించే జాలర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల వ్యవధిలోనే గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్లు ఏర్పాటుచేస్తామని చెప్పారు. ముంపు గ్రామాల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. నాటి సామాజక సర్వేతో పనిలేకుండా ప్రస్తుతం వివాహం జరిగి మేజర్ అయిన అన్ని కుటుంబాలకు


మణికేశ్వరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

నివేశన స్థలాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం చేపల వేట సాగించే జాలర్లకు 90 శాతం రాయితీపై మోపెడ్‌లు, వలలు, మూడు చక్రాలు, నాలుగు చక్రాల వాహనాలు అందిస్తామని చెప్పారు. మణికేశ్వరం, కొంగపాడు, అనమనమూరులకు దశాబ్దాల నుంచి తారు రోడ్డు లేకపోవటంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో తారు రోడ్డు మంజూరు చేయించినట్టు చెప్పారు. గత ప్రభుత్వ హయంలో మణికేశ్వరంలో పెద్దఎత్తున చేపట్టిన అభివృద్ధి పనులు మినహా గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మరో సారి టీడీపీ జెండా ఎగురవేసి ఆగిపోయిన అభివృద్ధిని మరలా పూర్వ వైభవం దిశగా తీసుకుపోవాలన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే రవికుమార్ ఇంటింటికి తిరిగి వివరించారు. వచ్చే ఎన్నికలలో అధికారపార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముస్లిం, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఎమ్మెల్యే


మణికేశ్వరం ఎస్సీ కాలనీలో రవికుమార్‌కు గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న మహిళలు

రవికుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించే సమయంలో అనూహ్య స్పందన వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల ప్రచారంలో ముస్లిం, ఎస్సీ మహిళలు, యువకులు రవికుమార్ వెన్నంటి నడిచారు. ఎస్సీ కాలనీలలో, ముస్లింలు ఉండే ప్రాంతాలలో మహిళలు ఎమ్మెల్యే రవికుమార్‌కు గుమ్మడికాయలతో, ఎర్ర నీళ్లతో దిష్టి తీశారు.

ఒకప్పుడు వైసీపీకి కంచుకోటగా ఉండే మణికేశ్వరంలో గత ఎన్నికల నాటికే మార్పు ప్రారంభమై టీడీపీకి స్వల్ప మెజార్టీ వచ్చింది. ఈ విడత గ్రామంలో అత్యధిక ఓట్లు ఉన్న ముస్లిం, ఎస్సీ కాలనీలలో అనూహ్య స్పందన రావటంతో టీడీపీకి మంచి మెజార్టీ వస్తుందన్న ధీమాను టీడీపీ వర్గీయులు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం లో టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కుందారపు రామారావు, కాకాని అశోక్, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, పూనూరి నరేంద్ర, కొండ్రు వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఈస్టర్

చినగంజాం, మార్చి 31: మండల పరిధిలోని గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు వేకువ జామునే శ్మశాన వాటికలకు వెళ్లి చనిపోయిన వారి సమాధులను వివిధరకాల పూలతో అలంకరించి, కొవొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో ని పెద్ద చర్చి వద్ద బ్రదర్ మేషక్‌బాబు ఆధ్వర్యంలో మహిళలకు పాటల పోటీలు ని ర్వహించి బహుమతులు అందజేశారు. కడవకుదురు, పెదగంజాం, చినగంజాం, సంతరావూరు, గొనసపూడి, మున్నంవారిపాలెం, రాజుబంగారుపాలెం, మూలగానివారిపాలెం, చింతగుంపల్లి తదితర గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బల్లికురవ: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండగ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వల్లాపల్లి, బల్లికురవ, కొనిదెన, చెన్నుపల్లి, కొప్పెరపాడు, ముక్తేశ్వరం, వైదన, వెలమవారిపాలెం, మల్లాయపాలెం, ఉప్పుమాగులూరు అంబడిపూడి, తదితర గ్రామాల్లో క్రైస్తవులు ఆదివారం ఉదయం నుండే చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రానికి గ్రామాలకు దగ్గరలో ఉన్న కొండ ప్రాంతానికి కుటుంబసభ్యులతో వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

పన్ను వసూళ్లలో అద్దంకి మున్సిపాలిటీ ప్రథమస్థానం

అద్దంకి, మార్చి 31: ఇంటి పన్నుల వసూళ్లలో అద్దంకి మున్సిపాలిటీ బాపట్ల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.4.55 కోట్ల వసూలు లక్ష్యం కాగా ఆదివారం నాటికి రూ.3.72 కోట్లు వసూలు చేసినట్టు చెప్పారు. జిల్లాలో 81.80 శాతం వసూళ్లతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

చినగంజాం, మార్చి 31: రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ప్రగతిబాట పట్టించే సత్తా చంద్రబాబుకే ఉందని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవులదొడ్డికొత్తగొల్లపాలెంలో పర్యటించారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు సారథ్యాన్ని కోరుకుంటున్నారని అన్నారు. శ్రీకాళహస్తి, ఎమ్మిగనూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్‌గా అభివర్ణించారని పేర్కొన్నారు. ప్రజలను రాతి యుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ తాను అని చెప్పారని, ప్రజల కోసం ఆయన తీసుకున్న బాధ్యత అన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని చెప్పారు. అన్ని రాష్ట్రాలు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. జగన్‌రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయని అన్నారు. మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు నాయుడు ఉన్నారని చెప్పారు. ప్రజల బాధ్యత, యువత భవిష్యత్‌కు ఆయన హామీ ఇస్తున్నారని అన్నారు. యువత చంద్రబాబుతో కలిసి రావాలని, భవిష్యత్ ప్రయాణాన్ని టీడీపీ చూసుకుంటుందని చెప్పారు. మన సులభమైన ప్రయాణానికి చంద్రబాబే డ్రైవర్ అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణమే కాకుండా మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శరవేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబుదేనని చెప్పారు. పర్చూరు నియోజవర్గంలో అభివృద్ధి పునఃప్రారంభిస్తామన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఏలూరి పేర్కొన్నారు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో పేదలందరికి నివేశ స్థలాలు అందించి, నియోజకవర్గంలో 25వేల మందికి ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాజకీయాల కతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి పర్చూరును రోల్ మోడల్‌గా చేస్తామన్నారు. అన్నదాతల సంక్షేమానికి, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొద వీరయ్య, వడ్లమూడి వెంకయ్య, నక్కల వీరరాఘవులు, మోటుమర్రి రామసుబ్బారావు, సందు శ్రీనివాసరావు, వడ్లమూడి సాంబశివరావు, కోమట్ల శ్రీనివాసరెడి, దండుప్రోలు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.


ఆవులదొడ్డికొత్తగొల్లపాలెంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి


చంద్రబాబు నాయుడికి పసుపు కండువాతో స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ఏలూరి

బాపట్లకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

పర్చూరు, మార్చి 31: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నిర్వహిస్తున్న ప్రజాగళం సభకు ఆదివారం పర్చూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఆపార్టీ శ్రేణులు బాపట్లకు తరలివెళ్లారు. మండలంలోని నాగుల పాలెం, పర్చూరు, ఉప్పుటూరు, అడుసుమల్లి, చెరుకూరు, అన్నంబొట్లవారిపాలెం, నూతలపాడు, చెరుకూరు తదితర గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాలు ఏర్పాటుచేసుకొని చంద్రబాబు సభకు వెళ్లారు. కారంచేడు మండలంలోని కారంచేడు, స్వర్ణ, ద గ్గుపాడు, తిమిడితపాడు, ఆదిపూడి, పోతినవారిపాలెం గ్రామాల నుండి పెద్దసంఖ్యలో ప్రజాగళం సభకు వెళ్లారు.

బాపట్లతో నిర్వహించిన ప్రజాగళం సభలో పాల్గొనేందుకు వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే సాంబ శివరావు పసుపు కండువాతో స్వాగతం పలికి తమ విధేయతను చాటుకు న్నారు.


డేగరమూడి వెళ్లే సర్వీసు రోడ్డులో రోడ్డుపక్కన పడవేసిన ఖాళీ కొబ్బరి బోండాలు

డంపింగ్ యార్డుగా సర్వీసు రోడ్డు

- ఖాళీ బోండాలు పడవేస్తున్న వైనం
- తరచూ ప్రమాదాలు

మార్టూరు, మార్చి 31: మార్టూరు సెంటర్ నుంచి డేగరమూడి రోడ్డు వరకు వెళ్లే సర్వీసు రోడ్డులో ఖాళీ కొబ్బరి బోండాలను చిరువ్యాపారులు పడవేస్తున్నారు. మార్టూరు సెంటర్లో తోపుడు బండ్లు, దుకాణాలలో కొబ్బరి బోండాలను అమ్మకాలు చేసిన తర్వాత ఖాళీవాటిని రాత్రి సమయంలో తీసుకువచ్చి రోడ్డు పక్కన పడవేస్తున్నారు. వాటిని రోడ్డుకు దూరంగా కాకుండా రోడ్డుపక్కనే పడవేస్తున్నారు. కొంతమంది అయితే రోడ్డు పైనే వదిలివేసి వెళుతున్నారు. ఈ మార్గంలో వచ్చే వాహనదారులు రోడ్డుపై ఉన్న ఖాళీ కొబ్బరిబోండాలతో ప్రమాదాలకు గురవుతున్నారు.

ఆదివారం ఉదయం మార్టూరుకు చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై వస్తూ రోడ్డుపై ఉన్న కొబ్బరి బోండాపై బైక్ టైరు ఎక్కడంతో పడిపోవడంతో గాయపడ్డాడు. పంచాయతీవారు గ్రామానికి దూరంగా ఖాళీ కొబ్బరిబోండాలను పడవేసేవిధంగా వ్యాపారులకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అక్కడ ఉన్న ఖాళీ కొబ్బరి బోండాలను తొలగించి రోడ్డుపై పడినవాటిని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

చందలూరు పంచాయతీకి విద్యుత్ నిలిపివేత

- ప్రజావసరాలకు అంతరాయం ఏర్పడిందని సర్పంచ్ ఆవేదన

పంగులూరు, మార్చి 31: మండలంలోని చందలూరు గ్రామ పంచాయతీకి ఆదివారం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ పంచాయతీ సుమారు రూ.కోటి పది లక్షల వరకు బకాయి ఉంది. గ్రామ పంచాయతీకి విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులలో 20 శాతం విద్యుత్ బకాయిలకు తక్షణమే నిధులు చెల్లిస్తామని అధికారులకు చెప్పినా, సరఫరా నిలిపివేశారని సర్పంచ్ పెంట్యాల కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.13 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. వీటిలో 20 శాతం విద్యుత్ బకాయిలను చెల్లించాలని ఈవోఆర్డీకి, పంచాయతీకి ఆదేశాలు జారీ చేశారు. దాంతో బకాయిలను చెల్లిస్తామని సర్పంచ్ విద్యుత్ అధికారులకు తెలిపారు.

సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నందున రెండు మూడు రోజులలో బకాయిలను చెల్లిస్తామని చెప్పినా విద్యుత్ అధికారులు సరఫరాను నిలిపి వేశారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాను తొలగించడంతో గ్రామంలో ఆర్వో ప్లాంట్ ద్వారా ప్రజలకు తాగునీటిని అందించలేకపోతున్నామని చెప్పారు. గ్రామంలో 250కు పైగా వీధిలైట్లు ఉన్నాయని, ప్రజావసరాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని చెప్పినా విద్యుత్ సరఫరాను తొలగించడం అన్యాయమని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.

బకాయిలు ఉన్న పంచాయతీలకు సరఫరా నిలిపివేశాం

- పూరిమెట్ల ఆంజనేయులు, ఏఈ

మండలంలో విద్యుత్ బకాయిలు ఉన్న అన్ని గ్రామ పంచాయతీలకు సరఫరా నిలిపివేశాం. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు విద్యుత్ సరఫరాను తొలగించాం. బకాయిలు చెల్లించిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తాం

సమష్టిగా పనిచేద్దాం.. విజయం సాధిద్దాం

- కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య

చీరాల, మార్చి 31: సమష్టిగా పనిచేద్దాం.. విజయం సాధిద్దాం అని కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి కొండయ్యను స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం పలువురు కాపు, బలిజ శ్రేణులు కాపు నాయకుడు తరణి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కలిశారు. కొండయ్య గెలుపులో కీలక భూమిక పోషిస్తామంటూ మద్దతు పలికారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ కూటమి పార్టీలన్నీ ఐకమత్యంతో ముందుకు సాగుదామన్నారు. అందుకనుగుణంగా సమిష్టిగా కలసి చేద్దామని చెప్పారు. చిన్నచిన్న పొరపాట్లు ఉన్నా పరస్పర అవగాహన, సహకారంతో వాటిని అధిగమించి ముందుకు సాగాలని చెప్పారు. స్థానికంగా తన గెలుపు, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు, చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదే నినాదంతో శ్రేణులు, భావసారూప్యం ఉన్న అందరితో మమేకం కావాలన్నారు. కార్యక్రమంలో వి.భాగ్యలక్ష్మి, ఆర్కే. నాయుడు, ఆలా శ్రీధర్, తోట రాజ్‌కుమార్, కందులు నాగరాజు, యలవర్తి లోకేష్, సుబ్రమణ్యం, నారిన విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అనుబంధ విభాగ ప్రతినిధులు నాశిజీ, కరీమూన్‌లు కొండయ్యను కలిసి మద్దతు తెలిపారు. పలుప్రాంతాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు కొండయ్య కు మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారంలో తమ వంతు కృషి చేస్తామన్నారు.


కూటమి అభ్యర్థి కొండయ్యకు మద్దతు తెలుపుతున్న శ్రేణులు

వేటపాలెం మండలం దేశాయిపేట ఐటీఐ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కొండయ్య మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజం, భవిష్యత్ తరాలకు మంచి జరగాలంటే చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాగా, బాపట్లలో ఆదివారం జరిగిన టీడీపీ అధినేత ప్రజాగళం సభకు చీరాల నుంచి టీడీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. వారితో పాటు జనసేన, బీజేపీ నాయకులు గణనీయంగా వెళ్లారు. ఎవరికి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి

- మంచినీటి చెరువుల్లో తగ్గుతున్న జలాలు
- బోరు బావుల్లో సక్రమంగా నీరురాని వైనం
- సాగర్ నీరు విడుదల చేస్తేనే ఇబ్బందులు తొలిగే అవకాశం

మార్టూరు, మార్చి 31: ఎండలు మండుతున్నాయి. మంచినీటి చెరువులలో నీరు అడుగంటిపోతుంది. వాగులు వంకలపై ఏర్పాటుచేసిన చెక్ డ్యాంలలో 90 శాతం చెక్ డ్యాంలు పూర్తిగా ఎండిపోయాయి. వాటిల్లో చిన్నచిన్న నీటి మడుగులు తప్ప నీరులేదు. మరో పది రోజులు గడిస్తే చెక్ డ్యాంలలో నీరులేక మైదాన ప్రదేశాలను తలపిస్తాయి. మంచినీటి చెరువులు కూడా నీటి కుంటలుగా మారాయి. ఇప్పటికే పొలాలు, వాగులు వద్ద చెక్ డ్యాంలలో నీరులేక పశువులకు తాగడానికి నీరు దొరకక పశువులకాపరులు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం చెక్ డ్యాంలలో నిల్వ ఉన్న నీటితో పక్కనే పొలాలు కలిగిన రైతులు పశువుల మేతకు పెంపకం చేసేవారు. అయితే, చెక్ డ్యాంలలో నీరు అడుగంటిపోవడంతో గ్రామాలలో నూ భూగర్భజలాలు తగ్గిపోయాయి. చేతి పంపులలో నీరు సక్రమంగా రావడంలేదు. మండలంలోని రాజుగారిపాలెంలో ఏడేళ్ల క్రితం నిర్మించిన ఐదు చెక్ డ్యాంలు ప్రస్తుతం పూర్తిగా ఎండిపోయాయి. వాటి నిర్మాణం జరిగిన తర్వాత చెక్ డ్యాంలు పూర్తిగా ఎండిపోవడం ఇదే తొలిసారని గ్రామస్థులు అంటున్నారు. మండలంలో ఉన్న 15కు పైగా చెక్ డ్యాంలు కూడా పూర్తిగా ఎండిపోయాయి.


అడుగంటిన మార్టూరు మంచినీటి చెరువు


రాజుగారిపాలెం చెక్ డ్యాంలో అరకొరగా నీరు


మార్టూరు వాగులో నీటి కుంటలు

అడుగంటిన మార్టూరు మంచినీటి చెరువు

పాతికవేలు జనాభా గలిగిన మార్టూరులోని మంచినీటి చెరువులో నీరు అడుగంటిపోతుంది. గతంలో రెండు రోజులకొకసారి మంచినీటిని సరఫరా చేసేవారు. ప్రస్తుతం మూడు, నాలుగు రోజులకొకసారి విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు నెలల క్రితం సాగర్ జలాలను విడుదల చేసినప్పటికీ సక్రమంగా రాలేదు. దీంతో మార్టూరు చెరువుకు అరకొరగానే సాగర్ జలాలు చేరాయి. ఈ వేసవిలో గ్రామంలో తాగునీటి ఇబ్బంది ఏర్పడుతుందని గ్రామ పంచాయతీ వారు ముందస్తుగా చెరువు కట్టపై నాలుగు బోర్లను వేశారు. వాటిలో కూడా సక్రమంగా నీరు రాకపోవడంతో మరో రెండు బోర్లు వేసే ఆలోచనలో ఉన్నారు. మండలంలో 12 మంచినీటి చెరువులు ఉన్నాయి. ప్రస్తుతం అన్ని చెరువులలో నీరు అడుగంటి పోయే దశలో ఉంది. మరో నెల రోజులు గడిస్తే ఈ గ్రామా లలో మంచినీటి చెరువులుకూడా పూర్తిగా ఎండిపోనున్నాయి. ఈక్రమంలో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. పొలాలులోని నేల బావులు కూడా అడుగంటి పోయాయి. సాగర్ జలాలను విడుదల చేస్తే చెరువులు నింపడం ద్వారా గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తీరే అవకాశం ఉంది. ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకొనేలా చర్యలు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కావూరివారిపాలెం(చీరాలటౌన్), మార్చి 31: ప్రజల రక్షణకై అన్ని విధాలుగా చర్యలు చేపట్టినట్లు చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఈపూరుపాలెం ఎస్సై మర్రి శివకుమార్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కావూరివారిపాలెం పంచాయతీ పరిధిలోని కావూరివారిపాలెం, తులసీనగర్, ఆంధ్రకేసరినగర్ గ్రామాలలో ప్రత్యేక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అశాంతి వాతావరణం కలిగించేలా ఎవరైనా ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో కవాతు

పంగులూరు, మార్చి 31: సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలన్న ఉద్దేశంతో ఆదివారం ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో పలుగ్రామాల్లో కవాతు నిర్వహించారు. మండలంలోని కశ్యాపురం, రేణింగవరం, కొండమూరు గ్రామాలో 25 మంది బీఎస్ఎఫ్ దళాలతో కలిసి కవాతు నిర్వహించారు.

పేద బాలికలకు రంజాన్ కిట్‌లు పంపిణీ


రంజాన్ కిట్‌ను అందజేస్తున్న ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు దంపతులు

మార్టూరు, మార్చి 31: రంజాన్ మాసం సందర్భంగా మైనారిటీలలో పేద కుటుంబాలకు బాలికలకు పౌష్టికాహార కిట్‌లను ఆదివారం ఎఫర్ట్ సంస్థ అందజేసింది. స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వంద మంది బాలికలకు ఆ సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావు, ఆయన సతీమణి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు అనూరాధలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అనూరాధ మాట్లాడుతూ అమెరికాకు చెందిన ఏకం సంస్థ సహకారంతో పౌష్టికాహార కిట్‌లను బాలికలకు అందజేశామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు తాళ్లూరి సాంబశివరావు, రావి అంకమ్మచౌదరి, చెన్నుపాటి బసవరాములు, ఇంటూరి ఆంజనేయులు, శానంపూడి లక్ష్మయ్య, ఎం.ఈశ్వర ప్రసాద్ , షేక్ కాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు ముగ్గురు ఎంపిక

ఇంకొల్లు, మార్చి 31: 20024-25 విద్యా సంవత్సరానికిగాను ఆరవ తరగతి, తొమ్మిదో తరగతిలో ప్రవేశానికి జరిగిన పరీక్షలో ఇంకొల్లు ఆదర్శ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో ఐదో తరగతి విద్యార్థులు భగీరథనాయక్, నమీర్, 8వ తరగతి విద్యార్థి షణ్ముకప్రియ అర్హత సాధించారు. ఎంపికైన విద్యార్థులను, కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ అభినందించారు.

కళావతమ్మ మృతికి ఏలూరి సంతాపం

పర్చూరు, మార్చి 31: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాతృమూర్తి కళావతమ్మ మృతిపట్ల ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదివారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కళావతమ్మ మృతి బాధాకరమన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అచ్చెన్నాయుని కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఏలూరి ఫోన్‌లో పరామర్శించారు.

ఎన్నికల ఫిర్యాదుల కాల్ సెంటర్ ప్రారంభం

పర్చూరు, మార్చి 31: పర్చూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఎన్నికల ఫిర్యాదుల కాల్ సెంటర్‌ను నియోజకవర్గ ఎన్నికల అధికారి జి.రవీందర్ ప్రారంభించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోభాగంగా ఎక్కడైనా అభ్యంతరకరమైన విషయాలను ప్రజలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకుపోయే విధంగా కాల్‌సెంటర్‌ను ప్రారంభించినట్టు చెప్పారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించే విధంగా అభ్యంతరాలు ఉంటే 08594243268 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు.

ప్రమాదవశాత్తు సుబాబుల్ తోట దగ్ధం


ముక్తేశ్వరంలో దగ్ధమవుతున్న సుబాబుల్ తోటలో మంటలు అర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

బల్లికురవ, మార్చి 31: మండలంలోని ముక్తేశ్వరం గ్రామానికి చెందిన నాగిశెట్టి వేమలయ్య అనే రైతుకు చెందిన సుబాబుల్ తోట ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ముక్తేశ్వరం చెన్నుపల్లి రోడ్డులో కాలువ కట్ట వద్ద ఉన్న నాగిశెట్టి వేములయ్య సుబాబుల్ తోటలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే రైతులు గమనించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. మూడు ఎకరాల్లో పంట కాలిపోయిందని బాధిత రైతు తెలిపారు. అద్దంకి నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలు ఇతర పొలాలకు వ్యాప్తి చెందకుండా అదుపులోకి తీసుకువచ్చారు. బాటసారులు సిగరెట్ వేయడంతో ప్రమాదం జరిగి ఉంటుందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించాలని రైతు కోరుతున్నారు.

గొట్టిపాటికి ముస్లిం యువకుల సంఘీభావం

అద్దంకి, మార్చి 31: అద్దంకి పట్టణంలోని పలువురు ముస్లిం యువకులు ఆదివారం గొట్టిపాటి రవికుమార్‌ను జొన్నతాళి క్యాంప్ కార్యాలయం వద్ద కలిసి సంఘీభావం తెలిపారు. పట్టణంలోని 17వ వార్డుకు చెందిన ముస్లిం యువకులు షేక్ జబ్బార్, సయ్యద్ మౌలాలి, షేక్ మౌలాలి, సుభాని, మస్తాన్ వలి, మొఘల్ ఇమ్రాన్, హసన్, నాగూర్ షరీఫ్, మస్తాన్, రహమాన్, ఖాశింలు ఆయనను కలిశారు. అలాగే, బోయ సామాజిక వర్గానికి చెందిన ప్రసన్న, మాధవ, చిన్న, నవీన్, ప్రసాద్ తదితరులు సంఘీభావం తెలిపారు.

గోరుముద్దలు కావ్యావిష్కరణ


గోరుముద్దలు కావ్యంను ఆవిష్కరిస్తున్న మహిళలు

అద్దంకిటౌన్, మార్చి 31: పిల్లలను ఆకట్టుకునే విధంగా వరాల గోరుముద్దలు కావ్యాన్ని యనమండ్ర వరలక్ష్మి రచించారని పలువురు కవయిత్రులు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక కమఠేశ్వరస్వామి ఆలయంలో సృజన మహిళ మణుల సమావేశం కొల్లా భువనేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యనమండ్ర వరలక్ష్మి రచించిన వరాల గోరుముద్దలు కావ్యావిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అద్దంకి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి కావ్యాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా సృజన బృందం రచయిత్రి యనమండ్ర వరలక్ష్మిని సత్కరించారు. కార్యక్రమలో నర్రా శ్రీలక్ష్మి, వాసవి వనితా క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఉమా అన్నపూర్ణ, కొత్తమాసు కుసుమలత, మువ్వల విశాలక్ష్మి, దాస్యం లక్ష్మీరాజ్యం, పాలపర్తి జ్యోతిష్మతి, తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సోమవారం) : 6.23


సహరి (మంగళవారం) : 4.45

ఉష్ణోగ్రతలు

ప్రాంతం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	39.5	25.0
కావలి	36.0	26.0
కందుకూరు	36.0	26.0
ఆత్మకూరు	41.0	24.0
ఉదయగిరి	39.0	24.0

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 3



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

జిల్లా వార్తలు

సోమవారం 1 ఏప్రిల్ 2024

టిడ్కో గృహ సముదాయం సమస్యల మయంగా మారిపోయింది. టీడీపీ హయాంలో ఈ ఇళ్లు నిర్మించినా లబ్ధిదారులకు అప్పగింతలో వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసింది. ఎన్నో పోరాటాల తర్వాత పేదలకు ఇళ్ల తాళాలు అప్పగించినా మౌలిక సదుపాయాల కల్పనలో మున్సిపల్ యంత్రాంగం చేతులెత్తేసింది. కనీసం గొంతు తడుపుకుందామనుకున్నా బిందెడు నీరు రాక అవస్థలు పడుతున్నారు. ఎటు చూసినా చెత్తాచెదారం, మురుగు నిల్వ, పిచ్చి మొక్కలు దర్శనం ఇస్తున్నాయి. చాలా ఇళ్లు ఖాళీగా ఉండటంతో ఆకతాయిల బెడద ఎక్కువైంది. ఆహ్లాదం పంచాల్సిన ఉద్యానవనాలు కళావిహీనంగా మారిపోయాయి. నెల్లూరు, కావలి, ఆత్మకూరు, కందుకూరు ప్రాంతాల్లోని టిడ్కో గృహ సముదాయాలను ఆంధ్రజ్యోతి బృందం పరిశీలించగా, పేదలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలి పోతున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. - ఆంధ్రజ్యోతి బృందం

- నిర్వహణ గాలికి వదిలేసిన వైసీపీ ప్రభుత్వం
- ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబ్ధిదారుల అవస్థలు

టిడ్కో గూడు..

సమస్యల గోడు !



అపార్ట్‌మెంట్ ముందు పాచిపట్టిన మురుగునీరు

నెల్లూరు (వెంకటేశ్వరపురం), మార్చి 31 : నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం పరిధిలోని టిడ్కో ఇళ్ల సముదాయంలో ప్రజలు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన దాదాపు 4,800 టిడ్కో అపార్ట్‌మెంట్లలోని ఇళ్లలో 60 శాతం మేర ప్రజలు నివాసం ఉంటున్నారు. అయితే, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వీటి నిర్వహణ గాలికి వదిలేయడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా మంచినీరు సరఫరా చేయడం లేదు. రెండు రోజులకోసారి మురుగునీరు సరఫరా అవుతున్నట్లు లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. అలాగే ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలు పేరుకు పోయి, మురుగు నిల్వ ఉంటోంది. చీకటిపడితే చాలు కొంతమంది ఆకతాయిలు మత్తుపదార్థాలు సేవించి దారిన వెళ్లే వారిని కత్తులతో బెదిరించి నగదు లాక్కుని వెళుతున్నారు. అదే విధంగా ఇంటి బయటపెట్టిన బైకులు, వాహనాల నుంచి పెట్రోలు, బ్యాటరీలు, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వీధి దీపాలు వెలగకపోవడంతో చిమ్మచీకటి అలుముకుంటోంది. అపార్ట్‌మెంట్లలో పైపుల నుంచి మురుగునీరు లీకేజీ అవుతోంది. ఇలా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎవరికి చెప్పినా పట్టించుకోకపోవడంతో నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, టిడ్కో నివాసాల్లోని సమస్యలను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఈ నీరు తాగలేకున్నాం



మా కుళాయిల్లో రెండురోజులకోసారి మురుగునీరు సరఫరా చేస్తున్నారు. వాటితో స్నానం చేస్తే ఒళ్లంతా జిలపుట్టి దద్దుర్లు వస్తున్నాయి. ఆ నీరు తాగలేక శుద్ధిజలాన్ని కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈ వచ్చేనీరు కూడా సరిపోవడంతో లేదు.

- మాధవి, నెల్లూరు

ఎక్కడ మురుగు అక్కడే!



మా అపార్ట్‌మెంట్ చుట్టుపక్కల మురుగునీరు నిలిచిపోతోంది. మున్సిపల్ సిబ్బంది ఎవరూ రావడం లేదు. పందులు, దోమల బెడదతో అల్లాడిపోతున్నాం. కనీసం చెత్త కూడా తొలగించకపోవడంతో రోడ్లపై కుప్పలు కుప్పలుగా ఉంటున్నాయి.

- మాబున్నీ, నెల్లూరు

ఆంధ్రజ్యోతి పరిశీలన



గుట్టలుగా పేరుకుపోయిన వ్యర్థాలు

కావలిలో రాత్రయితే భయం



కావలి : మద్దూరుపాడు వద్ద గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను అనేక పోరాటాల అనంతరం మొక్కుబడిగా కొందరికి కేటాయించారు కానీ వసతుల కల్పనలో అధికారులు చేతులెత్తేశారు. 2,112 గృహాలు నిర్మించగా, 350 కుటుంబాలు నివసిస్తున్నా యి. గృహసముదాయం చుట్టూ ప్రహరీ నిర్మించక పోవడం, చుట్టూ పొలాలు, గుంటలు, చెరువులు వాటి సముదాయంలో ముళ్ల చెట్లు, పొదలు ఉండటంతో ఆ ప్రాంతం అడవిని తలపిస్తోంది. వీధిలైట్లు వేయకపోవడంతో చీకటిపడితే విషపురుగుల బెడద ఎక్కువైంది. ఇటీవల ఒక గృహప్రవేశానికి వెళ్లిన బంధువుల్లో ఓ బాలుడు నీటి గుంటలో పడి మృతి చెందాడు. ఇక మంచి నీటి సరఫరా కూడా రోజుమార్చి రోజు అరకొరగా వదులుతుండటంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఆహ్లాదం కోసం, శారీరక దృఢత్వం కోసం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన జిమ్ పార్కు నిరుపయోగంగా మారింది. చెత్తాచెదారం కూడా పేరుకుపోయింది. మరోవైపు రేషన్ బండి రాకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ఇక వృద్ధాప్య, దివ్యాంగ పింఛన్‌ను కూడా గతంలో ఎక్కడ ఉన్నారో అక్కడకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోంది. ఎలాంటి సంక్షేమ పథకాలైనా వారి దగ్గరకు వచ్చే వారు లేరు. అధికారులు స్పందించి తమకు కనీస మౌలిక వసతులు సమకూర్చాలని ప్రజలు కోరుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా



కందుకూరు : రాత్రయితే చాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయం గా టిడ్కో గృహ సముదాయా లు మారిపోతున్నాయి. 90 శాతం ఇళ్లు ఖాళీగా ఉండటంతో మందుబాబులు, పేకాటరాయుళ్లు, గుర్తుతెలియని వ్యక్తుల కార్యకలాపాలకు ఈ గృహాలు వేదిక అవుతున్నాయి. మరోవైపు కూరగాయలు, నిత్యావసరాలు, తాగునీరు సైతం ఇక్కడ అందుబాటులో లేకపోవటంతో ఏ చిన్న అవసరం వచ్చినా కిలోమీటర్ల దూరంలోని పట్టణంలోకి పరుగులు తీయాల్సి వస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. మరోవైపు గృహాల నిర్మాణంలోనూ అనేక అవకతవకలు జరిగినట్లు వెలుగుచూస్తున్నాయి. పైప్‌లైన్ల లీకేజీతో గోడల వెంట నీరు కారుతుండటమే గాక కొన్ని బ్లాకుల్లో శ్లాబుల్లోంచి కూడా నీటి చెమ్మ ఉరుస్తోంది. అంతర్గత డ్రైనేజి సిస్టమ్ కూడా సరిగ్గా లేకపోవడంతో మురుగునీరు నిలిచే ఉంటోంది. కలుషిత నీటి సరఫరాతోపాటు వీధిలైట్లు కూడా సరిగ్గా ఉండటం లేదు.

ఆత్మకూరులో దాహం దాహం!

ఆత్మకూరు : మున్సిపాలిటీ పరిధిలోని 650 మంది లబ్ధిదారులకు 10నెలల క్రితం ఇళ్లను అప్పగించినా మౌలిక వసతులు కల్పించలేదు. టీడీపీ హయాంలో పేదల కోసం రూ.98కోట్లతో బహుళ అంతస్తుల భవనాలను నిర్మించి 1,056 మంది లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి రావడంతో టిడ్కో భవన సముదాయాలకు గ్రహణం పట్టింది. మౌలిక వసతులు లేకపోవడంతో లబ్ధిదారులంతా ఇళ్లలో చేరడానికి సుము ఖత చూపలేదు. వారానికోసారి పైపులు లీకవుతుండ టంతో నీటి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రత్యామ్నాయంగా మున్సిపల్ అధికారులు ట్యాంకర్లలో నీటిని సరఫరా చేసినా మూడు, నాల్గవ అంతస్థుల్లో ఉన్న వారు నీటిని తీసుకెళ్ల డానికి పడరానిపాట్లు పడుతున్నారు. రేషన్ బండి సకాలంలో రావడం లేదు. ఆహ్లాదం కోసం చేపట్టిన పార్కు నిర్మాణం పూర్తికాక ముందే లబ్ధిదారులకు ఇళ్లు అప్పజెప్పారు. ఉద్యానవనానికి కేటాయించిన స్థలం పిచ్చిమొక్కలతో నిండి ఉంది. టిడ్కో గృహ సము దాయం చుట్టూ ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు ఉండడంతో ఇళ్లలోకి పాములు, తేళ్లు విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రంగానే ఉంది. ఖాళీస్థలాల్లో నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద తప్పడం లేదు. డ్రైనేజి వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్ల మధ్య మురుగు చేరుతోంది.





నేత్రానందంగా తెప్పోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం) మార్చి 31: నెల్లూరు నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి తెప్పోత్సవం కనుల పండువగా జరిగింది. మంగళవాయిద్యాలు, విద్యుత్ దీపాలం కరణ, పుష్పాలంకరణలు, బాణసంచా వేడుకల మధ్య తెప్పోత్సవం వైభవంగా సాగింది. దీంతో బ్రహ్మోత్స వాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించిన ఉభయ కర్తలు, సమన్వయ కమిటీ అధికారులు, ఆలయ ధర్మకర్తలు, ఛైర్మన్ మంచికంటి శ్రీనివాసులుకు ఆలయ సహాయ కమిషనర్, ఈవో డబ్బుగుంట వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

- భక్తులకు నిరాశ

స్వామివారం తెప్పోత్సవాన్ని తిలకించాలని తరలి వచ్చిన భక్తులకు నిరాశే మిగిలింది. ఐదేళ్లక్రితం మాజీ మంత్రి పొంగూరి నారాయణ తెప్ప విహారాన్ని తిలకించేందుకు రంగనాథస్వామి ఘాట్‌కు అనుమతులు, నిధులు మంజూరు చేశారు. ఎంతమేర నిధులు వచ్చాయో అంత మేరకు పనులు చేసి కాంట్రాక్టర్ వెళ్లిపోయారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిధుల మంజూరును ఆపేసింది. దీంతో ఘాట్ పనులు నిలిచి పోయాయి. ఈ కారణంగా భక్తులు తెప్పోత్సవాన్ని తిలకించలేకపోయారు. ఆలయం ఎదురుగా ఉన్న పాత ఘాట్‌లో ఏర్పాటు చేసిన తెప్పలోనే స్వామివార్లను ఆశీనులను చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

లావణ్య రామా.. కనులారా జూడవే!

- రసరమ్యంగా పాతంగి సోదరుల కచేరీ



కచేరీ చేస్తున్న పాతంగి సోదరులు

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 31 : లావణ్య రామా కనులారా జూడవే.. అంటూ చెన్నైకి చెందిన సంగీత విద్వాంసులు పాతంగి సోదరులు, వారి బృందం చేసిన కచేరీ రసరమ్యంగా సాగింది. నగరంలోని టౌనుహాలులో జరుగుతున్న త్యాగరాజ స్మరణోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నుంచి సంగీత ప్రదర్శనలు నిర్విరామంగా సాగాయి. జిల్లాలోని సంగీత గురువులు, వారి శిష్య బృందం త్యాగరాజస్వామి పంచరత్న ఘోష్టి, సంకీర్తనలు ఆలపించారు. వేదికపై వేంపు చేసిన సీతారామ లక్ష్మణ ఆంజనేయ, త్యాగరాజ స్వాములకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి పాతంగి సోదరుల గాత్ర సంగీతం శ్రోతలను మైమరిపించింది. కార్యక్రమాన్ని భిక్షాటన పూర్వక శ్రీత్యాగరాజ స్మరణోత్సవ సభ కమిటీ శాశ్వత కార్యదర్శి డాక్టర్ వై నాగదేవిప్రసాద్, డాక్టర్ ఎస్ సాయినాథ్, అన్నవరం సత్య నారాయణ, సభ్యులు పర్యవేక్షించారు.

నెల్లూరును అభివృద్ధి చేసి చూపిస్తా : వేమిరెడ్డి

విడవలూరు,మార్చి31 : టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, తనను గెలిపిస్తే నెల్లూరు పార్లమెంటును అభివృద్ధి చేసి చూపిస్తామని నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అలగానిపాడు గ్రా మంలో ఆదివారం ఆయన కోవూరు టీడీపీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు అసెంబ్లీకి తన సతీమణి ప్రశాంతిరెడ్డి, నెల్లూరు పార్లమెంట్‌కు తాను బీజేపీ, జనసేన బలపరచిన టీడీపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నామన్నారు. సీఎంగా చంద్రబాబునాయుడును ఎన్నుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాల్సిందిగా కోరారు.

- టీడీపీలో చేరికలు

ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు చింతగింజల కృష్ణ నేతృత్వంలో వైసీపీ నాయకులు పొనుగోటి లక్ష్మీనారాయణ, చేపూరు జనార్దన్, గండవరపు శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామిరెడ్డి విజయభానురెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, బెజవాడ గోవర్ధనరెడ్డి, మాతూరు శ్రీనివాసులురెడ్డి, చెముకుల కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముదివర్తిలో దేవిరెడ్డి కృష్ణారెడ్డి,దేవిరెడ్డి మల్లికార్జునరెడ్డి, షేక్ రఫీ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ ముదివర్తిలో షాదీమంజిల్ అభివృద్ధికి, శ్మశానం మరమ్మతులకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ,బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అలగానిపాడు గ్రామసభలో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఎన్‌డీఏతోనే రాష్ట్రాభివృద్ధి

- ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మార్చి 31: ఎన్‌డీఏ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్ తెలిపారు. ఎన్‌డీఏ అభ్యర్థులకు మద్దతుగా ఆదివారం నగరంలోని స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలో బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగర ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణ, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రసాద్, పొట్లూరు శ్రీనివాసులు, కిషోర్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు..



విలేకరులతో మాట్లాడుతున్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్

- రాష్ట్ర పాలనకు చంద్రబాబు డ్రైవర్‌గా పనిచేస్తాననడం హర్షణీయం
- వింజమూరు ప్రజాగళం విజయవంతంపై ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు
- ఉదయగిరి టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్

వింజమూరు, మార్చి 31: జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం రాతియుగంగా మారిందని.. సార్వత్రిక ఎన్నికల అనంతరం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంలో ఆధ్వర్యంలో స్వర్ణయుగం రానుందని ఉదయగిరి ఉమ్మడి ఎ మ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. ఆదివారం ఆయన టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వి లేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వర్ణయుగ పాలన సాగించేందుకు నారా చంద్రబాబునాయు డు డ్రైవర్ పనిచేస్తానని చెప్పడం హర్షణీయమని అని కొనియాడారు. ప్రజల చైతన్యం కోసం తలపెట్టిన ప్రజాగళం సభను విజయవంతం కావడంతో ప్రతిఒక్కరికీ ఆయన పేరుపేరున ధన్యవాదాలు చెప్పారు. పోలీస్, వివిధ శాఖల జిల్లా, మండలస్థాయి అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృ ద్ధి చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబును ముఖ్య మంత్రి చేసుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి కోటపై టీడీపీ జెండా ఎగరవేయడం ఖాయ మని, చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. టీడీపీ జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: తోటలచెరువుపల్లిలో ఆదివారం రాత్రి ముస్లింలకు నాయకులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ, జన సేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురే ష్ ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీ నర్ చంద్ర మధుసూదన్‌రావు, నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మె ల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దుత్తలూరులోని బూత్ నంబర్ 104పరిధిలో ఆదివారం టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు. మండల టీడీపీ కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం సూచన మేరకు చేపట్టిన కార్యక్రమం లో మాజీ జెడ్పీటీసీ చీదర్ల మల్లికార్జున, యూనిట్ ఇన్‌చార్జి కాకర్ల మధుసూదన్‌రెడ్డి, లింగాల వెంకటేశ్వరరెడ్డి, సింగవరపు సుబ్బారెడ్డి, చల్లా ప్రసాద్, కందుకూరి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


దుత్తలూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

- చర్చిలు, పూర్వీకుల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

లింగసముద్రం, మార్చి 31: మండలంలో ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గుడ్‌ఫ్రైడే నాడు ఏసుక్రీస్తు ప్రజలను పాపాల నుంచి విముక్తి చెందడం కోసం శిలువపై చనిపోతారు. మూడోరోజైన ఆదివారం క్రీస్తు సమాధి నుంచి లేచి వస్తారు. క్రీస్తు చనిపోయి తిరిగి వచ్చిన రోజును క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా ఆదివారం శింగరపాలెం, లింగసముద్రం, వీఆర్ కోట, పెదపవని, చిన పవని, పెంట్రాల, మొగిలిచెర్ల గ్రామాలతో పాటు పలు గ్రామాలలో క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రతిఒక్కరూ సాటి మనిషి పట్ల ప్రేమ, జాలి, క్షమగుణం కలిగి ఉండాలన్నారు.

వలేటివారిపాలెం: క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని పాస్టర్ సామేలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చర్చీలలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. వలేటివారిపాలెంలోని చర్చీలో పాస్టర్ సామేలు పాల్గొని మాట్లాడారు. క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

బిట్రగుంట: మండలంలోని చర్చిల్లో ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బోగోలు ఆర్సీఎం చర్చి ఆవరణలో ఫాదర్ బీపాల్ ఏర్పాటు చేయించిన ఏసుక్రీస్తు పునరుత్థాన దృశ్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన ఫాదర్లు న్యావీకుమార్, డాన్‌బోస్కో పాల్గొన్నారు.


ఉదయగిరి ఏబీఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): నందిపాడు, పాపంపల్లి, రెడ్డదిన్నె, ఏరుకొల్లు, కొత్తపేట, దుత్తలూరు గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవ సోదరులు ఈస్టర్ పర్వదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పెద్దల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు.

ఉదయగిరి: వెంగళరావునగర్, గన్నేపల్లి, గండిపాళెం, సర్వరాబాదు, బోడబండ, ఉదయగిరి చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం పూర్వీకుల సమాధుల ప్రార్థనలు జరిపారు. ఉదయగిరిలోని చర్చిల్లో వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఉదయగిరి ఎంపీపీ మూలె పద్మజావినయ్‌రెడ్డిలు పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

అత్యధిక మెజార్టీతో ఆనం విజయం తథ్యం


పేరారెడ్డిపల్లిలో కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నేతలు

ఆత్మకూరు, మార్చి 31: నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం తథ్యమని టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసలునాయుడు, సాగునీటి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాదాల మస్తానయ్యనాయుడు జోస్యం చెప్పారు. ఆదివారం పేరారెడ్డిపల్లిలో టీడీపీ శ్రేణులు బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరప త్రాలను పంపిణీ చేసి టీడీపీ అధికారంలోకి వస్తే ప్రవేశ పెట్టబోయే సూపర్-6 పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

గురుకులాల్లో ప్రవేశానికి గడువు పెంపు

ఉదయగిరి రూరల్, మార్చి 31: ఏపీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు పొందేందుకు గడువును ఈ నెల 5వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా గురుకుల విద్యాలయాల కన్వీనర్ జీ.మురళీకృష్ణ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి 5, 6, 7, 8వ తరగతుల్లో మిగిలి ఉన్న ఖాళీలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష 25న ఉం టుందన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తుల స్వీకరణ

ఉదయగిరి, మార్చి 31: నియోజకవర్గంలోని దివ్యాంగులు, 85ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్లు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12డీ దరఖాస్తు సమర్పించాలని ఆదివారం నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజారమేష్‌ప్రేమ్ కుమార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా దివ్యాంగుల హక్కుచట్టం 2016 సెక్షన్2 కింద సంబంధిత అధికారి ధ్రువీకరించిన సదరన్ సర్టిఫికెట్ కనీసం 40 శాతం వైక ల్యం కలిగి ఉండాలన్నారు. దానికి 12డీ దరఖాస్తుతో జత చేయాలన్నారు. సీనియర్ సిటిజన్లు 85ఏళ్లు దాటిన ఓటర్లు వయసు ధ్రువీకరణపత్రం జత చేయాల్సి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారి పత్రాలను ధ్రువీకరించి అర్హులైన ఓటర్ల ఇళ్లను సందర్శిస్తారన్నారు. ఫారం-12డీలో సరైన వివరాలు ఉన్న ఓటర్లందరికీ పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తామన్నారు. నియోజకవర్గంలో 2,39,646మంది ఓటర్లు ఉండగా 1,411 మంది సీనియర్ సిటిజన్లు, 4,549 మంది దివ్యాంగులు ఉన్నారని పేర్కొన్నారు.

'సదరన్' నమోదుకు అవకాశం

ఉదయగిరి, మార్చి 31: ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల్లో సదరన్ నమోదుకు అవకాశం కల్పించినట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ ఆదివారం తెలిపారు. ఏప్రిల్, మే, జూన్‌కు సంబంధించి ఈనెల 8వ తేదీ నుంచి వైద్యశాలల్లో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారన్నారు. ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది పెన్షన్ల పంపిణీ చేస్తారన్నారు. మండలంలోని 194 మంది వలంటీర్ల నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుంటామన్నారు.

కొద్దిరోజులు ఓపికపట్టండి.. మీ సమస్యలు తీరుస్తా !

- కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ


నూకనపల్లిలో టీడీపీలో చేరిన వారితో లక్ష్మీసాయిప్రియ

కలువాయి, మార్చి 31: ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు.. ఇక 44 రోజులు ఓపిక పట్టండి మన ప్రభుత్వం రాగానే మీ సమస్యలను తీరుస్తానని వెంకటగిరి టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం నూక నపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. తాగునీరు, రోడ్ల సమస్యలతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఆ సమస్యలను డైరీలో అక్కడే రాసుకున్నారు. ఈ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె ఇంటింటికి తిరిగి ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు సీఎం చేసుకుని ఈ రాష్ట్రం బాగుచేసుకుందామని ప్రజలను కోరారు.

టీడీపీలో పలువురి చేరిక

టీడీపీ అభ్యర్థి లక్ష్మీసాయి ప్రియ సమక్షంలో నూకనపల్లి మాజీ సర్పంచ్ చల్లా మమత భర్త రాధాకృష్ణారెడ్డి, మాజీ సర్పంచు నరికే శ్రీనివాసులు, జిలానీ వారి అనుచరులు 50మందికి ఆమె టీడీపీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. మొదటిసారిగా గ్రామానికి వచ్చిన లక్ష్మీసాయిప్రియకు నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు జీ.వెంకటేశ్వర్లునాయుడు, సోమయ్య యాదవ్, జగదల్ నాయుడు, కండే ప్రసాద్, ముక్కు కృష్ణయ్య, సుభాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మలుపు.. ప్రమాదాలకు పిలుపు !

- కనిపించని హెచ్చరిక బోర్డులు
- తరుచూ ప్రమాదాలు


గానుగపెంటపల్లి మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న గుంతలు

ఉదయగిరి, మార్చి 31: గ్రామాలకు వెళ్లే రహదారుల్లోని మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఉదయగిరి నుంచి గండిపాళెం వెళ్లే మార్గంలో గానుగపెంటపల్లి, సున్నవారిచింతల, వెంగళరావునగర్ ప్రాంతాల్లో మలుపులు ఉన్నాయి. కొన్నిచోట్ల రోడ్లకిరువైపులా కంపచెట్లు కమ్ముకొని ఎదురుగా వాహనాలు కన్పించక ప్రమాదాలు జరుగుతున్నాయి. గానుగపెంటపల్లి మలుపు వద్ద రోడ్డుకిరువైపులా పెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రమాదం పొంచి ఉంది. సర్వరాబాదు, వెంకట్రావుపల్లి, గడ్డంవారిపల్లి, కుర్రపల్లి, కృష్ణంపల్లి, అర్లపడియ, కోటాయపల్లి, పెద్దిరెడ్డిపల్లి, కుర్రపల్లి నుంచి పుల్లాయపల్లి, అన్నంపల్లి, బిజ్జంపల్లి, చెరువుపల్లి, చెర్లోపల్లి, సంజీరాజుపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిలో మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు కూడా లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నిరోధించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

నాగారప్పమ్మదేవికి ప్రత్యేక పూజలు

సంగం, మార్చి 31: కోలగట్ల పెన్నానది ఒడ్డున వెలసిన నాగారప్పమ్మ దేవి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు చేసి పూలతో అలంకరించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పొంగళ్లతో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

పదవీ విరమణ హెచ్‌ఎంకు సన్మానం


హెచ్‌ఎం ఈశ్వరయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంగం, మార్చి 31: పదవీ విరమణ చేసిన వెంగారెడ్డిపాలెం హెచ్‌ఎం సీహెచ్ ఈశ్వరయ్యను ఉపాధ్యాయులు ఆదివారం పాఠశాలలో శాలువ, పూలమాలతో సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎంఈవో -2 మల్లయ్య, ఉపాధ్యాయులు సురేంద్రరెడ్డి, ప్రభాకర్, నరసయ్య, రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

లోక్ అదాలత్‌పై అవగాహన అవసరం

కలిగిరి : సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ సేవలు వినియోగించుకోవాలని లోక్‌అదాలత్ సభ్యుడు ఎమ్.మాలకొండారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కోర్టుకు రాని పెండింగ్ కేసుల తుది తీర్పును లోక్‌అదాలత్‌లో ఇస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

ఐదేళ్లుగా డంపింగ్‌యార్డు సమస్యను పరిష్కరించలేదు

కందుకూరు, మార్చి 31: కందుకూరు పట్టణంలో డంపింగ్‌యార్డు కాలుష్య సమస్యను ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం, అధికారులు పరిష్కరించలేదని, రాబోయే టీడీపీ ప్రభుత్వంలో వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తామని కందుకూరు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన పట్టణంలోని గుర్రంవారిపాలెం సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డంపింగ్‌యార్డులో నిప్పువడి రెండు రోజులుగా పట్టణం మీదకు పొగ వెదజల్లుతూ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నా అధికారులకు పట్టడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పలు గ్రామాల ప్రజలు టీడీపీలో చేరిక

పలు గ్రామాలకు చెందిన వారు ఆదివారం వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో చేరిన వారందరికీ టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని పొర్లుకట్టసంఘానికి చెందిన పలు ఎస్టీ కుటుంబాల వారు పోలుబోయిన శ్రీనివాసులు, మల్లవరపు వెంకటరావుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే వీరేపల్లికి చెందిన పలు ఎస్టీ కుటుంబాల వారు టీడీపీలో చేరారు. కందుకూరు మండలం పాలూరు గ్రామానికి చెందిన వల్లంరెడ్డి చంద్రారెడ్డి వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు.

జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

పవిత్ర రంజాన్‌మాసం సందర్భంగా ముస్లింల ఆహ్వానం మేరకు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం రాత్రి పట్టణంలోని కోటకట్ట వీధిలో ఉన్న జామియా మసీదుకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, సూరే వినోద్ కుమార్‌రెడ్డి, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, ఆళ్ల హరికృష్ణారెడ్డి, గోనుగుంట వీరబ్రహ్మం, లక్కంరాజు సరేష్, సుధాకర్, వర్మ, షేక్ మున్నా, రూబీ తదితరులు పాల్గొన్నారు.


ఉలవపాడు : చాగొల్లులో టీడీపీలో చేరిన వారితో ఇంటూరి

చాగొల్లులో 50 కుటుంబాలు...

ఉలవపాడు : మండలంలోని చాగొల్లుకు చెందిన 50 కుటుంబాలు ఆదివారం రాత్రి వైసీపీ నుంచి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కందుకూరు టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు కడియాల సుబ్బారావు, కారసాల శ్రీనివాసులు, వల్లూరి ప్రసాద్, గ్రామ వైసీపీ ఉపాధ్యక్షురాలు గుంజి రమణమ్మలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా టీడీపీలో చేరారు. వీరితోపాటు మరికొందరు జనసేనలో చేరగా వీరందరికి ఇంటూరి పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని, చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని, తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఏమి చేశారని ఎమ్మెల్యేకి ఓటేయాలంటున్న ప్రజలు

- వెంగళరావునగర్‌లో కావ్య ఇంటింటి ప్రచారం


18వ వార్డులో ప్రచారం చేస్తున్న కావ్య

కావలి, మార్చి 31 : పదేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఈ ప్రాంతానికి ఏమి చేశారని మళ్లీ ఓటేయాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారని కావలి టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని వెంగళరావునగర్ 18, 23వ వార్డులలో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, మీ బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కావలి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపొంచాలని కోరారు. రెండు దఫాలు ఎమ్మెల్యేగా ప్రతాప్‌రెడ్డిని ఎన్నుకుంటే దొరికిన కాడికి దోచుకోవటం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. మళ్లీ ఆయనకు ఓటేస్తే ఇంకా ఏదైనా మిగిలి ఉంటే దోచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు ఇన్‌చార్జిలు వర్ధినేని వెంకటేశ్వర్లు, శానం హరి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక


నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల నిర్వాహకుడు

కావలి, మార్చి 31: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం మండలంలోని రుద్రకోట అయ్యప్ప దేవాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హరిరెడ్డి, కార్యదర్శిగా ఎం.ఆనందరావు, కోశాధికారిగా దీననాథ్, పీఆర్వోగా జి.చిరంజీవి, వలంటరీ కెప్టెన్‌గా జి.గిరిబాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప దేవస్థానం చైర్మన్ ఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకాగా కె. బ్రహ్మయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రచారసభ రాష్ట్ర కార్యదర్శి శంకరాచారి, బాధ్యులు నాగేశ్వరరావు, కె.మాల్యాద్రి, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి


ఇంటింటా ప్రచారంలో బీద గిరిధర్ తదితరులు

అల్లూరు, మార్చి 31 : తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. అల్లూరు పట్టణ పరిధిలోని వైకుంఠపురం, అంజయ్యనాయుడు కాలనీల్లో ఆదివారం సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డి, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలగాటి శ్రీనివాసులు రెడ్డి, కృష్ణచైతన్య, బండి శ్రీనివాసులు రెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, అరగల రమణయ్య, పచ్చబట్ల సురేంద్ర, జగన్, నజీర్‌బాషా, బిట్రగుంట వెంకటేశ్వర్లురెడ్డి, మేడా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌డబ్ల్యూవో పెంచలయ్యకు ఉద్యోగ విరమణ సత్కారం


పెంచలయ్యను సత్కరిస్తున్న వసతి గృహ సంక్షేమ అధికారులు

కావలిటౌన్, మార్చి 31: సాంఘిక సంక్షేమ శాఖ కావలి సహాయ సంక్షేమ అధికారి కాబాక పెంచలయ్యను ఉద్యోగ విరమణ చేయడంతో ఆదివారం స్థానిక జనతాపేటలోని కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కారించారు. సిబ్బంది, కుటుంబ సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏబీసీడబ్ల్యూలు సుధాకర్, కుందుకూరి బ్రహ్మానందచారి, హజరత్తయ్య, ఏఎస్‌డబ్ల్యూలు, వార్డెన్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదుగురు విద్యార్థులకు నవోదయ సీట్లు


బీ రోహిత్


బీ మోక్షిప్రసాద్


ఏ వరుణ్‌దీప్


పీ భానుప్రతాప్


మణిదీప్

కలువాయి, మార్చి 31: నవోదయ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి మండలం నుంచి ఆదివారం ఐగురు విద్యార్థులు ఎంపికయ్యారు. కలువాయిలోని విశ్వం పాఠశాలకు చెందిన బి.రోహిత్, బి.మోక్షిప్రసాద్, ఏ.వరుణ్‌దీప్, పి.భానుప్రతాప్‌లు అలాగే పెరంకొండ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఏ.మణిదీప్ ఉన్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినంధించారు.

'లుంబిని' విద్యార్థుల ప్రతిభ

చేజర్ల, మార్చి 31: నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో చేజర్లలోని లుంబిని విద్యాలయానికి చెందిన జి.పూజిత, ఎల్.మహేష్‌లు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు పలుకూరులో ఇంటింటి ప్రచారం

కందుకూరు, మార్చి 31: మండలంలోని పలుకూరు గ్రామంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి తెలుగుదేశం, జనసేన, బీజేపీల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కందుకూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, వివిధ కమిటీల బాధ్యులు, మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాజేష్ కార్యాలయంలో నేడు హోమం


ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఇంటూరి రాజేష్

కందుకూరు, మార్చి 31: నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ ఆదివారం తన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం హోమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి చరిత్ర సృష్టిస్తా : పసుపులేటి

కావలిటౌన్, మార్చి 31: కావలిలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి చరిత్ర సృష్టిస్తానని పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం పీఎస్సార్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై ప్రజలు చూపిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రధాన పార్టీలు తన ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారన్నారు. శనివారం రాత్రి ట్రంకురోడ్డులో తాను తన అనుచరులతో కలిసి ప్రచారం చేసుకుంటుంటే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావులు పాల్గొన్న కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు తన వాహనానికి ఇరువైపుల వారి వాహనాలు పెట్టి రౌడీయిజం చేస్తుంటే ప్రోత్సహించడం సమంజసం కాదన్నారు. సమావేశంలో షైనంపాటి జగదీష్, కోట వెంకట్, కుడుముల సుధాకర్, గాదంశెట్టి మల్లికార్జున, తిరుపతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దగదర్తిలో బైక్ ర్యాలీ

దగదర్తి(బిట్రగుంట), మార్చి 31: దగదర్తిలో ఆదివారం ఎంపీపీ తాళ్లూరు వెంకటకృష్ణప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నేతలు బైక్ ర్యాలీ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ప్రతాప్‌కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు ర్యాలీలో పాల్గొన్నారు. సున్నంబట్టి నుంచి దగదర్తి వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో సుకుమార్‌రెడ్డి, మహేష్‌నాయుడు, కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీ, జనసేన నేతల ప్రచారం

బిట్రగుంట, మార్చి 31: బోగోలు మేజర్ పంచాయతీ యాదవపాలెం, పాత హరిజనవాడ, అరుంధతివాడలో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిలకు మద్దతుగా ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు యాదవ్, దగ్గుమాటి వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకుడు ముంతాల వెంకయ్య, నాగరాజు, బీజేపీ, టీడీపీ మహిళా నేతలు ఎస్.రాజ్యలక్ష్మి, జీ.అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కొండాపురం, మార్చి 31: మండలంలోని ఉప్పలూరు పంచాయతీలో ఇటీవల మరణించిన మార్తాల ప్రసాదరావు కుటుంబాన్ని టీడీపీ మండల కన్వీనర్ మామిళ్లపల్లి ఓంకార్, సర్పంచు వల్లేటి కొండలరావులు ఆదివారం పరామర్శించారు. అలాగే గుడవళ్లూరు పంచాయతీలో ప్రమాదానికి గురైన బోయళ్ల చెంచయ్యను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పోలినేని రమేష్, చెరుకూరు వెంకటాద్రి, చల్లా చినమాలకొండయ్య పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

సంగం, మార్చి 31: జండాదిబ్బలో సహారా ఎడ్యుకేషన్ రూరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఎస్థాని బాషా దాతల సహకారంతో ఆదివారం పేద ముస్లిం మహిళలకు చీరలు, సేమియా, చక్కెర తదితర నిత్యావసరాలు అందజేశారు. అందుకు సహకరించిన దాతలకు సహారా ఎడ్యుకేషన్ రూరల్ సొసైటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

వలంటీర్ల ఫోన్ల స్వాధీనం

చేజర్ల, మార్చి 31: గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్ల వద్ద ఉన్న మొబైల్ ఫోన్లను ఆదివారం ఎంపీడీ కరీముల్లా స్వాధీనం చేసుకున్నారు. సామాజిక పించన్ల పంపిణీ చేయవద్దన్న కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వారి వద్ద ఉన్న ఫోన్లను తీసుకుని ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.